PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 231 - Licensed to post without prepayment — హైదరాబాదు — శుక్రవారం — 15-2-1985 — సంపుటం 71 — సంచిక: 311 — పుటలు: 8 — వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సిరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజా సినిమా వార్తలతో వెలువడుతున్నది. | తప్పకో చదవండి

అనోలియమ్ కోల్డ్ రబ్ Anoleum

బూజుపట్టిన తె.దే.కావాలో, కొత్తరక్తపుకాంగ్రెస్ కావాలో తేల్చుకోండి: రాజీవ్‌గాంధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14:

"తెలుగుదేశం ప్రభుత్వం బూజుపట్టిన భావాలతో కూడివుంది. దాని ఆలోచనా సరళిలో ఎంతమాత్రం వసలేదు, భవిష్యత్తు పైపు ఆ పార్టీకి పరిజ్ఞానం అవగాహన లేదు" అని భారత ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధి విమర్శించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా నేటి రాత్రి ఇక్కడి నిజాం కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ రాజీవ్ గాంధి ప్రసంగించారు. "ఈ నాడు మీ ముందువున్న కాంగ్రెస్ గంలోని పాత కాంగ్రెస్ కాదు, పాత భావాలను వదిలి కొత్త రక్తం నింపుకొని మీకు సేవలందించేందుకు సర్వసన్నద్ధమైన ప్రతిభావంతమైన రుచిపొందిన కాంగ్రెస్ ఈ రోజు మీ ముందు వుంది" అన్నారు శ్రీ రాజీవ్.

గత కొద్ది రోజుల క్రితమే ముగిసిపోయిన లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయం సాధించిన విషయాన్ని ఆయన పేర్కొంటూ "సమగ్ర భారతదేశంగా అన్ని రాష్ట్రాలు అనుసరిస్తే ఆంధ్ర మాత్రం వేరుగానే వుండిపోయింది" అని చెప్పారు. రాష్ట్రాభివృద్ధినిరోధించుకొని ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌ను కూడా సమగ్ర భారత్‌లో కలిసి పయనించే అవకాశాన్ని కల్గించవలసిన కాంగ్రెస్‌పార్టీకి విజయాన్ని చేకూరిస్తే అది సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు.

దేశాన్ని అభివృద్ధి పథంచేయడం మన కర్తవ్యాలను నిర్వరించేందుకు తమపార్టీ తగినన్ని సత్యసంధులను చేపట్టిందని కూడా ఆయన అన్నారు.

పార్టీ పిరాయింపు అనేది దేశ రాజకీయాల్లో వున్న పెద్దజబ్బు అని దాన్ని నిరోధించేందుకు తాము ఇరవైరోజులలోనే చట్టాన్ని తెచ్చి వేశామని, గత ఇరవై ఏళ్ళ నుండి కొనసాగుతున్న పార్టీ ఫిరాయింపులకు స్వస్తి పలికిందని శ్రీ రాజీవ్ చెప్పారు.

కలుషిత రాజకీయాలను దూరంచేయడం కాంగ్రెస్ పార్టీ పథం నిగించిందని, ఛాలా సరిక్షమైన దేశంగా రూపొందించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని రూపా ఆయన చెప్పారు.

సరి అయిన ఆలోచన ఆవగాహనతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతూ భారత రాజకీయాలని ఉన్నత స్థాయికి తీసికెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని శ్రీ రాజీవ్ అన్నారు.

"దేశ బాధ్యత అంతా మాదేదేపుంది అంధ్రప్రదేశ్‌ది కూడా దాని అభివృద్ధికి కూడ పాటు పడుతున్నాం మే ముఢిల్లీలోనేఅన్నిపనికాలనురూపొందిస్తున్నాం అదన్నిమీదరాచేరాలంటేరాష్ట్రప్రభుత్వం కూడా పాటు పడాల్సి వుంటుంది. అయితే మీకు తెలుసు.తెలుగుదేశం ప్రభుత్వం ఏ విధంగా పని చేస్తున్నదో: ఇంతవరకు మీరేం చేసిందో: ఎన్నికలు రాగానే క్రొత్త క్రొత్త హామీలు ఇస్తోంది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు.

"తెలుగుదేశం ఏం సాధించిందని మీ కోసం ఏం చేసిందో వాళ్ళసారి అలోచించండి. అలా చేసి, ఇలా చేసి అయన బస్సీ కేంద్రం మీద ఎగురుతున్నారు. ఈ వైనం గమనిస్తే నాకు హిందీలోని సామెత గుర్తొస్తోంది. అధేపంచేనృత్యం చేయటంలాని మహిళల్లో పైదానంమీద ఎగిరిదెగిరిపడేందుకు అట్లా వుంది పరిస్థితి అని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఎంత మాత్రం సహాయం చేయటంలేదని తెలుగుదేశం అధినేత చేస్తున్న విమర్శలను శ్రీ రాజీవ్ ఖండించారు. కిరోస్థ్యాలకులో ఆంధ్రప్రదేశ్ కోటా దు 3500కోట్లు ఉన్నదని శ్రీ రాజీవ్‌గాంధి తెలిపారు.

మూడు జిల్లాల్లో తాము అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని, ఇవే పథకాలను అన్నిటా పరచేందుకు తెలుగుదేశం పార్టీకి రెండు సంవత్సరాలు చాలని వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

గతంలో అన్ని విషయాలలో అగ్రస్థానం వహించిన ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆస్తవ్యస్థంగా మారిందనిఆయన పేర్కొంటూ "ఈరోజు బిక్షపాత్ర పట్టుకొని ఆంధ్రప్రదేశ్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నది" అని అన్నారు.

తాము అధికారంలోకి రాగానే చేపడిన వాగ్దానాలను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని, అవినీతిపై, కలుషిత రాజకీయాలపై దాడి చేశామని, ఆధునిక విద్యావిధానం అమలు పరిచేందుకు కర్యలు చేపడుతున్నామని శ్రీ రాజీవ్ తెలిపారు. 5, 6 నెలల్లో మరిన్ని పథకాలు చేపడతామని, త్వరలోనే నల్ల బజారుపై, నల్ల డబ్బుపై దాడులు కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సడుమ సహకారాన్ని వుంటాలని ఆయన అన్నారు.

"ఈ మారయిన ఆంధ్రప్రదేశ్ సమగ్ర భారతంలో పయనిస్తుందా? లేక వెనుకబడినదా అనేది ఆలోచించండి" అని ఆయన అన్నారు.

"మీ మీ దే అధారపడి వుంటుంది: మీ మీ దే అధారపడి వుంటుంది. నిర్ణయం" అని అయన అన్నారు.

పి. సి. సి. అధ్యక్షుడు డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి స్వాగతం పలికారు.

ప్రజల హర్షధ్వానాలతో ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధి గురువారం రాత్రి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.

పచ్చేనెల 9వ తేదీన రాష్ట్ర శాసన సభకు జరుగనున్న ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచార కార్యక్రమానికి ఇక్కడ నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని శ్రీకారం చుట్టారు.

ఈ రాత్రి 9 గంటలకు ప్రారంభం కావలసిన బహిరంగ సభకు ప్రధాని దాదాపు 50 నిమిషాలు ఆలస్యంగా వచ్చినప్పటికీ ప్రజలు ఓపికతో వేచి ఉన్నారు. శ్రీ రాజీవ్‌గాంధి సభావేదికకు కారులో వస్తూ జనాన్ని చూసి చేయి ఊపడంతో, అంత వరకు నిశ్శబ్దంగా ఉన్న ప్రేక్షకులు ఒక్కసారి పెట్టినలేచి, "రాజీవ్‌గాంధి జిందాబాద్" "ఇందిరాగాంధీఅమర్‌రహే"అంటూ పెద్దగా నినాదాలు చేశారు.

ఈ సభలో ప్రధాని సుమారు ఇరవై నిముషాలు ప్రసంగించారు. ప్రధాని ప్రసంగాన్ని విన్నజనం అనేక పర్యాయాలు కరతాళధ్వనులు చేస్తూ "రాజీవ్‌గాంధి జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు.

నిజాం కళాశాల ప్రాంగణంచుట్టూ, వేదికకు అన్నివైపులా "శ్రీ రాజీవ్‌గాంధి గారికి సుస్వాగతం" అనే నినాదాలు అలంకరించారు. వేదికపై అనేక ప్రముఖ వ్యక్తులు ఉన్నారు. వేదికకు ఇరువైపులా శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ రాజీవ్‌గాంధీల కటౌట్లు ఉన్నాయి.

"దేశ సమైక్యతకై కాంగ్రెస్(ఐ)ను గెలిపించండి" అన్న వినాదం గల బేనరును వేదిక మధ్యలో ఉంచారు.

జంట నగరాలలో వివిధ విద్యాసంస్థల వద్దనుండి శాసన సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను శ్రీ రాజీవ్ గాంధి ప్రజలకు పరిచయం చేస్తూ వీరంతా యువకులనీ వీరిని ఎన్నుకుంటే భవిష్యత్తులో బంగారమైన రాష్ట్ర స్థానానికి దూర కల్పన చేసిన వారు తాగలరని అన్నారు.

విమానాశ్రయంలో ఘన స్వాగతం

రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికల నిమిత్త ప్రచారం చేసే దుకుగాను కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి గురువారం ఇక్కడకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

శ్రీ రాజీవ్‌గాంధి భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయం వద్ద రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ, ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్ కుమార్ ప్రభృతులు ప్రధానమంత్రికి స్వాగతం చెప్పారు.

గత డిసెంబర్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని హైదరాబాద్‌లో ముగించారు. ఈసారి శాసన సభ ఎన్నికల ప్రచారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు.

విమానాశ్రయంలో శాసన మండలి అధ్యక్షుడు శ్రీ సయ్యద్ ముబషిర్ షా, మాజీ ముఖ్యమంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి, శాసన మండలిలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. రోశయ్య, రద్దయిన శాసన సభలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎ. మదన్‌మోహన్, శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఎ.చక్రపాణి, పార్లమెంటుసభ్యులు శ్రీ అల్వాది కొక్కారావు, శ్రీ టి. దాదాగౌడ్, మాజీ కేంద్రమంత్రి శ్రీ పి. శంకర్, పి. సి. సి. మాజీ అధ్యక్షులు శ్రీ జి.వెంకటస్వామి, శ్రీ సి.దాస్, మాజీ మంత్రులు శ్రీ కె. కేశవరావు, శ్రీ రవీంద్రనాయక్, పి.సి.సి. ఉపాధ్యక్షులు శ్రీ టి రాందేవ్ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రధానికి ఘన స్వాగతం పలికి పూలహారాలు సమర్పించారు ప్రధాని మొదట అనుకున్నదాని కంటే గంట ఆలస్యంగా ఇక్కడికి చేరారు.

రాత్రి 9-30 గంటలకు విమానాశ్రయం నుండి జేగంపేట, పంజాగుట్ట, పైరబాబ్ లేడీకపూల్ మీదుగా ప్రధాన మంత్రి నిజాంకళాశాల మైదానానికివెళ్ళి బహిరంగ సభలో ప్రసంగించారు.

అసెంబ్లీ ఎన్నికలు: చరణ్‌హెచ్చరిక

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

పార్లమెంటుతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరపాలని లోక్‌దళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ హెచ్చరించారు.

లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల్లోకూడా అధికార దుర్వినియోగంతో ప్రజల భావాలను తారుమారు చేసే అవకాశం వున్నదని ఆయన ఒక ప్రకటనలో చెప్పారు.

లక్షమంది వధ

హూస్టన్, ఫిబ్రవరి 14:

లాటిన్ అమెరికా దేశాలలో మితవాద పాలామిలిటరీ దళాలు దాదాపు లక్షమందిని హతమార్చాయని స్పానిష్ ధియాలజిస్టు శ్రీ జాన్ సోబ్రినోచెప్పారు. ఎల్‌సాల్వడార్‌లో 50 వేల మంది, గౌటెమాలాలో 80 మంది ఇలా తమ ప్రాణాలు గోల్పోయారు. వారు చేసిన నేరం ఆకలి, దారిద్ర్యం నుంచి విముక్తికి పోరాటం సాగించడమే. మాడ్రిడ్ నుంచి టాన్ విలేబరి ఈ వార్త పంపారు. లాటిన్ అమెరికాలో అత్యధిక సంఖ్యాకులు పేదలు, భారతులు.

రాష్ట్రానికి రావలసిన నిధులు ఎగగొడితే కేంద్రంపై తిరుగుబాటు: ఎన్‌టీఆర్

ఒంగోలు, ఫిబ్రవరి 14:

రాష్ట్రాలకు యితోధి కాదికారాలతో నిజమైన ఫెడరిలీ పద్ధతి ప్రభుత్వం దేశంలో ఎప్పటికి ఎంతైనా అవసరమని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు ఉద్ఘాటించారు.

ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకిచ్చిన అనుమతించి కేంద్ర ప్రభుత్వ అదీనంలో అన్ని రాష్ట్రాలకూ తగు వాటా పొందే హక్కు వుందని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలంగంలోని ఈ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి. ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన వాటాను ఎగగొడితే ఇందుకు వ్యతిరేకంగా అడుకోట్ల ఆంధ్రులూ తిరుగుబాటు చేయక తప్పదని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కిమిత్తం తాము తమ ప్రాణాలను అర్పించటానికికూడా సంకోచించబోమని శ్రీరామారావు అన్నారు.

ముఖ్యమంత్రి రాయలసీమలో తెలుగుదేశంపార్టీ ఎన్నికల ప్రచార పంచర్యంగా గత మూడురోజుల్లో కడప చిత్తూరు జిల్లాలలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన అనేక బహిరంగసభలలో ప్రసంగించినట్లు రాయలసీమను అభివృద్ధి పరచటానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీ రామారావు తమ ప్రసంగాలలో ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం రాయలసీమను అన్యాయం చేస్తున్నదన్న ఆరోపణలో నిజం లేదని ఆయన అన్నారు.

మార్చి 9న శాసనసభ ఎన్నికలను పార్టీగా నిర్వహించటానికి తమ ప్రభుత్వం అవసర చర్యలన్నిటినీ తీసుకుంటున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

అనేక బహిరంగసభలలో ప్రసంగించారు. రాష్ట్రంలోని యితర ప్రాంతాలతోపాటు రాయలసీమను అభివృద్ధి పరచటానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీ రామారావు తమ ప్రసంగాలలో ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వం రాయలసీమను అన్యాయం చేస్తున్నదన్న ఆరోపణలో నిజం లేదని ఆయన అన్నారు.

మార్చి 9న శాసనసభ ఎన్నికలను పార్టీగా నిర్వహించటానికి తమ ప్రభుత్వం అవసర చర్యలన్నిటినీ తీసుకుంటున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

కలైడోస్కోప్

నా ఆశలన్నీ మా ఆవిడ మీద వున్నాయి. ఆమె నా తరపున ప్రచారం చేస్తేగానీ, గెలవను!

శ్రీలంక గస్తీబోట్ల కాల్పుల్లో ఇద్దరు భారత జాలర్ల మృతి

పుదుర్కై, ఫిబ్రవరి 14:

శ్రీలంక నౌకాదళానికి చెందిన గస్తీ బోట్ల సిబ్బంది ఇద్దరు భారతీయ జాలర్లను కాల్చి చంపారు.

రామేశ్వరం సమీపాన తోడికడల్ వద్ద బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగిందని యిక్కడికి సమాచారం అందింది.

కాల్పులో మరణించిన భారతీయ జాలర్ల వయస్సు 27 వీరు చేపలు పట్టటానికి వెళ్ళగా శ్రీలంక గస్తీ బోట్లు వారిపై కాల్పులు జరిపాయి. ఈ ఇద్దరి శవాలను మిగిలిన జాలర్లు రామేశ్వరానికి తీసుకు వచ్చారు.

ఈ ఇద్దరి శవాలూ గురువారం సాయంత్రం బంధువులవారిని తీసుకొనివచ్చినబోటులోనే వున్నాయి. ఆ శవాలను అక్కడి నుంచి తొలగించటానికి రామేశ్వరం జాలర్లు అడ్డు పడటమే అందుకు కారణం.

ఈ సమాచారం అందిన వెంటనే పాంబన్ ప్రాంతం జాలర్లు ఆగ్రహావేశాలతో పరవళ్ళు త్రొక్కారు.

వారు రామేశ్వరం రైలుస్టేషన్‌కు వెళ్ళి అక్కడ నిలిచివున్న రామేశ్వరం కోయంబత్తూరు రైలులోని ఒకటవతరగతి బోగీ వాళ్ళదానిని దగ్ధం చేశారు.

శ్రీలంక గస్తీబోట్లు జరిపిన కాల్పులలో పనజాలర్లు ఇంకెవైనా గాయపడ్డారా అన్న సమాచారం ఇంకా అందలేదు.

శ్రీలంక గస్తీబోట్లు చేపలుపట్టటానికి వెళ్ళిన మనజాలర్లపై కాల్పులు జరపటం శుక్రవారంలో ఇది మూడవసారి.

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

రాష్ట్రంలో ఈ పిడాది జనవరి ఆఖరు నాటికి 71 వ్యాపార సంస్థలు సమోదు కావడినవి. రూ. 13 కోట్ల 39 లక్షల మూలధనంతోపెట్టినిఅనుమతించడంజరిగింది

ఎం. జి. ఆర్. కొత్త మంత్రివర్గంలో ఆరుగురు పాత మంత్రులకు స్వస్తి

మద్రాసు, ఫిబ్రవరి 14

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యస్. సారానాథ్ గురువారం 16 మందితో కూడిన మంత్రుల కాబినెట్‌ను సమర్పించారు.

16 మందిలో ఇరువురు శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్, శ్రీయస్. రామచంద్రన్ చే గవర్నర్ వెంటనే ప్రమాణ స్వీకారం చేయించారు. మిగిలిన వారు శుక్రవారం ప్రమాణం చేస్తారు.

మిగిలిన మంత్రుల పేర్లు: శ్రీయుతులు కె. వి. కృష్ణస్వామి. ఆర్. యం. వీరప్పన్, సి. అరంగ నాయగం, కె. కాళిముత్తు, సి. పొన్నయ్యన్, డా॥ హెచ్. వి. హాండే, యస్. ముత్తుస్వామి, యస్. తిరునావుక్కరసు, ఆర్. సౌందర రాజన్, యం. ఆర్. గోపాలన్. శ్రీమతి గోపాలే శ్రీనివాసన్, శ్రీమతి వినయలక్ష్మి మణి స్వామి. పై. యస్. యం యూసుఫ్. కె. కె. యస్. యస్. ఆర్. రామచంద్రన్.

శ్రీ యం. జి. ఆర్. పాత మంత్రివర్గంలో వున్న శ్రీయుతులు యస్. రాఘవానందం, యస్. యస్. రాజేంద్రన్, యస్. రాజేంద్ర, ఆర్. అరుణాచలం. కె. కరైముడి, టి. వీరస్వామికి ఈసారి మంత్రి పదవులు లభించలేదు.

పాత మంత్రి వర్గంలోని శ్రీ వి. కొలందైవేలు యిద్దరిని లోక్‌సభకు ఎన్నికై రాజీనామా చేశారు. పురోమంత్రి యం. విజయసారథి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి పదవికి రాజీనామా చేశారు.

"మల్లీ పరిశీలకుల ప్రహసనం పార్టీ ప్రతిష్ఠకు భంగకరం"

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

"పరిశీలకులు" అనవసరంగా ప్రతి విషయంలో తలదూర్చి పార్టీ ప్రతిష్ఠకు విఘాతం కలిగిస్తున్నారని శాసనమండలిలో కాంగ్రెస్ పక్షనేత శ్రీ కె. కేశవరావు వ్యాఖ్యానించారు.

నేటి ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మరి అలుముకుంటున్న పరిశీలకుల వ్యవస్థపై స్పందిస్తారని శ్రీ ఎన్. టి. ఆంధ్రాని చేసిన ప్రకటన పట్ల ఆశ్చర్యం తెలిపారు. "అనవసరమైన రాజకీయాలు, అవసరమైన అతిథులు" అని ఆయన పరిశీలకుల గూర్చి వ్యాఖ్యానించారు.

మంత్రి రాజకీయాలు, కుల రాజకీయాలు అధికమైన కారణంగా కొందరు వ్యక్తులు లక్ష్యార్థుల జాబితాలో మార్పులు చేర్పులు చేయటం దురదృష్టకరమైన విషయమని శ్రీ రావు పేర్కొంటూ ఈ విషయం పార్టీ అధిష్ఠాన వర్గం దృష్టికి తెచ్చినట్లు తెలిపారు.

ఏడీఎలావున్నా కాంగ్రెస్ వాదులంతా ఐక్యతతో ఎన్నికల్లోపార్టీ విజయానికై కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాని పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల వారికి సరిఅయిన ప్రాధాన్యత లభించలేదనే విషయం స్పష్టంగా కనిపిస్తుందని శ్రీ కేశవరావు చెబుతూ 1978 ఎన్నికలలో 111 మంది, 1983 లో 91 మంది వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యత ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ మారు తక్కువగా మంది వెనుకబడిన వారికి సీట్లు కేటాయించిందని అసంతృప్తిని వ్యక్తం చేశారు.

జాబితాలో ఆంధ్రప్రదేశ్ వారికి సరి అయిన ప్రాధాన్యత లభించలేదని ఆయన చెప్పబోగా ఆంధ్రేతరులెవరయిన వున్నారా అని విలేకరులు ప్రశ్నించినప్పుడు దేవరకొండలో మహిళా అభ్యర్థి శ్రీమతి విజయలక్ష్మి కర్నాటక రాష్ట్రానికి చెందిన వారని తప్పుగా చెప్పారు.

గతంలో నూటికిపైగా అత్యధిక సంఖ్యలో స్థానాలు గెలుచుకునే కాంగ్రెస్ ఇప్పుడు తక్కువ సంఖ్యలో స్థానాలు గెలుచుకుంటున్నదని శ్రీ రావు తెలిపారు. ఈ మారు తమ పార్టీ 60 శాతం స్థానాలు గెలుచుకోగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ విజయావకాశాల గూర్చి శ్రీ కేశవరావుతో ప్రస్తావించినప్పుడు మలక్‌పేట మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు తప్పకుండా గెలుస్తారని మాత్రం చెప్పారు.

ఎన్‌టీఆర్ పై విమర్శ

రాష్ట్రానికి కేంద్రం ఏవిధమైన సహాయాన్ని అందించటం లేదని విమర్శిస్తూ కేంద్ర ప్రభుత్వంలో తయ్యానికి దిగే పైవారికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు దిగటం శోచనీయమనీ, కేంద్రంపై ముఖ్యమంత్రి చేస్తున్న విమర్శలు ఆధార రహితమైనవని శ్రీ కేశవరావు విమర్శించారు.

గత రెండేళ్ళ కాలంలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సహాయనిధి క్రింద రు. 140 కోట్లకు పైగా అందాయనీ, రాష్ట్రానికి కేంద్రం రు. 2000 కోట్ల దాకా పెట్టుబడిగా అయన పేర్కొన్నారు.

ఆపద్ధర్మ ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని అనేక విధాలుగా దుర్వినియోగం చేస్తున్నదనీ, విజయితీగల అధికారులని వేధింపులకు గురిచేస్తూ, విపరీతంగా బదిలీలు చేస్తున్నదనీ ఎన్నికల ముందు క్రొత్త పథకాల ప్రకటనలు జారీ చేయకూడదని, ఎన్నికల కమీషన్ చేసిన ఆదేశాలని ఎంత మాత్రం ఖాతరు చేయటం లేదని ఆయన తెలిపారు.

ఎన్నికలను దృష్టిలో వుంచుకొని అధికార యంత్రాంగాన్నంతా రాజకీయం రంగు పులిమిన పనవ తె.దే. ప్రభుత్వానికే చెల్లుతుందనీ, ఈ విషయంలో కేంద్రం తగిన చర్య తీసికోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వాన్ని దగాచేసి లైసెన్సులు సంపాదించిన 7 గురు వర్తకులపై కేసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

విద్యారంగం అవసరాల పేరులో ఆడియో, క్యాసెట్లు రూ. 28 లక్షల విలువకు దిగుమతి చేసుకునే నిమిత్తం లైసెన్సులు సంపాదించి ప్రభుత్వాన్ని మోసగించిన కాన్పూరు, బొంబాయి వర్తకులు ఏడుగురిని సి. బి. ఐ. గుర్తించింది. బొంబాయికి చెందిన మోహన్ తల్వార్, అతని నలుగురు సోదరులపై కేసులు నమోదు చేసింది. ఢిల్లీకి చెందిన మహమూద్ షహీద్, యు. పి. కి చెందిన ప్రకాశంకర్ అప్రూవర్లుగా మారగా వారిని కోర్టు క్షమి చివిడిపెట్టింది.

నిందితులు తల్వార్, తరంజిత్‌సింగ్, ప్రీతం సింగ్‌లను ఆమీను మంజూరయింది. మేజిస్ట్రేటు శ్రీ సుభాష్ వాసన్ మిగతా నిందితులను కూడా ఆమీనుగావేసి పద్దలో వారంట్లు మంజూరు చేశారు.

ఈ ఏడుగురు బోగస్ పుస్తకాలు, కేవలం సంస్థలను నెలకొల్పారు. అని 1980 లో కాన్పూరులో ఏర్పాటయినట్లు తెలుపుకున్నారు. ఆ వివరంగా క్యాసెట్ల దిగుమతికి లైసెన్సులు సంపాదించారు.

గూఢచారి విభాగం అధికారులు లోర్పాటులో సి. బి. ఐ. ఈ ముఠాను కనిపెట్టింది. ఇంకా కొందరిని గుర్తించవలసి వున్నది.

మామూలు కాగితంపై వారు దరఖాస్తుల వద్ద ఇంకా దొరకలేదు.

ఖాస్తులు ప్రాని వచ్చాక, సంతకాలు కల్పితమయినవి. పత్రాలు కూడా బోగస్. చివరకు వారికి 1981 జనవరిలో రూ. 2820574 లకు లైసెన్సులు అందాయి.

ఈ ఏడు లైసెన్సులలో ఒకటి మాత్రమే వాడకం అయింది. ఇంతలో గూఢచారి విభాగం వారు పట్టేశారు. కస్టమ్స్ అధికారులతో కలిసి అడియో, విడియో క్యాసెట్లు కలిసి అడియో, క్యాసెట్లు మైక్రోఫిల్మ్‌లు స్వాధీనం చేసుకున్నారు.

మిగతా లైసెన్సులు సి.బి.ఐ.కి నిందితులు వారి వద్ద ఇంకా దొరకలేదు.

అమ్మకానికి

★ కంప్యూటర్ల ద్వారా పెండ్లి సంబంధాలు

టోకియో, ఫిబ్రవరి 14:

సాంఘికంగా చాలా ముఖ్యమయిన పాత్రనిర్వహిస్తున్న పెళ్ళిళ్ళ పేరయ్యలకు ఇక కాలోచనం పట్టిందనే చెప్పాలి. ఆ బాధ్యత కూడా కంప్యూటర్లు నెరవేరుస్తాయి.

ఒక జపానీస్ కంపెనీ కంప్యూటర్ల వినియోగం ద్వారా పెండ్లి సంబంధాలు కుదురుస్తూ ఏటా 185 లక్షల డాలర్ల వ్యాపారం సాగిస్తున్నది. పశ్చిమ జర్మన్ ప్రజలు, సాదన సామగ్రి ఇందుకు తోడ్పడుతున్నారు.

ఈ సర్వతిని "అల్టిమాన్" అని వ్యవహరిస్తారు. వారం వారం 36 వేల జంటలకు సంబంధాలు కుదురుస్తున్నారు. సభ్యత్వ దరఖాస్తుఫారాల క్రమసంఖ్య ప్రాతిపదికగా నిర్ణయాలు జరుగుతాయి. సభ్యత్వం లక్ష వరకు వుంటున్నది.

1977 నుంచి92870 మంది క్లయింట్లు చేరారు. గతజనవరి నుంచి పెండ్లిండ్ల రేటు 23 శాతం వున్నది. ఈ కార్యక్రమంక్రింద పెండ్లి చేసుకున్నవారిలో బహుజంటలువిడాకులు పుచ్చుకున్నాయి. దేహాపీటలో తప్పుడువివరాలుచూపెట్టినందున కొన్ని జంటలువిడాకులు తీసుకున్నాయి. సెక్స్‌సంబంధమయిన అసంతృప్తి మరో కారణం. 818 మంది ప్రపీజులయిన పలుహోదాలుకూడా ఈ "అల్టిమాన్" సిస్టంలో చేరి వున్నారు. ఎవరయినా సభ్యులుగా చేరాలంటే 1080 డాలర్లుపెట్టాలి.

★ బాంకు డబ్బు కాజేసిన వ్యక్తి అరెస్టు

మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాలలో జరిగిన మోసం, దగా విషయాలు నాగపూర్‌బాంబు అధికారులు, సిబ్బంది తెలియజేశారు.

ఛందంపేట్ శాఖ కార్యాలయానికి ఒక వ్యక్తి బాంక్ డ్రాఫ్ట్ తెచ్చాడు. దానికిపై సంతకం తనకి చేయగా అసలది శాఖాధికారిదేనా అన్న సందేహం కలిగింది. వెంటనే దర్యాప్తు ప్రారంభమయింది. జరిగిన మోసం బయట పడింది.

నగరంలో ఏడు శాఖా కార్యాలయాలలో ఆ వ్యక్తి కొన్ని లక్షలు ఇలా కాజేశాడు. అతను ఎం.ఎం. పట్నా, మహేశ్ చంద్రజైన్,రాజేంద్రప్రసాద్ శర్మ, సతీష్‌చంద్ర తోమర్, మహేశ్ చంద్రగుప్త పేర్లతో బోగస్ ఖాతాలు తెరిచాడు. ఆ పిదప రు. 85 వేలమందిరు. 46 వేల వరకు మొత్తాలను డ్రాఫ్ట్‌లను ఆయా శాఖా కార్యాలయాల వద్ద అందజేశాడు. ఆ డిమాండ్ డ్రాఫ్ట్‌లు పోస్టుద్వారా చేసేవాడు. పైగా బాంకు సంపే "ఆడ్వయిస్" కూడా నకిలీవి సృష్టించాడు.

చివరకు అదగాకోడును నగర పోలీసులకు అప్పగించాడు. దేశంలో మరో తక్కరయిన ఇలాచేశాడా అనే విషయం వాడు దిరా పై చేస్తున్నాడు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్

షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల వారికి టీచర్ ఫిలోషిప్పులు

1985-86 సం.నందు సైన్సు మరియు సోసియల్ సైన్సులలోచేరి హ్యూమనిటీస్ నందు యీ క్రిందగల టీచర్ ఫిలోషిప్‌లను యిచ్చుటకై యూనివర్సిటీలకు అనుబంధం చేయబడిన కళాశాలలో పనిచేస్తున్న షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల వర్గాలకు చెందిన ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్‌చే కోరబడుచున్నవి.

i) ఎం.ఫిల్ కోర్సునకు ఒక సంవత్సరం కాలపరిమితిగల స్వల్ప వ్యవధి ఫిలోషిప్పులు — 30 అవార్డులు

ii) మూడేండ్ల కాల పరిమితిగల దీర్ఘకాల ఫిలోషిప్పులు — 20 అవార్డులు

ఇవి సహేతుకమైన సందర్భాలలో ఒక యేడాది పొడిగించబడును. ఏర్పాటు చేసిన చోట్ల ఎంఫిల్‌లో మొత్తం కాల పరిమితి 4 యేండ్లకు మించి పొడిగించబడదు.

ఆర్థిక సహాయం

1) ఔట్ స్టేషన్ అలవెన్సు:

తాము పనిచేసే స్థలమునుండి రిపర్టి చేసే స్థలం 40 కి.మీ. దూరంలో వుండే ఔట్ స్టేషన్ ఉపాధ్యాయులకు లివింగ్ ఎక్స్‌పెన్సెస్ అలవెన్సు క్రింద నెలకు రు. 500

2. కంటింజెన్సీ గ్రాంటు:

ఎంఫిల్ కోసం కృషి చేస్తున్న వారికి ఏడాదికి రు. 1,500 పి హెచ్ డి నకు సాలుకు రు, 3000

3. ప్రత్యామ్నాయ లెక్చరర్ గా జీతం:

సంబంధించిన కాలేజి (ఒకవేళ యు జి సి చట్టంలోని సెక్షన్ 2(ఎఫ్)క్రింద చేర్చబడివుండి. యు జి సి చట్టంలోని సెక్షన్ 12 (ఎ) క్రింద కమీషన్ నుండి సహాయం పొందుటకు అర్హతగల్గివున్న పక్షంలో) ప్రొత్తగా నియామకం జరిగిన సందర్భంలో టీచర్ ఫిలోషిప్ కాలానికి ప్రత్యామ్నాయ లెక్చరరు యొక్క జీతం పొందుటకు అర్హతగల్గి వుండును.

అర్హతలు:

షెడ్యూల్డు కులం మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన పర్మినెంటు ఉపాధ్యాయులు 45 యేండ్ల వయసుకు లోపుగా వుండి, ఎం ఏ/ఎం ఎస్ సి/ఎం కామ్ నందు కనీసం రెండవ తరగతి పొంది వుండి. సోసియల్ సైన్సుతో కూడిన హ్యూమనిటీస్ మరియు సైన్సు సబ్జక్టులను ప్రవేశపెట్టుటకు అవకుచేసే అనుబంధ కళాశాలలచే నంపబడిన (Deputed) బాడు యీ స్కాలర్ షిప్పులు పొందుటకు అర్హులు. మెడిసిన్, అగ్రికల్చర్, మరియు ఇంజనీరింగ్ కోర్సులు అవకు చేసే ప్రొఫెషనల్ కళాశాలలు యీ పథకం క్రిందకురావు.

ప్రొఫెషనల్ కళాశాలలో పనిచేస్తున్న టెనిక సైన్సు మరియు హ్యూమనిటీస్ సబ్జక్టులకు గల ఉపాధ్యాయులకు టీచర్ ఫిలోషిప్‌లు యివ్వబడును. అయితే వీరు యీ పథకం క్రింద ఫిలోషిప్‌లు యివ్వడానికి కమీషన్‌చే విధించబడిన యితర నిబంధనలను భర్తీ చేయగల్గి వుండాలి.

నిర్ణీత దరఖాస్తు ఫారములను యూనివర్సిటీ లేదా కమీషన్ కార్యాలయం నుండి స్వయంగానైనా, లేదా 22 సెం.మీ. × 10 సెం.మీ. స్వంత బిడునామా గల కవరును పంపి పోస్టు ద్వారా పొందవచ్చును.

నిర్ణీత ఫారములలోగల దరఖాస్తులను అభ్యర్థులు సరిగా భర్తీచేసి, అవసరమైనవి జతపర్చి, సెక్రటరీ, యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్, 35 ఫిరోజ్‌షా రోడ్, న్యూఢిల్లీ-110001 వారికి 28 ఫిబ్రవరి 1985 నాటికి మించకుండా చేరునట్లు పంపవలెను.

davp 823 (14)/84

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

నల్గొండ మునిసిపాలిటీ కార్యాలయం, నల్గొండ

Roc. No. ME/13/84-85 తేది 27-1-1985

టెండరు నోటీసు (నిబంధన-6 చూడండి)

ఈ క్రింద తెలిపిన సామగ్రి కొరకు నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కమీషనర్ నల్గొండ మునిసిపాలిటీ వారిచే వారి కార్యాలయంలో 20-2-85 నాడు సా. 3 గం.ల వరకు అందుకోబడి అదే రోజున సా. 3.30 గం.లకు టెండరుదార్లు లేదా వారి ఏజెంట్ల సమక్షంలో కమీషనర్, నల్గొండ మునిసిపాలిటీ వారిచేగాని లేదా వారి డిప్యూటీచే గాని తెరువబడును.

టెండరు షెడ్యూలుకు ప్రతి సెట్టు ఖరీదు మరియు దానిపై అమ్మకంపన్ను క్రింద ఖరారు చేయాలనున్న వ్యాట్ మూలకమైన దరఖాస్తులతోపాటు పంపిన అనర్హతగల టెండరుదార్లకు 19-2-1985నాడు ఆఫీసు వేళలో టెండరు డాక్యుమెంట్లు వాపసు చేయబడును. ప్రతి టెండరు డాక్యుమెంటు ఖరీదును నల్గొండ మునిసిపల్ ఆఫీసులో జమ చేయవలెను. ఈ సొమ్ము ఎట్టిపరిస్థితులయందును తిరిగి యివ్వబడదు. టెండరు షెడ్యూలుకు దరఖాస్తులు 18-2-85 వరకు అందుకోబడును.

టెండర్లు అందుకోబడు తేదీలు ఒకవేళ అసాధారణ సెలవుదినమైన పక్షంలో తర్వాత రోజులలో పైన నిర్ణయించబడిన సమయంలో అందుకోబడి, తెరువబడును. ఏకారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం కమీషనర్, నల్గొండ మునిసిపాలిటీవారు కల్గియున్నారు.

రేట్లన్నింటిని అక్షరాలలోను అంకెలలోను రూపాయలు మరియు పైసలలోను కోట్ చేయవలెను.

ప్రతి ఎకరికి ఎదురుగా మూసిన ధరావత్తు సొమ్మును కమీషనర్, నల్గొండ మునిసిపాలిటీ వారి పేర్న విడివిడిగా డిమాండ్ డ్రాఫ్టును ప్రతి టెండరుతోపాటు పంపవలెను.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావత్తు సొమ్ము	పనిపూర్తికి గడువు	కాంట్రాక్టు స్వభావం
1	2	3	4	5	6	7
I)	400 W. ఎం.వి. లాంపులు					
1)	లాంపులకు 3 20 గేజ పి.వి.సి. వైరు	300Rmt	50.00	500	1 నెల	తె. 2
2)	ఎలక్ట్రిక్‌పోలు పైజుగల 25ఎంఎం గేజ బరెన్ పట్టీలను సరఫరా చేసి డెలివరీ చేయుట-బరెన్ పట్టీల ఖరీదు మరియు తయారు చేసే చార్జీలు వగైరా చేరి పూర్తిగా	200 నంబర్లు			-డిటో-	
3)	1½" వ్యాసం జి ఐ పైపు సరఫరా చేసి డెలివరీ ఇచ్చుట-పైపు ఖరీదు మరియు ప్రస్తుతం గల డిజైను ప్రకారం టెండింగు చార్జీలతోచేరి	ఒక్కొక్కటి 10 అడుగుల పొడవు గల 100 నంబర్లు				
II)	40 వాట్సు ట్యూబులైటు					
1)	3/20 గేజ PVC వైరు సరఫరా చేయుట	1200Rmt				
2)	ఎలక్ట్రిక్‌పోలు పైజుగల 16ఎంఎం గేజ బరెన్ పట్టీలను సరఫరాచేసి డెలివరీ ఇచ్చుట- బరెన్ పట్టీల ఖరీదు మరియు తయారు చేసేందుకు లేబరు చార్జీలు చేరి పూజన్ నందు దిగుంచుట పూర్తిగా.	200 నంబర్లు				
3)	1" వ్యాసం జి ఐ పైపు సరఫరాచేసి డెలివరీ ఇచ్చుట-పైపు ఖరీదు 6 అడుగుల పొడవు గల మరియు టెండింగ్ చార్జీలు వగైరా 100 నంబర్లు చేరి పూర్తిగా	ఒక్కొక్కటి				

(సం) డి. లక్ష్మణరావు, B.A.
కమీషనర్, నల్గొండ మునిసిపాలిటి.

భారత తంతి తపాల శాఖ

హైదరాబాద్-

ఖైరతాబాద్, హైదరాబాద్ (పెరి కామ్‌దళ 1) వద్ద 14 నంబర్లు టైపు IV స్టాఫ్ క్వార్టర్లు నిర్మించుట నకు వర్క్సు షోకేసులు, లోఫ్ట్ (loft) షటర్లు వగైరా ఏర్పాటు చేయుటకుగాను ఏ&టి సివిల్ విభాగం పిదర్లూరాది, సి. పి. డబ్ల్యూడి, ఎం.ఇ.ఎస్, మరియు రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి & టి సివిల్ డివిజన్ నం II, హైదరాబాద్-500027వారిచే 22-2-85 నాడు మ. 3 గం.ల వరకు అందుకోబడి, అదే రోజు మ. 3.30 గం.లకు తెరువబడును. నిబంధనలు మరియు టెండరు ఫారములకై రు 26 (తిరిగి యివ్వబడదు) చెల్లించి, జాబితాలో నున్నట్లు నిదర్శనం, యిటీవల ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, మరియు ఇంజనీర్ ఇన్‌చార్జిచే సంతకం చేసిన ఇంతవరకు నిర్వహించిన పనుల జాబితాతో పాటు యిటువంటి పనులు చేసి వున్నట్లు అనుభవపు విదర్శనం రాబలు పర్చి 21-2-85 నాడు మ॥ 3 గం॥ల వరకు పొందవచ్చును.

davp 710 (1204) 84

V వ అడిషనల్ జడ్జికోర్టులో సిటి సివిల్ కోర్టు

హైదరాబాద్

O. S. No. 475 of 1982
Between:
సి. హనుమంతు - వాది
మరియు
పద్మనాకర్ గంగాజీ మరియు యితరులు — ప్రతివాదులు

To.
పద్మనాకర్ గంగాజీ S/o నాగోజీ, హెచ్. నం. 8-3-112 (పాత ఇంటి నం. 8/305) స్టేషన్ రోడ్, వరంగల్.

మీ నుండి రు. 22,890/లను రాబట్టు కొనుటకు పైనగల దావాపై కోర్టులో మీ హాజరు నిమిత్తం 1-3-85 నాడు ఉ॥ 11 గం.లకు వాయిదా వేయబడింది. మీరు హాజరు కాని పక్షంలో పై విషయం విచారించి ఎక్స్ పార్టీ నిర్ణయం గైకొనబడును.

జి. ఎస్. ద్వారకేశ్వరరావు
వాదిపరం అడ్వకేటు
2-2-1133/9/2 న్యూ నల్లకుంట.
హైదరాబాద్-500044

హైదరాబాద్ : 5-2-85

"కాంగ్రెసువ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది"

కడప ఫిబ్రవరి 14:

శాసనసభ ఎన్నికలప్రచారంలోభాగంగా రాష్ట్ర అవిర్భావ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు చైతన్యరథంలో కడప జిల్లా ప్రొద్దుటూరులో మంగళవారం సాయంకాలం బహిరంగ సభలో ప్రసంగించారు. రాత్రి ప్రొద్దుటూరు పట్టణంలో మాట్లాడి ఎర్రగుంట్లలో ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగించి అక్కడేమకాం చేశారు.

బుధవారం ఉదయం అయన కమలాపురంలో బహిరంగసభలో మాట్లాడారు. ఉదయం 10.25 గంటలకు ఇక్కడికు వస్తే బహిరంగసభలో మాట్లాడి రాయచోటికి బయల్దేరి వెళ్ళారు.

పూజ్య బాపూజీ ఆశించిన విధానాలకు తిలోదకాలిచ్చి అందుకు భిన్నంగావ్యవహరించినందువలననే రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన కూలిపోయిందని శ్రీ రామారావు ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు. చెట్టుపేరు చెప్పుకుని కుక్కముతి పిందెలుగా ప్రవర్తించినందుకే కాంగ్రెస్ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయిందని, లంచగొండితనానికి, అవినీతికి నిలయమై స్వార్థపరుల, గుత్తాధిపతుల చేతులలోకి పరిపాలన వెళ్ళిన కారణంగా ఆంధ్ర విస్వహిత పడిందని అయన చెప్పారు.

32 ఏళ్ళ కాంగ్రెస్ పరిపాలనలో నూటికి ఏభై రెండు శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు అట్టడుగునవస్థార్థని అయన అన్నారు. క్రమజీవుల చెమటలోంచి కష్టజీవుల కన్నీళ్ళలో నుంచి తెలుగుదేశం ఆవిర్భవించింది, పేదవర్గాలవారి ఉజ్జ్వల్లతికే తెలుగుదేశం అంకితమైందని, పేదవర్గాల సంక్షేమానికే తెలుగుదేశం నిర్విరామకృషి కొనసాగిస్తుందని అయన తెల్పారు.

కాంగ్రెస్ పరిపాలనలో రైతు జన సంక్షేమం కొనసాగకపోగా నాగలి అంటే ఏమిటో, సాగు అంటే ఏమిటో తెలియని నాయకుడు రైతుజనం ఉత్పత్తి చేసే పంటకు గిట్టుబాటు ధరను నిర్ణయించేఅధికారం ఉండటం అర్థరహితమని అయన విమర్శించారు. చెరకు పంటకు కేంద్రం టన్నుకు రు. 150 నిర్ణయిస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం పన్ను విధింపులో పది రూపాయలు రాయితీ ప్రకటించి అదనంగా రు. 55 అనుమతిస్తూ టన్నుకు రు. 205 చొప్పున గిట్టుబాటు ధరను నిర్ణయించిందని చెప్పారు.

రాయలసీమ ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని "నా కంఠంలో ప్రాణం ఉండగా ఎవరికీ, ఏ ప్రాంతానికి అన్యాయం జరిగే వీలు లేదు. నేను ఒక నియోజకవర్గానికి, ఒక ప్రాంతానికి పరిమితమైన వాడను కాను. రాష్ట్రంలోని 6కోట్ల ప్రజానీకానికంతకు ఒక ప్రతినిధిని" అన్నారు.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో సమతాభివృద్ధికి తమ ప్రభుత్వం అకాంక్షిస్తున్నదని, తెలుగుగంగ, శ్రీశైలం కుడికాల్వ ద్వారా రాయలసీమ మెరక భూములకు నీటి పారుదల సౌకర్యం కలుగజేయుటకు కార్యక్రమాలు చేపట్టి కృషి కొనసాగిస్తున్నదని, రాయలసీమ పూర్వపు రత్నాలసీమగా వెలసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అయన పేర్కొన్నారు.

"నేను మీ వాడిని. నాకు శక్తి, ఊపిరి ఆంధ్ర ప్రజానీకమే. అందుకే 1983 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అఖండ విజయాన్ని ప్రసాదించి రాజకీయ చరిత్రలోనే చరిత్రాత్మకమైన స్థానాన్ని లభింపజేశారని, ఫిరాయింపుదారులు, స్వార్థపరులు వెన్నుపోటు పొడిస్తే ప్రజాస్వామ్య పరిరక్షణకు జీవం పోసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన సోదరులకు నా కృతజ్ఞతాంజలి అన్నారు.

రాజకీయ చరిత్రలో శాశ్వతంగా నువ్వు దాచలేవు లిఖింపబడేట్లు రెండోసారి శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశానికి అఖండ విజయం చేకూడుస్తారన్న సంపూర్ణ విశ్వాసం తమకున్నదని, వంచకులకు ఫిరాయింపుదారులకు, స్వార్థపరులకు పాఠం చెప్పే సమయం తిరిగిఆసన్నమైందని అన్నారు. వారికి ముందుంది మూసళ్ళ పండుగ- వారికి బుద్ధి చెప్పడం మీ చేతులలో ఉంది అని శ్రీ రామారావు అన్నారు.

అడపదడపులకు సమాన హక్కుల కోసం నూటికి ఎభై ఒక్కశాతం ఉన్న మహిళలకు ఉద్యోగాలలో 33 శాతంకేటాయింపు గురించి, రెండేళ్ళలో జరిగిన వివిధ ప్రజా కార్యక్రమాలను గురించి మాట్లాడారు.

తెలుగుదేశానికు అధికారంపై వ్యామోహం కాని దాహం కాని లేదని, అఖండ భారతదేశ సమైక్యత ఆంధ్ర రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తోందని, కుల మత వర్గాలకు అతీతంగా వ్యవహరిస్తున్నదని అయన చెప్పారు.

తెలుగుదేశంతరఫున శాసనసభ ఎన్నికలలో కడప నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నఅభ్యర్థి శ్రీ సి. రామచంద్రయ్యను శ్రీ రామారావుప్రజలకు పరిచయంచేశారు. అయన విజయానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

తొలుత రాష్ట్ర రవాణాశాఖామాత్యులు శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి ప్రసంగిస్తూ అసెంబ్లీని రద్దు చేయడానికి గల కారణాలను వివరించారు. తెలుగుదేశం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గురించి క్లుప్తంగా మాట్లాడారు. కమలాపురంశాసనసభ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ఆర్. సీతారామయ్య కూడా వేదికపై కూర్చున్నారు. (వి)

ప్రచారంలో ప్రజాస్వామ్య తెలుగుదేశం ముందంజ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 13: నామినేషన్ల పర్వం ముగిసినప్పటికీ గుంటూరు జిల్లాలో ఇంకా ఎన్నికల ప్రచారం పుంజుకోలేదు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు అనేకమంది, క్రియాశీల రాజకీయాలకు ఎన్నికలరంగానికి క్రొత్తవారు కావడంతో ఎక్కడా అంజడి కనిపించడం లేదు.

మంగళగిరిలో సినీనటి జమున, సత్తెనపల్లిలో సి.పి.ఎం. అభ్యర్థి శ్రీ పుతుంబాక వెంకటనరి, నర్సరావుపేటలో డా॥ కె. శశప్రసాద్ ప్రభృతులు అప్పుడే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జిల్లాలో క్రమంగా రాజకీయ నాయకులలో అనేకమంది ఎన్నికల ప్రచారం పట్ల ఆసక్తి కనబరచకపోవడం కనిపిస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు 16, 17, 18 తేదీలలో గుంటూరు జిల్లాలో పర్యటనకు రానున్నారు. దీనితో తెలుగుదేశంపార్టీ ప్రచారం పుంజుకొనే సూచనలు కనిపిస్తున్నవి.

ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు తమకున్న పరిమిత వనరులతో ఉత్సాహంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషయ్య నాయకత్వంలో ప్రచారంలో కాంగ్రెస్ ఐ, తెలుగుదేశం పార్టీలకన్నా ముందున్నట్లు కనిపిస్తున్నారు.

నామినేషన్ల ఉపసంహరణ గడువుకు చివరి రోజున దుగ్గిరాల, నర్సరావుపేటలలో ముందుగా ప్రచారంచేసిన కాంగ్రెస్ (ఐ) పార్టీ అభ్యర్థులను అకస్మికంగా మార్చడంతో రాజకీయ వర్గాలలో సంచలనం కల్గించింది. పైగా దుగ్గిరాలలో తిరుగుబాటు అభ్యర్థిగా నామినేషన్ వేసిన శ్రీ అలపాటి ధర్మారావును పార్టీ అభ్యర్థిగా ఖరారు చేశారు. నర్సరావుపేటలో తనకు సీటు వస్తుందనికి ముందుగా నామినేషన్ వేసి, వివలమైన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నగారి కుమారుడు శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డినే పార్టీ అభ్యర్థిగా ఖాయం చేశారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా ప్రకటించిన శ్రీ అంజనేయులు నామినేషన్‌ను వేయలేక పోయారు.

చివరిక్షణంలో మార్పు చేయబడిన ఈ అభ్యర్థులిద్దరూ కాసు వర్గానికి చెందినవారు కావడం విశేషం. అయితే ప్రత్తిపాడులో పార్టీ అభ్యర్థిత్వం వేసి విఫలమయినకమిటి అధ్యక్షులు శ్రీ జి. వి. అప్పారావు నామినేషన్‌ను ఉపసంహరించుకోవలసివచ్చింది. ఆయనగూడా కాసువర్గంలోని వారే.

కాసు వర్గానికి చెందిన ఇద్దరు ప్రముఖులను చివరిక్షణంలో పార్టీ అభ్యర్థులుగా ఖరారు చేసి, గుంటూరు-2 నుండి నామినేషన్ వేసిన మాజీ మంత్రి శ్రీ బేబ్రోలు హనుమయ్య ఉపసంహరించుకోవలసి రావడం జిల్లా రాజకీయాలలో వినూత్న పరిణామాలకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నవి.

పార్టీ అభ్యర్థుల ఎంపిక తీరుపట్ల మొత్తంమీద తెలుగుదేశం, కాంగ్రెస్[ఐ] వర్గాలలో తీవ్ర అసంతృప్తి కనిపిస్తున్నది. పార్టీ నిర్మాణం కొరకై అహర్నిశలూ కష్టపడి, ఎన్నో ఆటుపోట్లకు గురియైన వారిని కాదన్ని, క్రొత్త అభ్యర్థుల పేరుతో అడ్రస్ లేనివారిని తీసుకురావడం ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు అనుగుణమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

పలు నియోజకవర్గాలలో కాంగ్రెస్ (ఐ) తెలుగుదేశం పార్టీల అభ్యర్థిత్వాలు పొందడంలో విఫలమైన అనేకమంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు. బి. జె. పి. కి చెందినవారు సహితం కావట్లి, నర్సరావుపేట, తదితర నియోజకవర్గాలలో తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు.

టెలికమ్యూనికేషన్స్, హైదరాబాద్

టెండరు నోటీసు

టెండరు ఫారము నందు వివరించిన స్పెసిఫికేషన్ ప్రకారం వివిధ తెపానిటీలకు చెందిన ఇన్‌వెర్టర్లు (Invertors)ను సరఫరా చేయుటకుగాను భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటి జనరల్ మానేజర్ (అడ్మినిస్ట్రేషన్) టెలీకమ్యూనికేషన్స్ ఆంధ్రప్రదేశ్, త్రివేణి కాంప్లెక్స్ ఆదిత్స్, హైదరాబాద్-500001 వారిచే కోరబడుచున్నవి. కావలసిన అయిటంలు అంచనా ఖరీదు మొదలు 50,000 రూపాయల్ సొమ్ము రు. 1.000 (ఒక వేయి రూపాయలు మాత్రం)లను జనరల్ మానేజర్, టెలీకమ్యూనికేషన్స్ వారి కార్యాలయంలో డిపాజిట్ చేసి పొందిన రసీదును టెండరుకు జతపర్చి పంపవలెను. టెండరు ఫారముల ఖరీదు రు. 10లను అకౌంట్సు ఆఫీసర్ (ఫైనాన్స్) జనరల్ మానేజర్ వారి కార్యాలయం, టెలీకాం, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ వారి పేర్న ఏదైనా నేషనలైజుడు బ్యాంకు నుండి తీసికొన్న డి, డి, ద్వారాగాని లేదా పోస్టల్ అర్డరు ద్వారాగాని, లేదా జనరల్ మానేజర్ కార్యాలయం, టెలీకామ్, త్రివేణి కాంప్లెక్స్ ఆదిత్స్ హైదరాబాద్‌లోని క్యాషియర్ నుండి పొందిన నగదు రసీదు ద్వారా చెల్లించిగాని, టెండరుఫారాలను అసిస్టెంట్ జనరల్ మానేజర్ (టి) % ది జనరల్ మానేజర్, టెలీకమ్యూనికేషన్స్ ఆంధ్రప్రదేశ్, త్రివేణి కాంప్లెక్స్ ఆదిత్స్, హైదరాబాద్ వారినుండి ఏ పనిరోజునైనా ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు యీక్రింది సంతకందారుఅధికారం కల్గియున్నారు. టెండరుఫారం నందు నిర్ణయించిన సూచనలు/నియమనిబంధనల ప్రకారం టెండరు ఫారాలను భర్తీచేసి సీలువేసిన కవరు నందుంచి 12-3-1985నాడు మ. 12గం. దాటకు పర్చవలెను. సదరు టెండర్లు అదేరోజు మ. 3-30 గం లకు తెరువబడును.

davp 711 (604) 84

మద్రాసు, ఫిబ్రవరి 14:

సముద్ర మధ్యంలో అగ్రిప్రమాదానికి గురైన భారత షిప్పింగ్ కార్పోరేషన్ నౌక యం.వి. బిదంబరం గురువారం ఉదయం మద్రాసు చేరుకుంది.

"భారతి" చదవండి

రెండవ అడిషనల్ జడ్జి కోర్టులో సిటీ సివిల్ కోర్టు హైదరాబాద్

O. S. No. 1766 Of 1983
Bet Ween:

హైదరాబాదు కెమికల్ సప్లయిస్ ప్రైవేట్ లిమిటెడ్ దీని రిజిష్టర్ ఆఫీసు బ్యాంకు స్ట్రీటు, సుల్తాన్ బజార్, హైద్రాబాదులోను, మరియుఫ్యాక్టరీ A 24-25 అసిస్టెంటు ఇండస్ట్రియల్ ఎస్టేట్, బాలానగర్ హైదరాబాదులోను వున్నాయి. మేనేజింగు డైరెక్టరు (శ్రీ రమేష్ గాంధీచే ఇది ప్రాతినిధ్యం వహించబడుతున్నది)
..... వాది

మరియు

1) శ్రీ సత్యనారాయణ మ్యూన్యూర్ డిపో సంస్థ (దీని ఆఫీసు డి. నెం. 19-8-15, ఏటుకూరురోడ్, గుంటూరు-522003 నందున్నది-దీని యజమానియైన టి. నాగేశ్వరరావుచే ప్రాతినిధ్యం వహించబడుతున్నది.

2) టి. నాగేశ్వరరావు S/o వాదిరు తెలియదు, ప్రొపైటరు: శ్రీ సత్యనారాయణ మ్యూన్యూరు డిపో, డోర్ నెం. 19-8-15, ఏటుకూరు రోడ్ గుంటూరు-522003 ప్రతివాదులు మీ నుండి రు 1,59,932-40 రాబట్టు కొనుటకై మీపై పైన తెల్పిన దావా దాఖలు పర్చబడినది ఈ నోటీసు ద్వారా తెలుపబడినది. సదరు దావా తీర్పునకుముందే ఆస్తులు జప్తు చేసుకోవడానికి కోరుతూ ఈ దావాలోనే ఒక పిటిషన్ కూడ దాఖలు పర్చబడినది. సదరు సిటిషన్ I.A. No. 54/84 మరియు ప్రధాన దావాపై కోర్టులో మీరు స్వయంగా గాని వకీలు ద్వారాగాని హాజరు కావడానికి తేది 26-2-1985 నాడు ఉ॥ 11 గం॥లకు వాయిదా పడివున్నాయి. విచారణ జరుగు సదరు తేదీ నాడు మీరు హాజరుకాని పక్షంలో మీరు ఎక్స్‌పార్టీగా పరిగణించబడి చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడును.

కోర్టు ఉత్తర్వులతో
H. No. 3-6-288/3/3 (సం)
హైదర్‌గూడా, హైద్రాబాద్-500029 వై. శివరామశాస్త్రి అడ్వకేటు

అంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఎక్సైజ్ శాఖ

జనరల్ మేనేజర్

గవర్నమెంట్ డిస్టిల్లరీస్ వారి కార్యాలయం,
నారాయణగూడా, హైదరాబాదీ

CR. NO. A2/21/85 తేది 8-2-85

షార్ట్ టెండరు నోటిఫికేషన్

మె॥ నిజామాబాద్ కో ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, సారంగపూర్ నిజామాబాద్‌జిల్లా నుండి గవర్నమెంట్ డిస్టిల్లరీ, కామారెడ్డినకు రోడ్డు ద్వారా మొలాసిస్‌ను రవాణా చేసి, డెలివరీ ఇచ్చుటకు గాను, టెండరు దారులు సుగర్ ఫాక్టరీ వద్ద మరియు గవర్నమెంట్ డిస్టిల్లరీ, కామారెడ్డి వద్ద ఆకస్మిక ధార్జీలు/అస్సీ కలుపుకొని మెట్రిక్ టన్ను ఒకటికి కిలో మీటర్ ఒకటికి రేట్లను తెలుపవలెను.

దరావత్తు సొమ్ము రు. 5000/. (అయిదువేల రూపాయలు మాత్రం)

సీలు వేసిన టెండర్లు 27-2-85 నాడు మ॥ 3 గం॥ వరకు అందుకోబడి అదే రోజు మ॥ 3.15 గం॥లకు హాజరైన టెండరు దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో యీ క్రింది సంతకం దారునిచే గాని, లేదా వారి చేత అధికారమివ్వబడిన యితర అధికారిచే గాని తెరువబడును.

కాంట్రాక్టు యొక్క నియమనిబంధనలు గల టెండరు ఫారాలను సెట్టు ఒకటికి రు 20/- చెల్లించి యీ క్రింది సంతకం దారుని కార్యాలయం నుండి ఏ పని రోజునైనా ఆఫీసు పని వేళలలో పొందవచ్చును. తమ స్వంత బాధ్యత మీద డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పొందగోరే వారు యీ క్రింది సంతకం దారుని పేర్న హైదరాబాదు వద్ద చెల్లించబడునట్లు రు 25.00లకు షెడ్యూల్డు బ్యాంకుపై పొందిన డ్రాఫ్టును పంపవలెను.

(సం) వి. రామచంద్రారెడ్డి
జనరల్ మేనేజర్,
గవర్నమెంట్ డిస్టిల్లరీస్, నారాయణగూడా
DIPR No 513/Adt/C2/85 హైదరాబాద్ (ఆం.ప్ర)

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం: సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం (ఆర్ & బి)

హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాదు ఏ.పి.

టెండరు నోటీసు నం. Tc/T2/136/84-85 తేది. 31-1 85

ఈ క్రింద తెలిపిన పనిని ఎల్.ఎస్. కాంట్రాక్టు పద్ధతిమీద చేయుటకై రిజిష్టరైన తరగతి నిలువ కాంట్రాక్టర్లు చేరుగల సంస్థలు మరియు వీరు ఇంజినీరు బోర్డు హైదరాబాదు. ఎ.పి. వారిచే అనుమతింపబడినటువంటి కాంట్రాక్టర్లు నుండి సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీరు ఆర్ అండ్ బి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాదు వారి కార్యాలయం నందు దిగువ తెలిపిన తేదీ నాడు మధ్యాహ్నము 3.00 గం. వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 3.30 గం.లకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండర్ షెడ్యూలులో 1½	అగ్రిమెంట్ సమయమున	కంట్రాక్టర్ అర్హతలు	ఇ. ఇ.	కాంట్రాక్టు కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు	దరావత్తు తీసుకునే కాలము	షెడ్యూలు అమ్మే తేదీలు	టెండర్ తీసుకునే తేదీ
1)	హైదరాబాదులోని నిజాం అర్థో పెడిక్ హస్పిటల్ వైద్య ప్రత్యేక కళల సంస్థ అవరణలో 50 విద్యుత్ లాంగులకు డాదురీపట నిర్మాణము.	రు. 8550	రు. 5700	రెండవ తరగతి మరియు అపైన	South Bldgs Division Hyd.	9 నెలలు	రు. 142	4-3.85	13-3-85 నుండి 15.3-85 వరకు	20-3-85

టెండర్ డాక్యుమెంట్లు సరఫరా కొరకై పంపు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజినీరు ఆర్. & బి. హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాద్ చిరునామాకు వ్రాసి దానితోపాటు టెండరు షెడ్యూలు ఖరీదు జమచేసిన చాలాన్, రిజిస్ట్రేషన్ నిదర్శనములతో పాటుగా ఈ కార్యాలయమునకు పైనుదహరించిన తేదీ లోపుగా పంపవలయును.

సూపరింటెండింగ్ ఇంజనీరు ఏ కారణము తెలియజేయక ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము రిజర్వు చేసుకొనియున్నారు. టెండరు షెడ్యూలు పోస్ట

భారీ ఎత్తున చర్మాల ఎగుమతి: చిన్న తరహా పరిశ్రమలకు దెబ్బ

కాన్పూర్, ఫిబ్రవరి 14:

విదేశాలకు పెద్ద ఎత్తున ముడి చర్మాలను ఎగుమతి చేయటం వల్ల ఇక్కడి చిన్న తరహా పరిశ్రమలలోని చెప్పులు తయారు చేసే యూనిట్లు మూతపడే ప్రమాదస్థితికి వచ్చాయని, అప్పుడేకొన్ని మూతపడ్డాయని పాదరక్షలు తయారు చేసే సంఘం ప్రతినిధి తెలియజేశారు. చర్మాల ధరలు విపరీతంగా పెరగడం వల్ల 60 వేల చిన్న యూనిట్లు మూతపడ్డాయని, పరిస్థితి మరీదిగజారిపోతే ఉన్న యూనిట్లు కూడా మూతపడతాయనిఆయన హెచ్చరించాడు. ఇందువల్ల 2 లక్షల కార్మికులకు ఉద్యోగాలు భాగీ.

చర్మాల ఎగుమతిపై నిషేధం ప్రకటించి చర్మాలను ఎగుమతి చేయటం లేదంటే సిద్ధమైన చెప్పులనే ఎగుమతి చేస్తే అనేక మందికి జీవనోపాధి లభిస్తుందని ఆసోసియేషన్ ప్రతినిధి సూచించారు.

పేదకార్మికులకు ప్రభుత్వం వెంటనే చర్మాలను సప్లయి చేసే వాగ్దానాన్ని ప్రారంభించి చెప్పులు ధరను మార్కెట్లలో అదుపులో పెట్టగలరని ఆయన అన్నాడు.

కెప్టెన్ హోదానుండి తప్పుకోడానికి గవాస్కర్ నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 14:

క్రికెట్ ఆటలో అనేక ప్రపంచ రికార్డులు స్థాపించిన భారత క్రికెట్ జట్టు కెప్టెన్ సునీల్ మనోహర్ గవాస్కర్ కెన్యన్ అండ్ హెడ్జెస్ ప్రపంచ కప్ సీరిస్ అనంతరం కెప్టెన్ హోదా నుండి తప్పుకోవడానికి నిర్ణయించుకున్నాడు.

ఆయన భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డును ఈ విషయాన్ని తెలియజేస్తూ ఒక లేఖ వ్రాశాడు. అయితే ఎవరు కెప్టెన్‌గా ఉన్నా భారత జట్టులో తనను చేర్చుకుంటే దానుదేశం తరపున ఆడటానికి సిద్ధమేనని ఆయన స్పష్టం చేశాడు

ఇదిలా ఉండగా ప్రపంచ కప్ టోర్నమెంటులో ఆడటానికి సునీల్‌గవాస్కర్ నాయకత్వంలో 14మంది సభ్యుల భారత క్రికెట్‌జట్టు మేనేజరు ప్రసన్నతో కలిసి క్వాంటాస్ ఆస్ట్రేలియన్ ఎయిర్‌లైన్స్ విమానంలో మెల్‌బోర్నకు బయల్దేరి వెళ్ళింది. ఈ టోర్నమెంటులో 7 దేశాలు పాల్గొంటున్నాయి.

భారతజట్టు సమతూకంగా ఉందని, జట్టులో దాదా బ్యాటింగ్ చేసేవాడు ఉన్నారని స్పష్టత చేర్చుకోవడం దాగున్నదని భారతజట్టు ప్రయాణమయ్యేముందు గవాస్కర్ అన్నాడు.

ప్రపంచ కప్ సీరిస్‌లో భారత జట్టు గెలిచే అవకాశాల గురించి ప్రశ్నించగా ఇప్పుడిప్పుడే ఇదమిద్ధంగా ఏదీ చెప్పలేమని అయన తెల్పారు. అయితే ఇందులో భారత జట్టుకు మేలు చేకూర్చే విషయం ఒకటి ఉన్నదని, అది భారతజట్టు స్వదేశీ ప్రేక్షకుల ముందు ఆడవలసి రాకపోవడమేనని ఆయన చెప్పారు.

భారతజట్టు మేనేజరు ప్రసన్న జట్టులోని సభ్యుల ఎంపికపట్ల హర్షాన్ని ప్రకటించాడు. సీరీస్ ప్రారంభం అయ్యేలోగా మిల్‌బోర్నలో తమ జట్టు ప్రాక్టీస్ మాచ్‌లు ఆడుతుందని ఆయన చెప్పారు. విమానాశ్రయంలో భారత జట్టుకు క్రికెట్ బోర్డు, క్వాంటాస్ అధికారులు వీడ్కోలు ఇచ్చారు.

ఐ. ఎన్. ఎస్. చీటా విశాఖకు రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 14

భారత నౌకాదళం సమకూర్చుకున్న కొత్త నౌక ఐ. ఎన్. ఎస్. చీటా మంగళవారం ఇక్కడికి వచ్చింది.

ఈ నౌక పోలాండ్‌లో నిర్మింపబడినది ఈ రకం నౌకలలో ఇది అత్యంత అధునికమైనది.

బి. హెచ్.ఇ ఎల్. మహిళా సంక్షేమ కేంద్రంవారు ఏర్పాటుచేసిన "మాఘమేళా"కు శ్రీ చతుర్భుజ్ గర్గ్ ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

బి. హెచ్. ఇ. ఎల్. కాంపస్‌లో 'మాఘమేళా'

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

బి. హెచ్. ఇ. ఎల్. కాంపస్ పాఠశాలల్లో అర్హులగల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్పులకు నిధి సేకరించేందుకు బి. హెచ్. ఇ. ఎల్. మహిళా సంక్షేమ కేంద్రం ఆదివారంనాడు "మాఘమేళా" నిర్వహించింది. ఈ మేళాను బి. హెచ్. ఇ. ఎల్. గ్రూప్ జనరల్ మేనేజర్ శ్రీ సి. ఎస్. గర్గ్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ మేళాలో శాకాహార, మాంసాహార వంటకాలాలను ఏర్పాటు చేశారు. రకరకాల ఆటలు కూడా నిర్వహించారు. కాంపస్‌లోని "విద్యార్థుల స్పెషల్ కేర్"కు సంబంధించి ఏర్పాటైన స్టాల్ అందరిని ఎక్కువగా ఆకర్షించింది. మేళా అంతంలో బి. హెచ్. ఇ. ఎల్. అదనపు జనరల్ మేనేజరు శ్రీ సి. ఆర్. నాగరాజ్ రాఫిల్ డ్రా తీశారు. మహిళా సంక్షేమ కేంద్రం అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ గర్గ్ బహుమతులు పంచిపెట్టారు. కేంద్రం కార్యదర్శి శ్రీ రాజలక్ష్మి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఈ మహిళా సంక్షేమ కేంద్రం బి. హెచ్. ఇ. ఎల్. టౌన్‌షిప్‌లోనేకాక పరిసర గ్రామాలలో కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విద్య వైద్య సౌకర్యాలు కల్పించడం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం లాంటి పనులెన్నో చేస్తోంది. 13మంది దాదులతో సహా 27 మంది కుష్ఠు రోగులైన పిల్లలను దత్తత తీసుకొని వారి సంరక్షణ భారం వహిస్తోంది. పరిసర గ్రామాలలో రెండు నేత్ర చికిత్సా శిబిరాలు నిర్వహించింది.

పంజాబ్ సమస్య పరిష్కారం వెంటనే అసాధ్యం

చండీఘర్, ఫిబ్రవరి 14:

అకాలీనాయకత్వం వైఖరిలో మార్పు లేనందున పంజాబ్ సమస్య పరిష్కారం వెంటనే సాధ్యంకాదనే అభిప్రాయంలో కేంద్ర ప్రభుత్వం వున్నట్టు ఢిల్లీ నుంచి వెలువడే "స్టేట్స్‌మన్" పత్రిక వ్రాసింది.

కేంద్రప్రభుత్వం చేసిన తొలి ప్రయత్నాలవల్ల పంజాబ్ సమస్య హుందాగా పరిష్కరించడం అసాధ్యమని తేలిందట.

అన్నికోణాలు ఆరోచించి, తత్ఫలితాలను అంచనావేసి మాదికుండా సమస్య పరిష్కారానికి ఏదైనా చర్యతీసుకుంటే అది మరింత ప్రమాదకరమని కూడా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు భావిస్తున్నది.

జైల్లోవున్న అకాలీనాయకులను వెలుపలవుండి హార్టినడిపిస్తున్న వారిని సీనియర్ ప్రభుత్వ అధికారులు కదిలించి వారి అభిప్రాయం కనుగొన్నారు. చర్చలకు ముందు అకాలీలు హింసా దౌర్జన్యాలను ఖండించాలని, గురుద్వారాలను అతివాదులు ఉపయోగించడాన్ని నిరసించాలని వేర్పాటువాదాన్ని తోసిపుచ్చాలని కొన్ని వారాల క్రితం ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ షరతు పెట్టారు. ఈ షరతులను అంగీకరించే ధోరణి అకాలీ నాయకులలో గోచరించ లేదట.

వేర్పాటువాదాన్ని, దౌర్జన్యవాదాన్ని తాము ఎప్పుడూ ఖండిస్తూనే వున్నామని కొందరు అకాలీ నాయకులు సీనియర్ అధికారులతో అన్నారు. అయితే బహిరంగంగా ఇలాంటి ప్రకటన చేయడానికి తాము సిద్ధంగా లేమని వారు స్పష్టం చేశారు.

అకాలీలలో సంప్రతింపులకు మధ్యవర్తిగా ఎవరిని నియమించాలనేది కూడా కేంద్రానికి కొరకరాని కొయ్య అయింది. కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధమైనా అకాలీ నాయకుడిని అతని అనుచరులు ఎంతవరకు బలపడుతారు? సిఖ్ప్రధాన మతాధ్యక్షులు ఏమి చేయబోతున్నారు అనే ప్రశ్నలకు కూడా సమాధానం దొరకడంలేదు.

జైల్లోవున్న అకాలీనాయకులను విడుదల చేయాలనే డిమాండు అంగీకరించడం కూడా కేంద్రానికి కష్టంగా వున్నది. జైల్లోవున్న వారిలో కొందరిపై పిర్టిష్టమైన దేశద్రోహ ఆరోపణలున్నాయి. అందరినీగాక కొందరినే విడుదలచేస్తే జైల్లోనే వుండిపోయిన వారు "మహానాయకులు"గా వెలుగులకి వెళ్ళుకోవచ్చు అని కేంద్రం భయపడుతున్నది.

సిపిఐ నుండి రాజీనామా చేసి ఇండిపెండెంటుగా పోటీ

ఖమ్మం, ఫిబ్రవరి 14

లెఫ్టురైట్‌పాలెం సమితి ప్రెసిడెంట్ శ్రీ వంగాయలపాటిపెంకయ్య, సి.పి.ఐ నుండి రాజీనామా చేశారు. ఆయన ఖమ్మం నియోజక వర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

సీట్ల సర్దుబాటులో ఖమ్మంసీటు తెలుగుదేశం పార్టీ సి.పి.ఐ(ఎం)కి కేటాయించింది, అదేవిధంగా శ్రీ కరణం రామచంద్రరావు భద్రాచలం నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు.

"పోలీసుల దౌర్జన్యాన్ని ఖండించండి"

హైదరాబాద్, ఫిబ్రవరి 14

నగరంలో ఈనెల 2, 3తేదీలలో జరిగిన అఖిలభారత రాడికల్ విద్యార్థి యూనియన్ ప్రథమమహాసభ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం సాగించిన నిర్బంధకాండకు వ్యతిరేకంగా 8వ తేదీన దేశవ్యాప్తంగా నిరసనదినం పాటించాలని ఆ యూనియన్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ శాంతిసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా గజ్వేలు పట్టణంలో విద్యార్థులు "నిరసనదినం" పాటించినందుకు 8వ తేదీరాత్రి జిల్లా అధ్యక్షుడు శ్రీ భానుప్రసాద్‌పై ఎ.బి.వి.పి. ఆర్.ఎస్.ఎస్.వారు దాడి చేశారని శ్రీ శాంతిసాగర్ ఆరోపించారు.

అలాగే రిపబ్లిక్ దినోత్సవ వేడుకలను బహిష్కరించిన కరీంనగర్ జిల్లా హుజూరాబాదు తాలూకా చెల్పూరు హైస్కూలు విద్యార్థులపైకి స్థానికభూస్వాములు గూండాలను ఉసికొల్పారని శ్రీ శాంతిసాగర్ తెలిపారు. స్థానికులంతా ఎకమై గూండాలకు దేహశుద్ధిచేయగా పోలీసులు రంగప్రవేశం చేసి రాడికల్ విద్యార్థి యువజన సంఘ సభ్యులను అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టారని ఆయన అన్నారు.

పోలీసుల, భూస్వాముల దౌర్జన్యాలను ఖండించాల్సిందిగా శ్రీ శాంతిసాగర్ ప్రజాస్వామ్య ప్రియులకు తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అధికార దుర్వినియోగం: ఎన్టీఆర్ పై ఆరోపణ

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఎన్నికల పర్యటనల ఏర్పాట్లకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని రాష్ట్రీయ సంజయ్ మంచ్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శంకర్ నేడు ఆరోపించారు.

పర్యటనల్లో ముఖ్యమంత్రి రాత్రి పూట బసచేసేందుకు మైదానంలో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ అధికారులను ఆదేశిస్తున్నారని ఒక ప్రకటనలో అయన తెలిపారు.

ప్రభుత్వ ఖర్చుతో అన్నివసతులు గల గుడిసెలు నిర్మిస్తున్నారని, జిల్లాల పర్యటన సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రి కోసం మైన్‌స్టార్ గుడిసెను బార్‌రూం సౌకర్యంతో నిర్మించారని అయన తెలిపారు. ఎన్నికల కమిషనోక్యం చేసుకొని ఈ దుర్వినియోగాన్ని అపాలని అయన విజ్ఞప్తి చేశారు.

శ్రీలంక ఉత్తర భాగంలో శివరాత్రికి కర్ఫ్యూ సడలింపు

కొలంబో, ఫిబ్రవరి 14

శివరాత్రి సందర్భంగా శ్రీలంక ఉత్తర భాగంలో రాత్రి 7 గంటల నుండి తెల్లవారుజామున 4 గంటల వరకు అమలులో ఉన్న కర్ఫ్యూ ఈ నెల 17న శనివారం ఒకరోజు మాత్రం సడలిస్తున్నట్లు శ్రీలంక రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

వివరాలతో అచ్చువేసిన పాల పాకెట్లు పంపిణీ

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

ఇంట నగరాలలో పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య వినియోగదారులకు అందజేస్తున్న నీరంగు సంచి పాలును (బూ పాకిట్) ఈ నెల 16వ తేదీ ఉదయం నుండి వివరాలతో అచ్చువేసిన పాకెట్లలో అవే పాలును నింపి పంపిణీ చేస్తారు. పాలరకం, పాల పరిమాణం పాకెట్లపైన అచ్చువేసి ఉంటాయి.

కర్నూలు రోటరీక్లబ్ సమావేశంలో స్మారక సంచికను ఆవిష్కరిస్తున్న శ్రీమతి రాజ్యలక్ష్మి-వెంకటేశ్: చిత్రంలో రోటరీ 316 జిల్లాల గవర్నర్ శ్రీ కె. రామకృష్ణరావు, కమిటీ చైర్మన్ శ్రీ టి. జి. వెంకటేశ్ ప్రభృతులు వున్నారు.

భారత ప్రధాని

శ్రీ రాజీవ్ గాంధి

పర్యటన వివరాలు

ఈ దిగువ పట్టణములలో బహిరంగ సభలలో శ్రీ రాజీవ్ గాంధి ప్రసంగించెదరు.

15-2-85, శుక్రవారం



ఉదయం	:	7-15	-	విశాఖపట్టణం విమానాశ్రయానికి రాక
ఉదయం	:	7-50	-	శ్రీకాకుళం
ఉదయం	:	8-40	-	రామభద్రపురం
ఉదయం	:	9-40	-	నర్సీపట్నం
ఉదయం	:	10-30	-	రామచంద్రపురం
ఉదయం	:	11-30	-	రాజోలు
మధ్యాహ్నం	:	12.00	-	తాడేపల్లిగూడెం
మధ్యాహ్నం	:	12-45	-	గుడివాడ
మధ్యాహ్నం	:	1-25	-	విజయవాడ
మధ్యాహ్నం	:	2-20	-	పిడుగురాళ్ళ
మధ్యాహ్నం	:	3-35	-	కొత్తగూడెం
సాయంత్రం	:	4-35	-	సూర్యాపేట
సాయంత్రం	:	5-50	-	హైద్రాబాద్ విమానాశ్రయానికి రాక
		5-55	-	కాన్పూరుకు బయలుదేరుట



ఈ సభలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా అందరికీ విజ్ఞప్తి

కాంగ్రెస్‌కి ఓటు

ప్రగతికి బాట

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ [ఐ] కమిటి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి!

"నిజంగా నేనే సంపాదించి కొనుక్కున్నా!"

"అవును! అమ్మా నాన్న కొనుక్కునేందుకు ఇచ్చిన పైసలు 'సంచయిక'లో దాచుకున్నా! ఆ డబ్బులతో ఇవికొన్నా! నమ్మకపోతే ఈ క్రింది వారినడుగు!"

వివరాలకు మీ స్కూలు హెడ్మాస్టర్‌నుగాని, హెడ్ పోస్టాఫీసులోగాని అడిగితే చాలు.

లేదా వీరికి రాసి వివరాలు పొందవచ్చు.

కమీషనర్ ఆఫ్ స్కూల్ సేవింగ్స్, ఆంధ్ర ప్రభుత్వం, మెహదీయత్ నగర్, హైదరాబాద్-500029.

పొదుపు ఒక మంచి అలవాటు చిన్నతనంనుండే అలవరచుకుంటే 'సంచయిక' ఇస్తుంది చక్కటి తోడ్పాటు

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షనామ సం. మాఘమాసం బ. ఏకాదశి: శుక్రవారం

1985 వ సం. ఫిబ్రవరి 15: శుక్రవారం. బ. ఏకాదశి: రా. 10-13, మూల: పా. 6-37. వర్జ్యం: సా. 5-01 మొదలు 6-37 వరకు. తె. 4-25 మొదలు 6-08 వరకు.

1985 వ సం. ఫిబ్రవరి 16: శనివారం బ. ద్వాదశి: రా. 10-09, పూర్వా.: పా. 7-06. వర్జ్యం: రా. 3-23 మొదలు 5-02 వరకు.

ఓరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొరుకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

[మహాభారతము]

శ్రీ రక్తాక్షనామ సం. మాఘమాసం బ. ఏకాదశి: శుక్రవారం

పశ్చిమ యూరోపు వ్యవసాయోత్పత్తి

పశ్చిమ యూరోపు పరిశ్రమల అభివృద్ధికి పేరు పొందింది. కాని ఇటీవలకాలంలో ఈప్రాంతం వ్యవసాయం(ఆహారపదార్థాల) అభివృద్ధికి కూడా పేరు పొందుతోంది. ఇక్కడ ఐక్య విపణి ఒకటి ఉన్న సంగతి అందరికీ తెలుసు ఈ విపణిలో పోర్చుగల్, స్పెయిన్ దేశాలు ఇంకా చేరలేదు. అవి చేరిన తరువాత పశ్చిమ యూరోపు వ్యవసాయోత్పత్తి మిగుళ్లు ఇప్పటికన్నా ఎక్కువ కావచ్చునని తెలుస్తోంది. 1984 తాలూకు అంకెలు కొన్ని ఇప్పుడిప్పుడే వెలువడుతున్నాయి. 1983 వివరాలు ఇంతకి ముందే ప్రకటించబడ్డాయి. పశ్చిమ యూరోపు వ్యవసాయం మిగుళ్లు లేదా నిలవలు ఇలాగ ఉన్నాయి- (అన్నీ పశ్చిమ జర్మనీ మార్కుల విలువలు: ఒక మార్కు సుమారుగా నాలుగు రూపాయలతో సమానం): వెన్న 560 కోట్లు, ధాన్యం 420 కోట్లు, పాలపొడి 330 కోట్లు, గొడ్డు మాంసం 240 కోట్లు, ఆలివ్ నూనె 40 కోట్లు.

1990 నాటికి మిగుళ్లు ఎలాగఉంటాయో అంచనాలు వెయ్యబడినాయి. ఇవి ధనం విలువలలో కాకుండా తూకాలలో వెయ్యబడినాయి. వాటి వివరాలు- పాలు 110 లక్షల టన్నులు, ద్రాక్ష మద్యం 300 లక్షల హెక్టోలిటర్‌లు, 330 లక్షల టన్నుల ఆహార ధాన్యం, 15 లక్షల టన్నుల పంచదార, 2 లక్షల టన్నుల గొడ్డు మాంసం.

దీనా, రష్యా ఆహారధాన్యాల విషయంలో కొరతలతో బాధ పడుతూ ఉంటే పాశ్చాత్య దేశాలు తమకి అక్కరలేనంతగా వీటిని పండించగలుగుతున్నాయి. ఈ దేశాలలో మాంసం ఎక్కువ తింటారు. ఒక కిలోగ్రాము గొడ్డుమాంసం కావాలంటే కనీసం అయిదు కిలోగ్రాముల ధాన్యం పశువుకి మేపాలని లెక్కలు వెయ్యబడ్డాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో సగటుమనిషి ఆహారంలో తేలికగా 70 శాతం ధాన్యం కాని (అంటే పాలు, మాంసం, గుడ్డు తదితరాలు) ఆహార పదార్థాలు వాడితే సోవియట్ యూనియన్‌లో పిండి పదార్థాలే ఈ మేరకు ఆహారంగా వాడుతారుట. దీనిని బట్టి పాశ్చాత్య దేశాలలో ఆహారధాన్యాల ఉత్పత్తి స్థాయి ఎలాగు ఉంటోందో ఊహించవచ్చు.

ప్రస్తుతం పశ్చిమ యూరోపులో సుమారుగా 950000 టన్నుల వెన్నా, 700000 టన్నుల పాలూ నిలవలో ఉన్నాయిట దాదాపు 10 లక్షల టన్నుల పళ్లనీ, కూరగాయలనీ నిలవలలో నుంచి తీసి వాటిని జామ్, రసం, ఊరగాయలు, సూప్‌లూ వగయిరాలుగా మార్చి డబ్బాలలో భద్రం చెయ్యవలిసి వచ్చేట్లుఉందని అధికారులు అంటున్నారుట.

కొన్ని శతాబ్దాలుగా పశ్చిమ యూరోపు భూగోళానికి అంతటికి కేంద్రంగా ఉంటోంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలూ, కెనేడా అన్ని విధాలుగానూ పశ్చిమ యూరోపు సంస్కృతికి చెందినవే ఒక్క జపాన్ తప్ప ఇంకేదేశమూ వీటితో ఎందులోనూ సరితూగలేకపోతోంది. ఈ దేశాలు అన్నీ తమ అభివృద్ధిని నియంత్రణాలు లేకుండానే వ్యక్తిస్వాతంత్ర్యాలు దెబ్బతీసకుండానే సాధించగలిగాయి. ఇప్పటికి ఇతర దేశాలకి అమెరికా సంయుక్త రాష్ట్రాలే పరిశ్రమ విషయంలోనూ వ్యవసాయం విషయంలోనూ ఆదర్శంగా ఉంటోంది. కి శే క్రుశ్చేవ్ తమ దేశం ఎప్పటికయినా అమెరికాని ఈ రంగాలలో అతిక్రమించగలదన్న ఆశని వెలిబుచ్చేవారు. పరిశ్రమల విషయంలో ఎలాగూ పాశ్చాత్య దేశాలని అనుకరించటం భారతదేశంలో వారికి పరిపాటి అయిపోయింది. వ్యవసాయం విషయంలో కూడా ఈ దేశాల వద్ద నేర్చుకోవలిసింది ఏమి ఉన్నదో అనుశీలించి తెలుసుకోవటానికి ప్రయత్నించటం మంచిది

కొంతకాలంగా ఉత్తరఆఫ్రికా ఖండంలోని కొన్నిప్రాంతాలు అతి తీవ్రమయిన క్షామంతో బాధపడుతున్నాయి ఎప్పటిలాగే అమెరికా సంయుక్త రాష్ట్రాల పెద్దఎత్తున ఆహారం రూపంలో ఇక్కడి వారికి సహాయం చేస్తోంది. పశ్చిమ యూరోపు ఆహార పదార్థాల మిగుళ్లని ఇక్కడికి పంపాలని ఆ దేశాలలోని వారు కొందరు ఉద్ఘాటిస్తున్నారు.

సామాన్యుడి కామన

శ్రీశ్రీతో కొన్ని జ్ఞాపకాలు

గొప్ప గొప్ప వ్యక్తులు మరణించాక వాళ్ళను గురించి ఎన్ని అబద్ధాలయినా రాయవచ్చు. అట్లా రాస్తూ రాసేవాడు తన పేరు ప్రఖ్యాతులను గురించి అన్యాపదేశంగా చాలా చాలా రాసుకోవచ్చు. బతికి ఉన్నకాలంలో దుమ్మెత్తిపోసి చచ్చిపోయాం తదుపరి ఆ వ్యక్తితో తనకున్న పరిచయం. వారి పరస్పర ప్రేమానురాగాలు, తన రచనలపై మరణించినవ్యక్తి ప్రముఖ అభిప్రాయం అంటూ చాలా మంది దంపుడు ఉపన్యాసాలు తెలుగువాళ్ళకి తెలియనివికావు. ఇంతకి చెప్పొచ్చింది ఏమిటంటే శ్రీశ్రీతో నాకు చెప్పుకో తగినంత పరిచయంలేదు చాలా తక్కువపార్లు మాత్రమే ఆయన్ను చూడ్డం తటస్థించింది. 'ఎ లైఫ్ ఇన్ టైమ్ దట్ బరన్స్ ఇన్ ఎవ్వెరిమూమెంట్' అని ఎవరో ఆంగ్ల కవి అన్నట్టుగా ఆ కలసినక్షణాలు ఎంతో గొప్పవి.

అది 1964 అని జ్ఞాపకం. నేను బందరు హిందూ కళాశాలలో బి.యస్.సి. చదువుతున్నరోజులు కళాశాల సాంస్కృతిక వార్షికోత్సవాలకు శ్రీశ్రీని పిలిపించాలనే గాడమైన కోరిక నాకుండి. ఆ విషయం విద్యార్థి సంఘం ప్రతినిధులు గోపాలకృష్ణతో (ఇంటిపేరు జ్ఞాపకంలేదు) చెప్పాను. నా ఉద్దేశానికి రామకృష్ణ (ఇప్పుడు ఉదయం మానేజింగ్ డైరెక్టర్) చెరుకూరి జనార్దనరావు వగైరాలు ఊతం ఇచ్చారు. గోపాలకృష్ణ అంగీకరించాడు. కాని ప్రిన్సిపాల్‌తో సహా అధ్యాపకులు ఒప్పుకోలేదు. వాళ్ళు చెప్పిన కారణాలు ఇవి. శ్రీశ్రీ సంప్రదాయ విద్యంసకుడిని, తాగుబోతని. మీదు మిక్కిలి కమ్యూనిస్టు అని. ఎవైతేనేం ఎట్టి కేళికు ఆయన్ను పిలవటం భాయమైంది తేదీ గుర్తులేదుగాని అనాటి సాహిత్య సభాధ్యక్షుడు శ్రీశ్రీని తిట్టిన తిట్టు తిట్టకుండా ముప్పావుగంట తిట్టాడు. మేం మంచి ఉద్రేకంలో ఉన్నాం. శ్రీశ్రీ ఆయనకు జవాబిస్తానని తీవ్రమైన ఉత్కంఠతతో ఎదురుచూశాం. కాని శ్రీశ్రీ ఆయన పేరుకూడా ఎత్తకుండా గిడుగు వ్యావహారిక భాషోద్యమానికి చేసిన సేవ. ఆయన లక్షణమైతే గురుతులక్ష్యం ఎట్లా అయ్యాయో ఆ విషయం. భావపరంగా విశ్వవిద్యాలయాల అగలంబిస్తున్న వైఖరి మొదలైన విషయాలపై సుమారు ఒకగంట మాట్లాడిపూర్తిచ్చాడు. అప్పటికి తేమా ఉద్రేకం నీరు కారిపోయింది కాని కొంతకాలానికి ఇగ్నోర్ చెయ్యటం అనేది గొప్ప లక్షణమని తెలిసింది.

అద్దేపల్లి రామమోహనరావుగారు విశ్వనాథ సత్యనారాయణగారి వలయంలోని శ్రీశ్రీ పరిధిలోకి ప్రవేశించిన రోజులు. 'మహాప్రస్థానం' మీద వదునగా వ్యాసాలురాశారు. అదివు పుస్తకంగా వేసిమనుకోవాలనే కోరిక రావుగారికుంది. ముందుమాట శ్రీశ్రీతోనే రాయించాలని మంచి పట్టుదలతో ఉన్నారు. నేను మద్రాసు వెళ్ళినప్పుడు ఆయనతో ఈ విషయమై మాట్లాడదామని వాళ్ళింటికి ముందుగా ఫోన్ చేసి ఆ సాయంత్రం రమ్మంటే వెళ్ళాను. ఆయన అప్పటికి లేదు. నరోజగాడు 'వస్తారు కూర్చోండి' అని చెబితే కూర్చున్నాం. నాతో మల్లిక్ అని నా క్లాస్‌మేట్ ఉన్నాడు. (అప్పటికీ విద్యార్థులమే), శ్రీశ్రీ ఇంటికి రాగానే మమ్మల్ని పలకరించి, వాళ్ళకుర్రాడిని రెండు సోడాలు తెమ్మని అక్కడే బుర్రీలో కూర్చుని మందు కలిపి గటగటా తాగేశాడు. అప్పటికి ఆయన ఎంతాగుతున్నాడో నాకు తెలియదు. తాగి జేమ్సు డాయస్ యులిసెస్, ఫెలిగన్స్ వేకనవలలను గురించి అనర్గళంగా రెండుగంటలు చెప్పాడు అది నాకు నా పక్కనున్నాయనికి ఏమీ అర్థంకాలేదు. అప్పటికి నా కళ్ళకి, చెవులకి శ్రీశ్రీపేరు తప్ప మరోపేరు కనబడ్డం కాని, వినవట్టంకాని జరగలేదు రేపు కనబడతామని చెప్పి ఆ రోజు ఆయనదగ్గర శెలవు తీసుకొన్నాం. మరు రోజువెళ్ళి అసలు విషయం ప్రస్తావించాను. 'నాపై వచ్చిన పుస్తకానికి నేను ముందుమాట రాయను ఈ పుస్తకానికి ముందుమాట రాయటానికి ఆంధ్రదేశంలో ఇద్దరే ఉన్నారు. ఒకరు విశ్వనాథ సత్యనారాయణ. మరొకరు పుట్టపర్తి నారాయణాచార్యులుగారు' అని చెప్పారు మేం తిరిగొచ్చాం. ఆ తరువాత విశ్వనాథవారి తరపున జమదగ్ని శర్మగారు 'వారురాయరు' అని చెప్పటం రామమోహనరావుగారు రాసుకొన్న ముందుమాటలోనే ఆ పుస్తకం అచ్చుఅవటం దాని మీద సమీక్షక రకపక జరగటం ఆ తరువాత జరిగిన వ్యవహారాలు.

కాకినాడలో విరంజీవినీ కుమారిగారి. సోమసుందర్‌గారి అధ్వర్యంలో, ఆ. రి. సం. పక్షాన శ్రీశ్రీకి సప్తతిఉత్సవం జరిగింది. ఆ కార్యక్రమాల్లో ప్రధానోత్తరాల పట్టంలో నన్ను అనుసంధాకర్తగా ఉండమన్నారు (ఇది సొంతడబ్బా కాదు) ఉన్నాను. ఆ మధ్య నగ్నముని 'శ్రీశ్రీ యుగం మరణించింది' అని స్టేట్‌మెంట్ ఇచ్చాడు. దానిమీద ఎవరో ప్రశ్న అడిగారు ఆ ప్రశ్నకు ఆయన అట్లా అనటం 'చిత్తి దాందల్యం'అని హాస్యోక్తులతో చెలాకీగా సమాధానం ఇచ్చాడు. దగ్గరదగ్గరగా రెండు గంటలు జరిగిన ఆ కార్యక్రమాన్ని శ్రీశ్రీ నడిపినవిధం చూస్తే ఆయనకు 70 ఎళ్ళు నిండాయని అనుకోటం కష్టం.

ఆయన చివరిసారి రేడియోకార్యక్రమం అదే అనుకుంటాను. 22 మంది కవులతో కవిసమ్మేళనం హనుమంతరాయ గ్రంథాలయంలో రేడియోవాడు ఎర్పాటుచేశాడు. ఆరోజు ఆకాశమంతా మేఘాలతో నిండి వానతుంపర పడుతోంది ప్రేక్షకులలో చాలా భాగం శ్రీశ్రీ కవిత్వం చదవటానికై ఎదురుచూస్తున్నాడు. ఆరోజు శ్రీశ్రీని చివరకు పిట్టాడు. ప్రేక్షకులను వెళ్ళిపోకుండా ఆపటానికి అనుకుంటాను శ్రీశ్రీ బాగా కవిత్వం చదివాడు, కొన్నిలైన్లు నాకు గుర్తున్నవి కోట్ చేస్తాను.

ఆహారం అపుష్టికం
శిశుసంతతి నిష్ఫలకరం
భావి అనారుష్టికరం
సర్వత్రా భ్రష్టనం

కవిత్వం చదవటం అయిపోయాక గోడపట్టుకుని నడుస్తూ బయటకొస్తున్నాడు. చెయ్యిపట్టుకు తీసుకెళ్ళాలని అన్నాను. 'మీ ఇంట్లో హాట్ తిండ్సు లేవా' అన్నాడు. ఇంతలో కోంటి గోపాలకృష్ణయ్యగారు కారులో ఎక్కించుకొని వెళ్ళిపోయారు.

లండన్‌నుంచి తిరిగివచ్చాక 'పాకీక్లల్' తుపాను పురాణం(బ్రహ్మణ్యశర్మగారి దాదాపై శ్రీశ్రీ మీటింగు పెట్టాడు. ఆరోజు అయిన లండన్‌లో తన అనుభవాలు అక్కడి కవులతో ఆయనకు జరిగిన పరిచయాలు. గూటాల కృష్ణమూర్తిగారి అతిథ్యం ఇంకా అనేక విషయాలు ముచ్చటించాడు.

1983 జనవరిలో విజయవాడ వచ్చినపుడు చివరి సారి ఆయనను నేను స్వాతిబలరాంగారింట్లో కలిసాను ఆరోజు వాసుదేవరావుగారు (ఉదయం) నను కలిసి వెళ్ళాం. ఒక అరిగంట ఇంటర్వ్యూ చేసాం. అది ఆంధ్రపత్రికలో వాలుగువారాలు ఆదివారంసంచికల్లో వచ్చింది. జూన్‌లో ఆయన పోయాడు.

ఈ శీర్షికలపు తెలుగుకవి. ఈ యుగం తనదని గర్వంగా చెప్పుకున్నవ్యక్తి. కొంతవరకు వివాదగ్రస్తుడు. ఎప్పుడూ తెలుగువాడు గర్వించతగ్గ కవి. కాని తెలుగువాడికున్నంత అసూయ మరొకడికి లేదేమో!

—టి. యల్. కాంతారావు

లేఖలు

సీట్లకోసం పోట్లాట

అయ్యా, 1983 శాసనసభ ఎన్నికల్లో 1984 లోక్‌సభ ఎన్నికల్లోను కాంగ్రెస్ ఓటమికి కారణం తెలుగుదేశం ప్రభావం ఎంతమాత్రం కాదు కాంగ్రెస్(ఐ)లోని మూడు తగవుల కారణంగానే తెలుగుదేశం గెలవగలిగింది.

అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులకు బుద్ధిరాలేదు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ లభించని పెక్కుమంది నాయకులకు పీకుతో, ప్రాంతం పేరుతో ఏమ సమాజాలతో, అధిష్ఠాన వర్గంతో వివాదాలకు దిగటం కోవసీయం. రద్దయిన శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మదన్ మోహన్ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ రాజశేఖర రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయటం అనటం, ఒక్క కడపజిల్లా అభ్యర్థుల విషయంలోను. పీకలవాడ తూర్పు అభ్యర్థి విషయంలో తప్ప శ్రీ రాజశేఖర రెడ్డి జోక్యం చేసుకోలేదు. టిక్కెట్లు ఇచ్చిన అభ్యర్థులు బలవంతులైనా, బలహీనులైనా అంతా నెగ్గుతారని చెప్పలేం.

మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో సిద్ధిపేటలో తన సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మెజార్టీ సంపాదించలేని మదన్‌మోహన్ తనకు సంబంధంలేని రామాయంపేట ఇవ్వమనడం బాగాలేదు శ్రీ మదన్‌మోహన్ అడిగినట్లని యోజకవర్గాన్ని మారిస్తే అందరూ అదేవిధంగా మార్చమంటారు ఎన్నికల్లో గెలవలేమని అనుకునేవాడు పోటీ చేయకుండా ఉండటమే మంచిది

పి రామస్వామి. మెయిన్‌రోడ్. పి.రామచంద్రపురం.

రాజీనామా

అయ్యా, నేను కాంగ్రెస్ పార్టీ చదరి తెలుగుదేశం పార్టీలో చేరి నాకి పేరుకు పెద పత్రికల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చితిని. గాని ఏ ఒక్క విషయము గూడా ప్రభుత్వము పరిష్కారముచేయలేదు. ఆ ప్రభుత్వము అందలో ఉన్నపరిస్థితిలో నేను నా సహచరులు ఆ ప్రభుత్వమునకు మద్దతు ఇచ్చితిమి. ఈ తెలుగుదేశం పార్టీ అనుసరించుచున్న వైఖరి బందుప్రీతి పక్షపాతరాసిది గత 22 మాసములలో ఈ ప్రభుత్వము ఏ ఒక్క పని కూడాను ఈ జిల్లాలోని దళిత పేద హరిజన గిరిజన ప్రజలకు చేయలేక పోయినది.

ఈ తెలుగుదేశంపార్టీ జిల్లా స్థాయిలోను పట్టణస్థాయిలోను నియోజక వర్గస్థాయిలోను హరిజనులకు, గిరిజనులకు, ఇతర దళిత బహుజనవార్కి ఏ విధమైన ప్రాతినిధ్యం కల్పించలేదు. అంతేకాక ఈ జిల్లాలో ఈ సంస్థలు పెట్టి అభివృద్ధి కార్యక్రమములు చేపట్టలేదు.

ఈ పార్టీ ప్రభుత్వం నన్ను వెట్టిదాకిరి కమిటీలో 1983 డిసెంబరులో నియమించినది కాని ఆ కమిటీ 29.1.85 వరకు సమావేశ పరచలేదు ఇది కేవలం పార్టీ సభ్యులకు అగౌరవం చేయటమే.

ఈ పార్టీ అధినేత జిల్లాలో పర్యటించే సమయంలో ఈ పార్టీ కార్యకర్తలు పోలీసు వారి లాటీ దెబ్బలకు గురిఅగుచున్నారు. అట్టి వారిలోనేను ఒకడిని అందుచే నేను ఈ పార్టీ సభ్యత్వమునకు ఈపార్టీలో ప్రాథమిక క్రియాశీలక సభ్యత్వమునకు రాజీనామా చేయుచూ యిందుమూలముగా నా రాజీనామా పత్రము సంపించుచున్నాను

కె మాకయ్య. అధ్యక్షుడు శ్రీకాకుళం జిల్లా గీత హరిజన గిరిజన పేదల సంఘం శ్రీకాకుళం.

రోడ్లు

అయ్యా! మన ఆంధ్రప్రదేశ్‌లో అనేకమైన రహదారి రోడ్లు వున్నవి. ఆ రోడ్లు మీద అనేకమైన వాహనాలు వెళ్లుచున్నవి. మన ప్రభుత్వం రోడ్లు వేయించుటకు కొంత మంది కంట్రాక్టర్లను నియమించినది. డబ్బు ఇచ్చుచున్నాడుగాని ఎంత వరకు రోడ్లు వేయించుచున్నాడు తనిఖీ చేయుట లేదు.

టి. సాయిబాబు, విజన. 533577.

నాగార్జున ఫెర్టిలైజర్స్‌లో 88లోగా ఉత్పత్తిప్రారంభం

కాకినాడ, ఫిబ్రవరి 14: నాగార్జున ఫెర్టిలయిజర్స్ మొదటి విభాగపు ఉత్పత్తి 1987 డిసెంబరులో ప్రారంభం కాగలదని నాగార్జున హోల్డింగ్స్ చెయిర్మన్ శ్రీ కె. వి. కె రాజు మొన్న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలియచేశారు.

రు. 550 కోట్ల వ్యయంతో కూడిన ఈ బ్రహ్మాండమైన ప్రాజెక్టు ప్రారంభంలో రోజుకు 1500 మెట్రిక్ టన్నుల యూరియా, 900 మెట్రిక్ టన్నుల అమోనియా, ఉత్పత్తి చేయాలదు. ఈ ప్రాజెక్టు వలన 900 మంది నిర్వాసితులకి ప్రత్యక్షంగా ఉపాధి చేకూరటంతోపాటు మరో వాలుగు అయిదు రెట్ల మందికి పరోక్షంగా ఉపాధి సౌకర్యం చేకూరుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శక సూత్రాల ననుసరించి స్థానికులకు ఉపాధి సౌకర్యం కల్పించబడుతుంది. ఈ పరిసర ప్రాంతాలలోని సంఘ సంక్షేమం పెంపొందించటం తన సంస్థ ధ్యేయంగా వుంటుందని శ్రీ రాజు చెప్పాడు. సమాజ సేవకి, తమ గ్రూప్‌లోని కంపెనీలలో ఒకదానికి మంచి అవకాశం ఇచ్చినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు శ్రీ రాజు అభినందనలు తెలియజేశారు.

కర్మాగారాన్ని నాష్టా ఆధారితంగా గానీ గ్యాస్ ఆధారితంగా వాయువు ఆధారితంగా గానీ నడిపటానికి వీలుగా రూపకల్పన జరిగింది.

తూర్పుగోదావరి జిల్లాలోనాగాయలంక వద్ద వాయువు లభించగలదని భావిస్తున్న దృష్ట్యా ఆ రీతిగా రూపకల్పన జరిగిందని అయిన వివరించారు.

ప్రతిరోజూ, ఎడుపుల లోడింగ్ అన్‌లోడింగ్ పనులకు 450 ట్రక్కులు తిరుగుతూ వుంటాయని సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ కె. ఎస్. రాఘవన్ తెలియచేశారు దు 650.

విజయవాడలో రంగా గెలుపొందకుండా తె. దే. ప్రభుత్వ యత్నం

బందరుమిల్లి, ఫిబ్రవరి 14: రాధా మిత్రమండలి నాయకుడు విజయవాడ నిటీ కాంగ్రెసు [ఐ] కన్వీనరు శ్రీ వంగవీటి మోహన రంగారావు శాసనసభ ఎన్నికలలో గెలుపొందకుండా తె.దే. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా కాంగ్రెసు [ఐ] ముఖ్య కార్యకర్తలను తీరంగా అనుచరులను, పోలీసులు తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసినట్లవారక రాధా మిత్రమండలి సభ్యులు ఆరోపించారు.

తమిణమే విజయవాడలో అరెస్టు చేసిన కార్యకర్తలను వీడుదల చేయించవలసినదని, అక్రమ కేసులలో ఇరికిస్తున్న పోలీసుల చర్యలకు బాధ్యత వహిస్తూ ప్రజలకు సంతాయిసి చెప్పవలసినదని శ్రీయుతులు యిల్లూరి లీలాకృష్ణ, పంచకర్ల శ్రీనివాస్, పత్తిరాము, పాపాని సాంబశివరావు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు

[క]

కలచేడు గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

నెల్లూరు ఫిబ్రవరి 14: కలిచేడులో ఒక వ్యక్తి మృతదేహంకనుగొనబడినట్లు పోలీసులు ఇక్కడి తెలియజేశారు. ఆమృతదేహం మీద గుడ్డలేవీ లేవు, ఇప్పటవరకు అతను ఎవరైనదీ గుర్తించబడలేదు సైదాపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముదివర్తిలో ఒకవ్యక్తికి కత్తిపోట్లు

ముదివర్తి గ్రామంలో తొట్టంబేడుమణయ్య అనే ఒక అడుంధలీయుడ్ని గుర్తు తెలియని వ్యక్తి కత్తితో పొడిచినట్లు పోలీసులు తెలియజేశారు. గాయపడిన రమణయ్యను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పిడవలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధైర్యసు కత్తితో పొడిచిన ప్రబుద్ధుడు

కావలి పోలీసు పరిధిలో టి. బుజ్జమ్మ అనే ఆమెను తర్క కత్తితో పొడవగా తీవ్ర గాయాలతో ఆమెను ఆసుపత్రిలో చేర్చినట్లు పోలీసులు తెలియజేశారు. వీరిద్దరి మధ్య తలెత్తిన అభిప్రాయభేదాలే దీనికి దారి తీసాయని తెలిసింది. అరెస్టు లేవీ జరగలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత యువతి హత్య

గుర్తుతెలియని వ్యక్తి ఒకడు వివాహిత హరిజన యువతిని ఈ 7వ తేదీన ఇనమడుగు గ్రామంలోని పొలాల్లో గొంతునులిమి చంపిన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది, కొవ్వూరు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ప్రసాదరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నవార్తా పత్రికల సంపాదకుల సమావేశం

నెల్లూరు జిల్లాలోని చిన్న వార్తా పత్రికల సంపాదకులు, ప్రచురణకర్తలు ఈ 19న ఇక్కడి సమావేశమైనారు. ఆరోజిక్కా తంగావున్న లేదు సమస్యల పరిష్కారం కోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోనేందుకు సుందరం రావలసిందిగా వార్తా పత్రికలకు పిలుపునిచ్చారు. [వి]



విశాఖజిల్లా అనకాపల్లిలో పారిశుధ్యపని వారు చిడ్డల వసతి గృహమునకు చెందిన విద్యార్థులకు యిటీవల అనకాపల్లి సహాయ సాంఘిక సంక్షేమాధికారి శ్రీ కుమార దర్మారావు బట్టలు, బ్రంకు పెట్టెలు పంపిణీ చేసిన చిత్రం. ఈ చిత్రంలో వార్డెన్లు శ్రీయుతులు కె. మూరిబాబు, ప్రకాశరావు, ఆర్. సూర్యనారాయణగార్లను చూడవచ్చును.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

99వ సర్గ

అథ మంత్రానభిజపన్ రౌద్రమస్త్రముదీరయన్
శరాన్ మాయ స్వమాదాయ రామః క్రోధ సమన్వితః 36
ముమోచాథ మహాతేజా శ్చాపమాయమ్య వీర్యవాన్
తాన్ శరాన్ రాక్షసేంద్రాయ విసస్జ్జ స రాఘవః 37

రావణ ప్రయుక్తమైన శంపుష్ప మాలికను నిర్బాధంగా శరమున దరించి రాముడు క్రోధోద్రిక్తుడై తన కోదండాన్ని సవరించి అల్లెత్రాటిని సారించి రౌద్రాస్త్ర ప్రయోగ మంత్రం జపిస్తూ బాణాలు వింట సంధించి సహజ లేజస్సుతో దగదగ లాడుతూ ప్రయోగించాడు రావణుని మీద.

తే మహాతేజసం సంరాశే కవచే పతితాశ్శరాః;
అభేద్యే రాక్షసేంద్రస్య నవ్యథాం జనయం స్తదా 38

ఆ బాణాలు క్రొక్కొడు మబ్బులాగా నిశ్చలంగా ఉన్న రావణుని కవచంమీద పడ్డాయి. ఆ కవచం అభేద్యం అందువల్ల రావణున కాబాణాలు దాడ కలిగించలేక పోయాయి

పునరేవాథ తం రామో రావణం రాక్షసాధిపం
ఉలాడే పరమాస్త్రేణ సర్వాస్త్ర కుశలో ఽనఘః 39

మళ్లీ రాముడు తన అస్త్రవిద్యా కౌశల్యం ప్రదర్శిస్తూ ఒక ఉత్తమాస్త్రముతో రావణుని నొసలుమీద బ్రద్దలయేటట్లు కొట్టాడు.

తేన బత్వా బాణ రూపాస్త్ర పంథభీర్ణ ఇవోరగః
శ్వసతో విపిశుర్భూమిం రావణ ప్రతికూలితః 40

రాముడు ప్రయోగించిన ఉత్తమాస్త్రమునుంచి విషం గ్రక్కుతూన్న పాములాగా కొన్ని బాణాలు పుట్టి రావణుణ్ణి తాకాయి. అతని దాడాలచే మరరి అలాగే నేలలో కలిసి పోయాయి

(రామబాణాలకు ప్రతిగా రావణుడు బాణప్రయోగం చేశాడనీ అతడు కూడా సర్వాస్త్ర కుశలుడనని చెప్పవచ్చు)

సహత్వా రామవన్యాస్త్రం రావణః క్రోధమూర్ఛితః
ఆదదే సుమహాఘోరం అన్యదస్త్రం సమాదదే 41

రామాస్త్రాన్ని తన అస్త్రముచే పడగొట్టి కోపోద్రిక్తుడై రావణుడు ఘోరమైన అస్త్రం ఒకటి తీశాడు, దాని పేరు 'అసురం'-

(సశేషం)

దినఫలం

15-2-1985 శుక్రవారం శకః సం:1906 - మాఘం - 26

* మేషం: తీసిన వ్యవహారాలలో, వ్యాపార విషయంగా సతమత మవుతాడు. కుటుంబానంద ముంటుంది, బిడ్డలనుగూర్చి దాగ కృషి చేయవలసిన సమయం.
* వృషభం: బంధు, మిత్ర, పరిచితుల సహాయం లభ్యం కాగలదు. ఆరోగ్యరీత్యా బాగా అభివృద్ధి కనిపిస్తుంది. వృత్తియందుకూడా ప్రగతి కనిపిస్తుంది. విరోధులబెడద క్రమంగా తగ్గిపోగలదని గ్రహించనున్నాడు.
* మిథునం: మాటకు విలువ పెరుగుతుంది. ఆదాయమందు అభివృద్ధి లభ్యంకాగలదు, రాజకీయ రంగాన ప్రవేశించుటకు వెనుకు ముందులాడ నవసరంలేదు.
* కర్కాటకం: వృత్తి రీత్యా అభివృద్ధి చెప్పదగిన సమయం. ఎంత కృషిచేస్తే, అంతటి మేలున్నదని గ్రహింప గలుగుతాడు. దాయాదులవాద క్రమంగా తగ్గిపోతుంది.
* సింహం: "కృషితోనాస్తి దుర్భిక్షం" అన్నారుగా; అందుచేత బాగా క్రమపడితే మంచి మేలుంటుంది- ఎన్ని ఇబ్బందులు సంభవించినా పట్టినపట్టు వదలకండి.
* కన్య: దైవకార్యాలందు అనుకూలత చెప్పదగిన అంశం. బాగా శ్రమచేయదగిన దినం. అప్పులుంటే వసూలు కావటానికి అనుకూలం.
* తుల: స్థితి క్రమంగా పెంపునందగలదు. సాధు సజ్జన సర్గోష్ఠికి అవకాశమున్నది. ఏది మంచిదో, ఏది కాదో. గ్రహించి మసలుకోదగిన సమయం.
* వృశ్చికం: నాలు రంగాలలో పదవకాశాలు లభ్యం కాగలవు. వృత్తియందు ప్రగతి ఎర్పడుతుంది. ఒకానొక కుటుంబ విషయంలో బహు జాగ్రత్త గా సంచరింపతగినదినం.
* ధనుస్సు: ప్రయాణించవలసిన అగత్యం ఏర్పడుతుంది. విలువగల వస్తువులు నేకరించుకో గలుగుతాడు. అవసరాలకు ప్రవర్తించ సమకూరటం దిన విశేషము.
* మకరం: ఎంతోకాలంగా ఎదురుచూసే వ్యవహారాలందు అనుకూలత ఏర్పడుతుంది. సగమువరకు ముందుకు వచ్చి ఆగిపోయిన వ్యవహారమందు ప్రగతి కనిపిస్తుంది. శుభదాయమున్నది.
* కుంభం: సాటివారితోనో, పరిచితులతోనో మాటపట్టింపులు రావచ్చు. సంకల్పించిన నిర్మాణ కార్యక్రమం వాయిదా పడవచ్చు. ధనలాభం కనిపిస్తుందికూడ.
* మీనం: అత్యవసరమైతేనే తప్ప ప్రయాణించరాదు. దినం పెద్దగా అనుకూలం కాదు. మాటపట్టింపునకు కూడా అవకాశమున్నది. జాగ్రత్త.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సీతాసుబ్రహ్మణ్యశ్రావ్యగానం

భద్రాచలం, ఫిబ్రవరి 14: పాల్వంచలోని, కె.టి.పి.ఎస్. శ్రీ త్యాగరాజ గాన కళా సమితి ఆధ్వర్యంలో సుప్రసిద్ధగాయని శ్రీమతి సీతాసుబ్రహ్మణ్యం (మద్రాసు) గాననభ జరిగింది.

శ్రీమతి సీతా సుబ్రహ్మణ్యం, స్వామి నాథ పాహిమాం, రామనామము, మరి వేరే దిక్కెవరు సీతమ్మను చేయుదే, చింతాకు పతకము, మొదలగు కీర

చలపతి-గణపతి — కళాధర

మానసిక ఉల్లాసానికి తేనీరు

ప్రసంగ వ్యాప్తంగా తేనీటిని సేవించే వారు కోట్ల సంఖ్యలో ఉంటారు. దేశ కాల పరిస్థితులని బట్టి తేనీరు తయారీలో వ్యత్యాసాలు వుండవచ్చు కాని, అది అందించే ఉల్లాసంలో కాని, చైతన్యంలో కాని పెద్దగా తేడా ఉండదు, టీ తాగటం వల్ల ఆకలి కాదని, నిద్రరాదని, ఆరోగ్యం చెడుతుందని ఎక్కువ మంది చెప్పేమాటలో వాస్తవం లేదని తేయాకు నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఏదైనా అమితంగా సేవిస్తే ప్రమాదకరంగానే పరిణమిస్తుంది కదా!

అతి తక్కువ ధరకే లభ్యమయ్యే ఈ తేనీరు ఉన్నవారికి లేనివారికి అందరికీ నేదబీర్చి ఎంతో సేవ చేస్తోంది. ఎంత అలసిపోన్నప్పటికీ కప్పు టీ తాగితే ఏదో నూతన శక్తి పుంజుకొన్నట్లు భావించే ఉల్లాసం కలుగడం ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు కాదు, దానికి కారణమేమిటా అన్న ఆలోచన కూడా రేకెత్తిస్తుంది.

"ఉపాసి" సయింటిఫిక్ డిపార్ట్‌మెంట్, కూనూర్‌కి చెందిన నివుణులు తేయాకుపై పరిశోధించి ఆసక్తికరమైన అంశాలని ఎన్నింటినో వెల్లడించారు. తేయాకులో పిటి శాతం 77 కాగా మిగిలిన 23 శాతం సేంద్రియ పదార్థమని తెలిసింది. ఈ సేంద్రియ పదార్థంలో సగం వరకు నీటిలో కరిగే రసాయనికాలని, మిగతా సగం నీటిలో కరుగని రసాయనికాలని గుర్తించవచ్చని పరిశీలనలో తేలుతోంది. (పట్టికలని చూస్తే వివరాలు అవగాహనకి రాగలవు)

తేనీటిలో కెఫీన్, టానిన్‌లు ఉంటాయని. అవి మనిషికి చెడుపు చేస్తాయని అనుకొనడం జరుగుతోంది. అయినప్పటికి నీటి శాతం చాల తక్కువే కాబట్టి అత్యధికంగా మోతాదును మించి టీని సేవిస్తే తప్ప, నీటివల్ల రాగల నష్టం ఏమాత్రం ఉండదని కూడా తెలుస్తోంది. తేనీటికి విటమిన్‌లని కలిపి పోషక ద్రవపదార్థంగా రూపొందించాలని కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

తేయాకులో అంతర్లీనమై ఏదో ఒక రూపంలో పాస్ఫేట్‌లు, క్లోరైడ్‌లు, సల్ఫేట్‌లు, పొటాషియమ్, కాల్షియమ్, మెగ్నీషియమ్ అల్యూమినియమ్ మాంగనీస్, జింక్ నికిల్, రాగి, ఇనుప లవణాలు ఉంటాయని కూడా పరిశోధకులు చెబుతున్నారు. ఈ లవణాల సంఘటన శాతం తేయాకు పెరిగే పరిసరాలని అనుసరించి మారుతూ ఉండవచ్చు ఈ లవణాలు జీవక్రియా చైతన్య కారకాలని వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. కాబట్టి తేనీరు వల్ల ఆరోగ్యం పెడగుతుందేప్పటికిగజారే ప్రసక్తిలేదని స్పష్టంగా తెలుస్తుంది. ప్రకృతి పరంగా లభ్యమయే తేయాకును పొడిచేసి, థయోమిన్, రిబోఫ్లేవిన్, ఫోలిక్ అమ్లము, పాంటోథెనిక్ అమ్లము, నికోటినిక్ అమ్లము వంటి బి-విటమిన్ సంక్లిష్టాన్ని కృతకంగా చేర్చి విలువైన పోషక పదార్థంగా అందించే ప్రయత్నాలపట్ల నేడు ఎక్కువ శ్రద్ధని చూపుతున్నారు.

విలువైన ఆరోగ్యకరమైన పానీయంగా తేనీరు ముందు ముందు మరింతగా ప్రాచుర్యాన్ని పొందనుంది.

తేయాకులో ఉండే రసాయనికాల వివరాలు

పదార్థం పేరు	సగటు సంఘటన శాతం
నీరు	77
నీటిలో కరిగే సేంద్రియ పదార్థాలు	11.5
నీటిలో కరుగని సేంద్రియ పదార్థాలు	11.5

నీటిలో కరుగని సేంద్రియపదార్థాల వివరాలు

పదార్థం పేరు	సగటు సంఘటన శాతం
నార లేదా పీచు	60
సెల్యులోజ్	36
స్టార్చ్	5
ప్రోటీన్	10

నీటిలో కరిగే సేంద్రియపదార్థాల వివరాలు

పదార్థం పేరు	సగటు సంఘటన శాతం
పాలీఫినాల్‌లు	
(30 వరకు వుంటాయి)	45
అమైనో అమ్లాలు	
(22 వరకు ఉంటాయి)	25
చక్కెరలు	
(12 వరకు ఉంటాయి)	20
సేంద్రియ అమ్లాలు	
(6 వరకు ఉంటాయి)	10

– డా. గుమ్మనూరు రమేష్‌బాబు.

ఉప్పలపాడువద్ద లారీ ప్రమాదం ఒక వ్యక్తి మృతి

నెల్లూరు, ఫిబ్రవరి 14 : బుచ్చిరెడ్డిపాలెం సమీపంలోని ఉప్పలపాడు వద్ద 10వ తేదీన ఒక లారీ కాల్వలో పడిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించినట్లు కొంత మందికి గాయాలయినట్లు పోలీసులు తెలియజేశారు. కనిగిరి నుంచి నెల్లూరుకు బంగారుదుంపలను తీసుకొని వెళ్తున్న ఈ లారీలో కొంత మంది ప్రయాణికులను ఎక్కించుకున్నట్లు తెలుస్తున్నది. లారీ డ్రైవరు పరారీలో వున్నాడు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

చేజెర్ల దేవాలయంలో పంచలోహ విగ్రహాలు అపహరణ

చేజెర్లలోని ఒక దేవాలయం నుంచి ఈ 8వ తేదీ రాత్రి కొంతమంది గుర్తు తెలియని దుండగులు శ్రీ నీలకంఠేశ్వర స్వామి శ్రీ కామాక్షీదేవి పంచలోహ విగ్రహాలను అపహరించుకు పోయినట్లు పోలీసులు తెలియజేశారు. [వి]

ఓటర్లకు ఆకర్షణ : సంతలో సబ్సిడీ వస్త్రాల విక్రయం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

ఏలూరు ఫిబ్రవరి 14 : రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో జరిగే సంతలలో సబ్సిడీ వస్త్రాలను రేవనుకార్డులు గలవారికి విక్రయించడానికి సబ్సిడీ వస్త్రాల సంచార విక్రయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఈ పథకం వెంటనే అమలు జరిపేందుకు రాష్ట్రప్రభుత్వం ఇక్కడ జిల్లా అధికార్లకు ఆదేశాలు జారీ చేయడంతో, జిల్లాలోసంతలు ఏ ఊరులో ఏ రోజు జరిగేదీ వివరాలను రూపొందిస్తున్నారు.

ఈ పథకం వివరాలను సుమారు పది రోజుల క్రితం ఏలూరు వచ్చిన పౌర సరఫరాల డైరెక్టరు ఇక్కడ అధికార్లకు వివరించారని చెప్పబడుతున్నది. ఆ తర్వాత ఈ పథకం గురించిన వివరాలలో అదే కాలు రావడం జరిగింది.

రేవనుకార్డులు గల మారుమూల గ్రామాలలో నివసించే గ్రామీణులు ఈ జనతా వస్త్రాలను సులభంగా కొనుగోలు చేయడానికి, సమీప గ్రామాలలో జరిగే వారపు సంతలలో సంచార మోటారు వాహనాలపై ఈ అమ్మకాలు జరపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో అర్హులైన సంతి తక్కువ ఆదాయపు కార్డులు గలవారు వుండగా, ఈమార్చిలోగా కనీసం మూడు లక్షల మందికైనా ఈ జనతా వస్త్రాలు అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది.

గత డిసెంబరు నెలలో 43వేల ధోవతులు, 33వేల చీరలు ఈజిల్లాలో పట్టణ వాసులకు విక్రయించడం జరిగింది.

ఇప్పుడు మళ్ళీ ఈనెలలో మరో 38 వేల వంచెలు, 15 వేల చీరలు జిల్లాలో 38 ఆప్కో డిపోలద్వారా గ్రామీణులకు విక్రయించడానికి సిద్ధంగా వున్నవి.

రాష్ట్ర ప్రభుత్వం సూచనంగా తలపెట్టిన సంచార విక్రయ పథకంద్వారా ఈ జనతా వస్త్రాలను మారుమూల గ్రామస్తులకు సైతం వెంటనే అందించేందుకు జిల్లా పౌరసరఫరా అధికార యంత్రాంగం నిమగ్నమై వున్నది.

కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఈ సబ్సిడీ వస్త్రాల పథకాన్ని రాష్ట్రప్రభుత్వం తమదిగా స్వంతం చేసుకొని ఓటర్లను ఆకర్షించడానికి ఎన్నికలముందు అమలు పర్చడంవల్ల ఇందిరా కాంగ్రెస్ నాయకులు లబ్ధిపొందుతున్నారు.

చిత్రసమీక్ష

"ప్యార్ ఝుక్తాహైన్"

ప్రైమ్ ఫోటో గ్రాఫర్ అజయభన్నా ఆత్మాభిమానం-ఆత్మవిశ్వాసం- వ్యక్తిపట్ల ఎనలేని గౌరవం కల వ్యక్తి- అసాధారణ విషయాల ఫొటోలుతీయడంలో సిద్ధహస్తుడు. చొరవ-సాహసంతో ముందుకు సాగుతున్నాడు-

ఆర్య శ్రీమంతుల అల్లారుముద్దు బిడ్డగా పెరుగుతూ యౌవ్వనంలో ఆధునిక నాగరికత అలవాటులతో ఉన్న ప్రీతిని దుర్మార్గుల దారి నుండి. మృత్యు ముఖం నుండి అజయ్ రక్షిస్తాడు. ఈ పరిచయంతో ప్రేమించి ఒకరికొకరు దగ్గరవుతారు. సామాన్య స్థితిలో ఉన్న అజయ్‌ను ప్రీతి వివాహం చేసుకోవడానికి ఆస్తి అంతస్థులు హోదా ఎదురయినా వాటిని లెక్కించకుండా తన్న తండ్రి మాటను ఖాతరు చేయకుండా అజయ్‌ను వివాహం చేసుకుంది. తల్లిదండ్రులకు దూరంగా ఉంటోంది ప్రీతి.

ఉల్లాసంగా ఉత్సాహంగా హిమాలయ మంచు ప్రాంతాలలో కొద్దిరోజులు గడిపారు ఆ నూతన దంపతులు.

అభిమానధనుడు భర్త- పట్టుదలకు హోదాకు ప్రతిరూపం తండ్రి- వీరిద్దరిని దగ్గరకు తీసుకురావడానికి ప్రీతి చేసిన ప్రయత్నాలు ఫలించవు- దంపతుల మధ్య అభిప్రాయాలలో అగాధాలలో కొద్ది తేడా చిగురించడం మొదలవుతుంది.

ప్రీతి తలిదండ్రులతో ఉండడానికి నిర్ణయించుకుంటుంది. అజయ్ తన కోసం వస్తాడన్నది ఆమె నమ్మకం-అందునా గర్భిణి- కాని అజయ్‌కు మాడగా అతను ఇచ్చిన చిఠాకుల పత్రాన్ని అందచేస్తాడు తండ్రి.

ఈ పరిస్థితులలో ప్రీతి జీవితంలో ఎలా రాణి పడ్తుంది-అజయ్ ఎలా ముందుకు సాగుతాడు-అస్తులు-అంతస్తులు అడ్డంవస్తే ఈ ప్రేమ వివాహాలు-దాంపత్యాలు ఎలా ముందుకు సాగుతాయన్న సమస్యకు వి. ఎం. వి. ప్రొడక్షన్ వారు సమర్పించు "ప్యార్ ఝుక్తాహై సహిన్"లో సమాధానం దొరుకుతుంది.

కె. సి. బొకాడియా నిర్మించిన ఈ సామాజిక చిత్రానికి విజయ్ సదన దర్శకత్వం వహించగా లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత సారథ్యం వహించారు.

మిథున్ చక్రవర్తి-పద్మిని కొల్హాపూరి. బంధూ. వికి మొదలయినవారు నటించిన ఈ చిత్రాన్ని రతన్ పిక్చర్స్ ద్వారా విడుదల చేశారు.

– "లక్ష్మరాజు"

గ్రామాధికార్లగోడు వినండి!

కందుకూరు ఫిబ్రవరి 14 : ఇటీవల మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ప్రదార కార్యక్రమంలో భూస్వామ్య వ్యవస్థను గ్రామాధికారుల వ్యవస్థను కూకటి వ్రేళ్ళతో పెకలించి ప్రజలకు ఎంతోమేలు చేశానని ప్రకటించడం జరిగిందని. ఇంగితజ్ఞానం ఉన్న ప్రతి జీవి ఈ నాయకుల వాగ్దానాలను ప్రకటనలను అర్థం చేసుకొనగలరని ఇవి కేవలం ఎన్నికల దృష్టంతులో భాగంగా వి వా దా లు మాత్రమేనని కొండవీటి గ్రామాధికారుల సంఘ కార్యదర్శి శ్రీ కె. కోటిలింగం విమర్శించారు.

ఎన్నికల సమయం అనన్నయయితే నెత్తిన ఎవరిని ఎక్కించుకొనాలి అని ఆలోచించడం పరిపాటి అయిపోయిందంటూ ఎన్నికలు వచ్చేసరికి చేతులు జోడించి హరిజన, గిరిజన వెనుకబడిన తరగతుల సమస్యరణ గురించి వల్లించి మభ్యపెట్టేందుకు కృషి తీవ్రంగా చేస్తారు. ఓటర్లలో అధిక శాతం ఓట్లు వారివే ఉండడం ద్వారా వారిని ఆకర్షించే కార్యక్రమంలో విమర్శలు ఎన్నడూ ఇవ్వని గౌరవం ఇస్తారు. ఓట్లు సంపాదించుకొని విజయం పొందిన అనంతరం వారిని విస్మరించడం జరుగుతుందని ఆయన విమర్శించారు.

హరిజన, గిరిజన బలహీన వర్గాల 1976లో గ్రామాధికారుల వ్యవస్థలో చేరిపోయారు అయితే దానిలో వారు స్థిరపడేలోపుగా శ్రీ రామారావు గ్రామాధికారుల వ్యవస్థనే రద్దుచేశారు. ఈ రద్దయిన కాలం నుండి ఏ ఆధారం లేకుండా గ్రామాధికారులు తిండికి లేక భార్యా పిల్లలను పోషించలేక దుర్భర దారిద్ర్యానికిలోనై పోతున్నారని శ్రీ కోటిలింగంవివరించారు.

తెలుగుదేశం ప్రభుత్వం రద్దయినప్పుడు దానికి దేశంలోని ప్రతిపక్ష నాయకులు అంతా ఢిల్లీ నుండి కర్నాటకలోని నందిహిల్స్‌దాకా ప్రదాక్షిణ్యమాలు విరజిమ్మారేగాని నిరుపేదలయిన గ్రామాధికారుల నోటివద్ద కూడు తీశారే వారి భార్య బిడ్డలకు గుక్కెడు గంజయినా పోయడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తూ నేడు మరలా సీట్ల పర్యవాటు చేసుకొని కాంగ్రెస్ కి ప్రత్యామ్నాయం అని మరలా ప్రజల ముందుకు వస్తున్నారు. అని ఆయన విమర్శించారు.

హరిజన గిరిజన వర్గాలు తెలుగుదేశం ప్రభుత్వం కావాలని వాంఛించాయని ఎవో మేలు జరుగుతుందని ఆశించాయని గ్రామాధికారులుగా పనిచేస్తున్న వారిని ఎల్ డి సి లుగా చేర్చుకొని ఉద్ధరిస్తారేమోనని కలలు కంటూ ఆకాశానికి నిచ్చెనలు వేశామనికాని తీరా చూస్తే వృద్ధికంటే రద్దులే ఎక్కువ కావడం వల్ల వాటిలో ఈ గ్రామాధికారుల వ్యవస్థను కూడా రద్దు చేయడంతో అర్థాకలితో కాలం గడుపుకోవలసి వస్తోందని మా ఖేద ఎవరికి అర్థం కాగలదని శ్రీ కోటిలింగం ఆవేదన వ్యక్తంచేశారు.

ఇకనైనా మానవత్వంతో ఆలోచించి గ్రామాధికారుల వ్యవస్థను కూకటి వ్రేళ్ళతో సమూలంగా పెకలించి వేశానని ఉపన్యాసాలు దంచకుండా వీరికి పట్టెడన్నం పెట్టే విధంగా వీరిని విలేజ్ అసిస్టెంట్లుగా నియమించేందుకు చర్య తీసుకోవాలని శ్రీ రామారావును శ్రీ కోటిలింగం కోరారు. [క]

మైనరు బాలిక మానభంగం

మొగల్తూరు, ఫిబ్రవరి 14 : నర్సాపురం తాలూకా కాళీపట్నం పడమర గ్రామంలో ఒక 13 ఏండ్ల అమ్మాయి రాత్రి గం. 8.00 లకు నడుచుకొనే నిమిత్తం వెడుతుండగా ఇద్దరు వ్యక్తులు దగ్గరలోని తోపులోనికి ఎత్తుకొనిపోయి దారుణంగా నోట్లో గుడ్డలు కుక్కి మానభంగం చేసినట్లు తెలిసింది, ఆ బాలిక తన తల్లిదండ్రులకు చెప్పగా వారు గ్రామ సర్పంచ్ బొక్కా మహాలక్ష్మిరావుకి తెలియజేయగా మొగల్తూరు పోలీసుస్టేషనుకు రిపోర్టు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది. ముద్దాయి పరారీ అయాడు.

ఎర్రవరంలో బలహీనవర్గాలకు సహాయం

కాకినాడ, ఫిబ్రవరి 14: ఎర్రవరంలో 36మంది బలహీన వర్గాలవారికి, రు 1లక్ష 40వేల విలువైన సైకిళ్ళు, పారిపనులువుల కుట్టు యంత్రాలు మున్నగు వాటిని. [బి, ఆర్. డి. ఏ] క్రింద పంపిణీచేయబడినవి. వీరికి స్టేటుబ్యాంక్ ఆఫ్ హైదరాబాదుశాఖ యీ సౌకర్యానికి ఆర్థిక సహాయం అందజేసింది.

ఋణాలను అయా వాయిదాల తేదీలలో సక్రమంగా చెల్లించాలని. వారికి అధ్యక్షత వహించిన పెద్దాపురం పంచాయితీసమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ అప్పారావు విజ్ఞప్తి చేశారు. పెద్దాపురం సమితి అధ్యక్షులు శ్రీ రామకృష్ణమూర్తి. ఋణాలు పంపిణీ చేశారు.

బ్యాంకి మేనేజరు వి. అమ్మాజీరావు స్వాగతం పలికారు. [క]

నరసాపురం నియోజక వర్గంలో త్రిముఖ పోటీ

నరసాపురం, ఫిబ్రవరి 14 : శ్రీ తమ్ము బాలకృష్ణ (డెమొక్రటిక్ తెలుగుదేశం పార్టీ) శ్రీ బోనం వెంకట నరసింహారావు ఎం.సి.పి.ఐ. కాంగ్రెసు (ఐ) దమ్ములతమ నామినేషన్లను ఉపసంహరించుకొన్నారు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ వి.హెచ్. హరిరామజోగయ్య. కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ ఎం. సూర్యనారాయణ. డెమొక్రటిక్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ కె. ఎ. నారాయణరాజుల మధ్య త్రిముఖ పోటీ వున్నది. (క)

జీవితంలో కలుపుమొక్కలు

– పేలంరాజు లక్ష్మీప్రసాద్

కొందరు తాము తలపెట్టిందేదీ కలిసి రాలేదని జీవితం పొడుగునా వాపోతుంటారు. తాము మొదలెట్టిన పనులు తమ తంతు మించినవేమో, అందుచేత అవి కలిసి రాలేదేమోనని అనుమానం వారికెప్పుడూ కలిగి వుండదు. తప్పుతమదెప్పుడూ కాదు అని విస్పంకోదంగా విశ్వసిస్తుంటారు. పరిస్థితులు, మనుష్యులు తమని ఏ విధంగా ముంచినవనేవిధయం ఏకరువు పెడ్తుంటారు.

ఎదో ఒక వ్యాపారంలో బాగా ధన మార్జించే అవకాశమున్నదనో తలారిపంట వేసిన వారు ఆ పంటకి మంచిధర పలికినందువలన గోప్య లాభ మార్జించారనో వారువీరు చెప్పగా వింటారు. అలోచించి అలోచించి తనకున్న కాస్త డబ్బూ ఆ వ్యాపారంలోనో ఆ పంటమీదనో పెట్టబడి పెడతాడు. ఆ పాటికల్లా ఆ రంగంలో ఎక్కువమంది పోగయినందువలన అక్కడ లాభం శూన్యంఅవవడమేకాక నష్టాలువచ్చే పరిస్థితి ఉదయించి వుంటుంది. అత్యాశకు పోయి అదను తప్పిన సమయంలో తన డబ్బును ఆ రంగంలో పెట్టడం తన పొరపాటుగా అనుకోడు, లోకం అనవి ముంచిం దంటాడు. అదృష్ట దేవత తనని కరుణించ లేదంటాడు. తనకన్నా తక్కువ చదువుకున్నవాడు, తక్కువ సంస్కారవంతుడు ఎంతగానో బాగుపడుతుండగా తానుమాత్రం ఇల్లా అయిపోవడానికి తన దురదృష్టమే కారణ మంటాడు.

అవతలివారి విద్యా సంస్కారాల లోపం వారి ధనార్జనకు ఏ విధంగా ఆటంకమో మన కర్థంకాదు. ఇతడు తన దురదృష్టం గురించి అంతులేకుండా చెప్పుకుపోతూనే వుంటాడు.

గ్రహాలు; రాశులు

ఇహ ఇల్లూ కాదని జాతకం చూపిస్తాడు. ఆ చూచిన పెద్దమనిషి ఏదో ఫలానప్పుడు కలినివస్తుందని అంటే ఆ మాటను విశ్వసించి తిరుగుతుంటాడు. సరిగ్గా ఆ సమయానికి ఏమీ కలిసిరాకపోతే ఆ పెద్దమనిషిని పోయి పీక్కుతింటాడు. ఎందుకు కలిసిరాలేదో చెప్పమంటాడు. అవతలి పెద్దమనిషి తప్పు మరింత పెద్దదిచేసి ఆ జాతకాన్ని మళ్ళీ జాగ్రత్తగా పరిశీలించి, సుదీర్ఘంగాలెక్కలువేసి ఏదోగుణించి మధ్య మధ్యలో "అ. పట్టేకాను"అన్నట్లుగా ముఖ కవళికలు మాడుస్తూ చివరకు అంతా తేడా తెల్లమైనట్లు మోహంపెట్టి "భలాని గ్రహప్రభావం తొలగంగానే అన్నీచక్కబడుతై" అని వివరిస్తాడు. ఈ నిర్భాగ్యుడికి ఈ కాగితం మీద అంకెలు, ఈ ప్రేక్షలెక్కింపడాలు, ఈ ఆకాశం వంక అర్థనిమిలిత నేత్రాలతో చూడడాలు ఇవేవీ అవసరమని వింటవు, ఇతడికి కావలసిందల్లా ఎప్పుడు ఏ రోజున తనకు కలిసి వస్తుందో తెలుసుకోవాలనే ఆకాంక్ష ఒక్కటే ప్రవర్తిల్లుతుంటుంది. ఎదో ఒకజాతకాలు చెప్పించుకొని ఉత్సాహాన్ని ఎలాగో కూడ గట్టుకొని మళ్ళీ బయల్దేరడతాడు. దురదృష్టం అతని నీడలాగా అతణ్ణి వెన్నాడుతూనే వుంటుంది.

అతడు తన స్వభావాన్ని మార్చుకొని నెమ్మదిగా తన పరిధిలో తాను పైకిరావడానికి ఎన్నడూ ప్రయత్నించడు. తనకు అలివి మాలిన వాటినే అందుకోవడానికి ప్రయత్నిస్తూవుంటాడు.

'అంతా బ్రహ్మలిఖితంకాదు'

ఇలాంటి పెద్దమనిషే ఒకాయన పరమ హంసయోగానందను కలిసినప్పుడు తాను తలపెట్టిన కార్యాలన్నీ ఎలా తలక్రిందులయ్యాయో అనే విషయాన్ని వివరిస్తూ తన కర్మను నిందించుకొన పొగాడు. అందుకు సమాధానంగా యోగానంద "గజాన్నీ విస్మరించు వాయనా. భగవంతుడిపై మరింత విశ్వాసముంచు. నువు జీవితంలో జరిగేదంతా ఆ బ్రహ్మ లిఖించిన విధంగానేజరుగుతున్నదని దుఃఖించకు. మనం పూర్వం చేసిన ఆలోచనలు, పనులు నేటి మన జీవితాన్ని ప్రభావితం చేస్తున్నప్పటికీ, మన పూర్వి కర్మే ఈ మొత్తం జీవితాన్ని నిర్ధారిస్తున్నదని అనుకోవద్దు. నీ జీవితం నీవనుకున్నట్లు రూపొందడం లేదని అనిపిస్తే, నీ జీవితవిధానాన్ని మార్చుకో, జీవితంలో మనిషి ఎదుర్కొనే అవజయాలన్నిటికీ పూర్వకర్మే కారణమని నిట్టూరుస్తూ కూచునే వారంటే నాకంత పానుభూతి లేదు. అలాంటి వైక్లవ్యానికి లొనవడం ఆధ్యాత్మికంగా పోరమిరినం అని పించుకుంటుంది. నడుం విగించి నీ జీవితపు తోటలోని కలుపు మొక్కలన్నీ పెరికివేయడం నేర్చుకో"మని వలహా ఇచ్చి పంపాడు. ●

బుట్టాయగూడెం సమితిలో గృహవసతి కాలనీలు

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 14 : బుట్టాయగూడెం సమితి ప్రాంతంలోని మప్పినవారిగూడెం గ్రామంలో శాశ్వత గృహవసతి కాలనీకి సమితి అధ్యక్షులు డాక్టర్ డి. యు. వినోదరావు శంకుస్థాపన చేశారు. 43 ఇండ్ల నిర్మాణానికి మంజూరు అయింది.

బుట్టాయగూడెంలో శాశ్వత గృహవసతి కాలనీకి (71 గృహాలకు సంబంధించినది) అదేరోజున, శ్రీమతి కరదం రంగనాయకమ్మ శంకుస్థాపన చేశారు.

గత 3నర సంవత్సరాలలో సమితిలో జరిగిన అభివృద్ధిపనుల గురించి శ్రీ వినోదరావు తెలిపారు. ఇన్‌చార్జి బి.డి.ఓ. శ్రీ వై. మోహనరావు, శ్రీ కరటం బాబూరావు, శ్రీ లాంబాబు మాట్లాడారు. (క)

భారతి

ఫిబ్రవరి 1985 సంచిక చదవండి

కవిత్వం :

శుభాకాంక్ష — డా॥ టి బి యం. అయ్యవారు
అధితి — డా॥ నాయని కృష్ణకుమారి
పరమాత్ములుకండి — శ్రీ రంధి సోమరాజు
కిటికీ — శ్రీ రాణి శివశంకరశర్మ
ఉగ్గుపాలలోనే — డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు
పరిమాణాల తమాషా — శ్రీ వసంతరావు వేంకటరావు
ఒంటరితనం, జీవచ్ఛవం — "కెమరా"
చివరి మజిలీ — శ్రీ కోడవంటి లీలామోహనరావు
అంతర్లీనం — శ్రీ యస్. వి. యస్. కిశోర్‌కుమార్
ఉషస్సు, అనిర్దేశ్యము — శ్రీ దేశెట్టి కేశవరావు
హంసధ్వనిలో అంతరంగం — "పెన్నాశిరాక్ష"
వ్యథాంజలి — శ్రీ దిలావర్

కథలు :

వృత్తులు - ప్రవృత్తులు — శ్రీ జి భాను
చుప్పనాతి పెట్టిన చిచ్చు - శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

సీరియల్సు

మృత్యువు — శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రం
నల్లమబ్బుకో వెండి అంచు — - శ్రీ ఘండికోట బ్రహ్మజీరావు

వ్యాసాలు :

కవిత్వమూ పరిమితి — చేకూరి రామారావు
నెల్లూరుజిల్లా గ్రామనామములు ఒక పరిశీలన — - డా॥ ఎ విజయదత్తాత్రేయశర్మ
నన్నయ నానారుచిరార్థసూక్తి నిధిత్వం — -డా ॥ ఎస్ గంగప్ప
మధ్యాంధ్రయుగంలో బ్రాహ్మణుడు — - శ్రీ కొల్లూరి సూర్యనారాయణ
పాండురంగ మాహాత్మ్యము గ్రంథ గ్రంథులు — - శ్రీ వంతరాం రామకృష్ణారావు
పొడుపు కథల్లో జానపద కథలు - గాథలు — - డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి

ఇంకా ... కలగూరగంప, గ్రంథ విమర్శలు

ముఖచిత్రం :
నర్తకి శ్రీమతి నిరుపమా సత్యానంద్

విడిప్రతి వెల : రూ. 4

మద్రాసులో కల్యాణ రుక్మిణి

మద్రాసు, ఫిబ్రవరి 14 : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాసాగర్ ఆధ్వర్యంలో ఇటీవల కూచిపూడి అర్జున అకాడమి వారి 'కల్యాణ రుక్మిణి' సంగీత నృత్యనాటిక ప్రదర్శన డా॥ వెంపటి చిన్నసత్యం నేతృత్వంలో స్థానిక కర్ణాటక్ అరంగం (ఎ.సి.)లో వేలాది సభ్యుల సమక్షంలో రెండున్నరగంటల సేపు రసవత్తరంగా సాగింది.

ప్రదర్శనానంతరం 'కల్యాణ రుక్మిణి'ని ఆస్వాదిస్తూ ఆంధ్రుల విశిష్ట నాట్యకళ- కూచిపూడి పేరు ప్రఖ్యాతులను జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో విస్తరింపజేస్తున్న కళాచార్యుడు డా॥ వెంపటి చినసత్యం కృషిని ప్రశంసించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ థాకమురికృష్ణ అయ్యరును ముగింపుకుని స్వదేశం తరిగి వచ్చిన డా॥ చిన్నసత్యంను, డా॥ థాకమురికృష్ణ అయరు అడుగుల రోడా పూమాలలోనూ, కాశ్మీర్ శాలువతోనూ సత్కరించారు. సన్మానితులు డా॥ చిన్న సత్యం ఉచిత రీతిని సమాధానం యిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

పోతన భాగవతం ఆధారంగా ఆచార్య యస్.వి. భుజంగరాయ శర్మ ఈ నృత్య నాటకంను రచించగా వాట్యాధ్యాయులు డా॥ చిన్నసత్యం నృత్యాలకు దర్శకత్వం వహించారు. శ్రీ పి. సంగీతరావు సంగీత దర్శకత్వంలో శ్రీ ప్రకాశరావు శ్రీమతి కనకదుర్గ తమ గాత్ర మాధుర్యంతో కార్యక్రమాన్ని రక్తికట్టించారు. చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎ సి సాగర్ వారు అభినందనీయులు.

భారతి

ఫిబ్రవరి 1985 సంచిక చదవండి

కవిత్వం :

శుభాకాంక్ష — డా॥ టి బి యం. అయ్యవారు
అధితి — డా॥ నాయని కృష్ణకుమారి
పరమాత్ములుకండి — శ్రీ రంధి సోమరాజు
కిటికీ — శ్రీ రాణి శివశంకరశర్మ
ఉగ్గుపాలలోనే — డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు
పరిమాణాల తమాషా — శ్రీ వసంతరావు వేంకటరావు
ఒంటరితనం, జీవచ్ఛవం — "కెమరా"
చివరి మజిలీ — శ్రీ కోడవంటి లీలామోహనరావు
అంతర్లీనం — శ్రీ యస్. వి. యస్. కిశోర్‌కుమార్
ఉషస్సు, అనిర్దేశ్యము — శ్రీ దేశెట్టి కేశవరావు
హంసధ్వనిలో అంతరంగం — "పెన్నాశిరాక్ష"
వ్యథాంజలి — శ్రీ దిలావర్

కథలు :

వృత్తులు - ప్రవృత్తులు — శ్రీ జి భాను
చుప్పనాతి పెట్టిన చిచ్చు - శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ

సీరియల్సు

మృత్యువు — శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రం
నల్లమబ్బుకో వెండి అంచు — - శ్రీ ఘండికోట బ్రహ్మజీరావు

వ్యాసాలు :

కవిత్వమూ పరిమితి — చేకూరి రామారావు
నెల్లూరుజిల్లా గ్రామనామములు ఒక పరిశీలన — - డా॥ ఎ విజయదత్తాత్రేయశర్మ
నన్నయ నానారుచిరార్థసూక్తి నిధిత్వం — -డా ॥ ఎస్ గంగప్ప
మధ్యాంధ్రయుగంలో బ్రాహ్మణుడు — - శ్రీ కొల్లూరి సూర్యనారాయణ
పాండురంగ మాహాత్మ్యము గ్రంథ గ్రంథులు — - శ్రీ వంతరాం రామకృష్ణారావు
పొడుపు కథల్లో జానపద కథలు - గాథలు — - డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి

ఇంకా ... కలగూరగంప, గ్రంథ విమర్శలు

ముఖచిత్రం :
నర్తకి శ్రీమతి నిరుపమా సత్యానంద్

విడిప్రతి వెల : రూ. 4

రాజకీయాల క్షాళనకు శాసనం

దార్వార్, ఫిబ్రవరి 14 :

దేశంలో రాజకీయాల శుద్ధికు కేంద్ర ప్రభుత్వం ఒక శాసనాన్ని తీసుకరాదలచిందని శ్రీ రాజీవ్ గాంధీ సూచించాడు.

కేంద్రం తేదలచిన శాసనం స్వరూప స్వభావాలను వివరించకుండా, తగు సమయంలో ప్రజలకు ఈ కొత్త శాసనం గురించి తెలుస్తుందని ఆయన అన్నాడు.

పార్టీ ఫిరాయింపుల నిషేధానికి జనతా పార్టీ గోంచేసింది. అయితే అది అధికారంలో వున్నప్పుడు ఫిరాయింపుల పెడదను అంతమొందించలేక పోయిందని ప్రధాని అవహేళన చేశారు.

జనతాపార్టీ కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు పార్టీ ఫిరాయింపులను నిషేధించలేక పోయిందని, కర్నాటకలో జనతాపార్టి ప్రభుత్వము ఫిరాయింపుల నిషేధం బిల్లును తెచ్చిందికాని దానిని అమోదింప జేసుకోలేక పోయిందని, దీనికి జనతాపార్టి కేంద్రంలోను, కర్నాటకలోను యితర పార్టీల మండి వచ్చిన వారిని బహిరంగముగానే చేర్చుకుని ఫిరాయింపులను ప్రోత్సహించిందని ప్రధాని అన్నాడు.

ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో కర్నాటకలో కాంగ్రెసు (ఐ) ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ, నల్లధనందుష్ట పాత్రనుఅంతమొందించేందుకుప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ప్రధాని పునరుద్ఘాటించాడు. నల్లధనం పని బట్టేందుకు ప్రభుత్వం ద్విముఖ దాడి జరుపుతుందని గుప్తధనాన్ని బట్టికంగా వెల్లడించేందుకు, గుప్తధనాన్ని సమూలంగా ధ్వంసం చేసేందుకుగాను శాసనాన్ని తగు విధంగా సవరించడం జరుగుతుందని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నాడు.

ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ)ని అత్యధిక సంఖ్యాకులు బలపరచినందుకు ప్రజలకు కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తూ, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు సామరస్య పూర్వకంగా వుండేందుకు, ప్రజల ప్రమోజనార్థము విధానాలను, కార్యక్రమాలను అమలు జరిపేందుకు కేంద్రంలో అధికారములో వున్న పార్టీయే రాష్ట్రంలోకూడా అధికారంలో వుండాలని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నాడు.

జనతాపార్టీ గొప్పగా చెప్పుకోవడం తప్పితే ప్రజలకు చేసిచూపించే దేమీలేదని ప్రధాని విమర్శించాడు. కర్నాటకలో రెండుఏండ్లు పాలన జరిపిన జనతా ప్రభుత్వము రు. 250కోట్లు ఓవర్‌డ్రాఫ్టు తీసుకుందని, అది అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో రు. 1.5 కోట్లు మిగులు ధనం వుండినదని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నాడు.

జనతా ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా అది పూర్తికాలము వుండలేక పోతున్నదని దాని అవ్రయోజకత్వానికి యిదే నిదర్శనమని ఆయన అన్నాడు. తమ పార్టీని అధికారానికి తెస్తే రాష్ట్రంలో నిష్కళంకమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ యిచ్చారు.

ప్రధాని వెంట కె. వి. సి. సి. [ఐ] అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. పాటిల్, శ్రీ వీరప్పమొయిలీ వున్నారు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ఇంగ్లీషులో ప్రసంగించడం ప్రారంభించగానే జనం "హిందీ, హిందీ" అంటూ కేకలు వేశారు. శ్రీ కె. హెచ్. పాటిల్ శ్రీ రాజీవ్ ప్రసంగాన్ని కన్నడంలోకి అనువదించి చెప్పారు.

అయితే ఆయన అనువాదంతో తృప్తి చెందని జనం హిందీలో మాట్లాడవలసిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేశారు. అప్పుడు శ్రీ రాజీవ్‌గాంధీ చిరునవ్వునవ్వి హిందీలో ప్రసంగించారు.

శ్రీ రాజీవ్‌గాంధీ సిర్సీ, హరిహర్, భద్రావతి బహిరంగ సభలలో ప్రసంగించారు.

ఉపేంద్రపై గౌడ్ విమర్శ

హైదరాబాదు, ఫిబ్రవరి 14 :

హిమాయత్‌నగర్ నియోజక వర్గం నుండి 1983 లో జరిగిన ఉపఎన్నికల్లో మోరపరాజయంపాలై దొడ్డిదారినరాజ్యసభ సభ్యత్వం సంపాదించుకొని, యన్. టి. ఆర్. మోజేతి నీడ్రాగి బ్రతుకు సాగించే తెలుగుదేశం పార్టీ అప్రకటిత ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కొన్ని దిన పత్రికల్లో ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావునివిమర్శించడం సహించరాని విషయమని ప్రజాస్వామ్య తెలుగుదేశంగరళాభ ప్రధాన కార్యదర్శి ఎం. నాగభూషణం గౌడ్ పేర్కొన్నారు.

తమ పార్టీలోని కలతలను సరిదిద్దుకోలేని మనిషి, పార్టీ అధ్యక్షుడి అల్లుళ్ళకు సలాములు కొడుతూ పలుసబడిని పెంచుకునే వ్యక్తి శ్రీ నాదెండ్ల భాస్కరరావును విమర్శించడం గుడువింజ సామెతకు నిదర్శనమనీ, గుడువింజ తన నలువు గుర్తించదన్న సామెతను ఉపేంద్ర నిరూపించుకున్నాడని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు.

ప్రజల అభిమానం సంపూర్ణ సహకారం చూచి ఓర్వలేక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో మతస్థిమితము తప్పి చేస్తున్న వ్యాఖ్యలను ఇకముందు మానుకోవలసిందిగా, అనవసరంగా ప్రజల ఆగ్రహాలకు గురికావద్దనీ, నాదెండ్ల భాస్కరరావుగారి నాయకత్వాన్ని విమర్శించే హక్కుగానీ, పార్టీ గురించి మాట్లాడే అర్హతగానీ ఉపేంద్రకు లేదని ఆయన అన్నాడు.

శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో తీవ్రస్థాయిలో మానవహక్కుల ఉల్లంఘన

వాషింగ్టన్, ఫిబ్రవరి 14

శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నట్టు స్పష్టమైన సాక్ష్యం వున్నదని అమెరికా విదేశాంగ శాఖ తన వార్షిక నివేదికలో తెలిపింది.

భారతదేశంలో బహుళ పార్టీ ప్రజాస్వామ్యవ్యవస్థ నడుస్తున్నదని ఈ నివేదిక పేర్కొన్నది. భారతదేశంలో తమ మతస్థులను హింసిస్తున్నారని కొందరు పిటిషనులు చేస్తున్నవాటినన్ను ఈ నివేదిక త్రోసివుచ్చింది. అయితే భారతదేశంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రాజధానిలో మాట్లాడుతున్న సిఖులు భద్రతా రాహిత్యభావంతో బాధపడుతున్నారని అని ప్రాయపడింది.

శ్రీలంక పరిస్థితి గురించి వ్రాస్తూ, 1984 సం.లో ఉత్తర, తూర్పుప్రాంతాలలో భద్రతాదళాలు కొన్ని సందర్భాల్లో విచక్షణా రహితంగా పౌరులపై పగతీర్చుకున్నాయని తెలిసింది.

ఇక పాకిస్తాన్ విషయానికి వస్తే ఆదేశంలో మైనారిటీలను చిత్రహింసలు పెడుతున్నట్లు అంతర్జాతీయ క్షమాభిక్షసంస్థ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రచురించిన నివేదిక వివరాలు ఈ నివేదికలో తిరిగి పేర్కొనబడ్డాయి.

పాకిస్తాన్‌లో రాజకీయ పార్టీల కార్యకర్తలు, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, నాయకవాదులు ఇలా చిత్రహింసకు గురయినట్లు అమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొన్నది.

బంగ్లాదేశ్‌లోని చిటగాంగ్ కొండ ప్రాంతాల్లో బౌద్ధులైన గిరిజనులపై ప్రభుత్వము, మహమ్మదీయ పాలకులు దాడులు జరిపి మతం మార్చివేతలకు, హత్యకాండకు, మానభంగాలకు పాల్పడినట్టు నివేదిక తెలిపింది.

దేశంలో పత్రికలపై, రాజకీయ కార్యకలాపాలపై ఆంక్షలున్నాయని, అయితే భారతదేశంలో పత్రికలు పూర్తి స్వేచ్ఛతో వున్నాయని, ప్రభుత్వం ఏ మతం పట్ల పక్షపాతంతో వ్యవహరించడం లేదని నివేదిక ప్రశంసించింది.

భారతదేశంలో ప్రభుత్వం రాజకీయ హత్యలకు పాల్పడటం లేదని, పోలీసులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్టు మాత్రం అరోపణలున్నాయని నివేదిక తెలిపింది.

ఇండిపెండెంట్లలో ఎక్కువమంది తిరుగుబాటుదారులే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 :

11 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీలకు జరుగనున్న ఎన్నికలలో ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్న వారిలో ఎక్కువ మంది తిరుగుబాటుదారులే.

424 సీట్లున్న యు. పి. అసెంబ్లీఎన్నికల రంగంలో 5991 మంది వున్నారు. 42 నియోజక వర్గాలలో 11 మందిదాపున పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ (ఐ) అన్ని సీట్లకు పోటీ చేస్తుండగా బి.జె.పి 360 సీట్లకు పోటీ చేస్తోంది. డి.ఎం.కె.పి. 75 సీట్లకు, జనతాపార్టీ 292 సీట్లకు పోటీ చేస్తున్నాయి. సి. పి. ఐ, సి.పి ఎం కొన్ని సీట్లకు సమైక్యంగా పోటీ చేస్తున్నాయి.

అజాహాబాద్ (ఉత్తర) సీటుకు 35 మంది, వారణాసి కంటోన్మెంటు సీటుకు 34 మంది పోటీ చేస్తున్నారు.

బిహారులో 324 సీట్లకు 4320 మంది రంగంలో వున్నారు. 320 నియోజక వర్గాలలో బహుముఖపోటీలు తక్కిన మూడు నియోజక వర్గాలలో ముఖాముఖి, త్రిముఖ, చతుర్ముఖపోటీలు జరుగుతాయి. ఒక నియోజక వర్గంలో పోలింగ్ వాయిదా పడింది.

మహారాష్ట్రలో 288 సీట్లకు 2231 మంది పోటీ చేస్తున్నారు. 9 చోట్ల ముఖాముఖి పోటీలు జరుగనున్నాయి. రాష్ట్ర అర్థిక మంత్రి శ్రీ సుషీకుమార్ షిండే షోలాపూర్‌లో హోంశాఖ మంత్రి శ్రీ శివాజీరావు దేశముఖ్ షిరాలో ముఖాముఖి పోటీని ఎదుర్కొంటున్నారు ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదాపాటిల్ సంగ్లీలో చతుర్ముఖ పోటీలో వున్నారు. 16 చోట్ల త్రిముఖ పోటీలో 24 చోట్ల చతుర్ముఖ పోటీలు జరుగుతున్నాయి.

వార్ధాలో 18 మంది. బొరంగాబాద్ (పశ్చిమం)లో 18 మంది పోటీలో వున్నారు, 34 చోట్ల కాంగ్రెసు (ఐ) కాంగ్రెసు (ఎస్) పోటీపడుతున్నాయి.

మధ్యప్రదేశ్‌లో 320 సీట్లకు 2450 మంది రంగంలో వున్నారు.

ఇం. కాం. అన్ని సీట్లకు పోటీ చేస్తుండగా బి. జె. పి. 311 సీట్లకు పోటీ చేస్తున్నది. 2 సీట్లు జనతాకు తక్కినవి ఇండిపెండెంట్లకు వదిలింది. ఈ ఇండిపెండెంట్లలో యిద్దరు కాంగ్రెసు (ఐ) తిరుగుబాటుదారులు వీరిలో ఒకరు మాజీ మంత్రి.

ఆంధ్రప్రదేశ్‌లో 24మందికి పైగా కాంగ్రెస్(ఐ) తిరుగుబాటుదారులు రంగంలోవున్నారు. తెలుగుదేశం, తిరుగుబాటుదారులు 12మంది, జనతా తిరుగుబాటుదారులు ఇద్దరు,ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ దారులు ఇద్దరు బి.జె.పి., సి.పి.ఎం. తిరుగుబాటుదారులు ఒక్కొక్కరు చొప్పున కూడా రంగంలో వున్నారు.

కర్నాటకలో 224 సీట్లకు 1862 మంది రంగంలో ఉన్నారు. కాంగ్రెసు (ఐ) అన్ని సీట్లకు, జనతా 206, బి.జె.పి. 97 సి.పి.ఐ. 8, సి.పి.ఎం. 1 సీట్లకు పోటీ చేస్తున్నాయి.

కొద్దిమంది తిరుగుబాటుదారులు రంగంలోవున్నారు. కాంగ్రెసు (ఐ) మాజీ డిప్యూటీ సి. భాస్కరశెట్టి వారిలో ఒకరు.

గుజరాత్‌లో 182 సీట్లకు 1131 మంది రంగంలో వున్నారు, జనతా 132, బి.జె.పి, 124 డి ఎం కె.పి. 10, ఆర్. పి. ఐ 2, సి.పి ఐ. 16, సి.పి ఎం. 16, దూరదర్శి పార్టీ 166, ఇండిపెండెంట్లు 909 మంది పోటీ చేస్తున్నారు.

ఒరిస్సాలో 147 సీట్లకు 803 మంది రంగంలో వున్నారు. రాజస్థాన్‌లో 200 సీట్లకు 1468 మంది ఉన్నారు.112 సీట్లకు ముఖాముఖి పోటీలు జరుగుతున్నాయి.

హిమాచల్ ప్రదేశ్‌లో 68 సీట్లకు కూడా ఇం.కాం. పోటీచేస్తోంది. 9చోట్ల ముఖాముఖి పోటీలు జరుగుతున్నాయి.

సికిమ్ 32 సీట్లకు 100 మంది రంగంలో వున్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి ప్రత్యేకత

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవ సింగ్ సోలంకి వరుసగా ఏడవపారి అసెంబ్లీకి పోటీచేసి దేశంలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాడు. బహుశ దేశంలో మరే. ముఖ్యమంత్రి వరుసగా ఇన్నిసార్లు అసెంబ్లీకి పోటీ చేయలేదేమో! ఆయన ముక్కోణపు పోటీలో వున్నాడు.

ఒకే పార్టీ పాలన: రాజీవ్ వ్యాఖ్యపై హెగ్డే విమర్శ

బెంగుళూరు, ఫిబ్రవరి 14

రాష్ట్రాలు సక్రమంగా అభివృద్ధిచేయాలంటే కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే పార్టీ అధికారంలో ఉండాలంటూ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధంగా, ప్రజల సార్వభౌమాధికారాన్ని అవమానించేదిగా ఉన్నదని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డె విమర్శించారు.

అయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అన్నారు, ఫెడరల్ వ్యవస్థలో ఇటువంటి వ్యాఖ్యానాలు నీతి బాహ్యమైనవని, రాజ్యాంగ విరుద్ధం అని, దాదీయ చనలు ఏ ఒక్క రాజకీయ పార్టీ పాత్ర కాదని అన్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీని ప్రజాస్వామ్యంలో నిజంగా నమ్మకం ఉంటే ఆయన అధికార వికేంద్రీకరణకు అంగీకరించాలని శ్రీ హెగ్డె సూచించాడు.

శాసనసభ ఎన్నికలలో తమ నియోజకవర్గాలలో జనతాపార్టీ అభ్యర్థుల ఎంపిక పట్ల అసంతృప్తిచెందిన ఇద్దరు మంత్రులు శ్రీ వై జయంత్ పాటిల్, శ్రీ అర్. ఎస్. లక్ష్మీపతి రాజీనామా ఇచ్చినట్టు ముఖ్యమంత్రి ధృవపరిచాడు.

శ్రీ వై జయంత్ పాటిల్ ఉద్యానవన శాఖ సహాయమంత్రి శ్రీ లక్ష్మీపతి గృహ నిర్మాణశాఖ సహాయమంత్రి.

చర్చల అనంతరం శ్రీ లక్ష్మీపతి రాజీనామా ఉపసంహరించుకోవడానికి అంగీకరించినట్టు శ్రీ హెగ్డె తెలిపాడు. శ్రీ పాటిల్ తన నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తానని తనతో అన్నట్లు ఆయన చెప్పాడు.

ఇం·కాం·పోరణిపట్లనిరసన,రాజీనామాలు

నిజామాబాదు, ఫిబ్రవరి 14:

అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ వారు ఇచ్చిన టిక్కెట్టు విషయంలో నిరసన వెల్లువ మొదలయింది అంతేగాక, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. సంతోష్ రెడ్డి ఆడిన నాటకానికి తెరపడే సూచనలు కూడా కానవస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీని గట్టిగా ప్రతి ఎన్నికలలో బలపరచిన పద్మశాలీలు ఈ సారి మరో వైపుకు మొగ్గేందుకు కూడా శ్రీ సంతోష్‌రెడ్డి వైఖరి ఒక కారణంగా మారిన ఉదంతాన్ని పద్మశాలీ నాయకులు చెప్పారు.

బాలకొండ నియోజకవర్గస్థానం కొరకు బలహీనవర్గానికి చెందిన తమ నాయకుడికి టిక్కెట్టు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టాన వర్గాన్ని కోరాలని కొన్నాళ్ళక్రితం పద్మశాలి సంఘం సమావేశమై తీర్మానించింది. ఆ సమావేశాన్ని జడువలసిందిగా శ్రీ సంతోష్‌రెడ్డి ప్రతిపాదన చేశారని, కాని తమంతా కలిసి టిక్కెట్టు ఇప్పించవలసిందిగా కోరడానికి హైదరాబాదులోనిఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌కు వెళ్ళినప్పుడు ఆయన తమను మూడటానికే నిరాకరించారని సంఘ నాయకులు ఒక ప్రకటనలో తెల్పారు.

తమవారిపట్ల జరిగిన ఈ అవమానానికి ప్రతీకారంగా తామంతా చేరే పార్టీని బలపరచాలని వారు నిర్ణయించుకున్నారు.

ఇదిలా ఉండగా, నిజామాబాదు పార్లమెంటరీ నియోజక వర్గంలోని 7 అసెంబ్లీ స్థానాలలో ఒక స్థానానికి కూడా బలహీన వర్గాల అభ్యర్థికి టిక్కెట్టు ఇవ్వలేదని, యువజన కాంగ్రెస్ జిల్లాశాఖ మాజీ అధ్యక్షుడు శ్రీ బంటు రాజేశ్వర్, యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ డి. అశోక్, ఇందూర్ జిల్లా మత్స్యకారుల సహకార విక్రయ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. తండ్రికాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. లక్ష్మణరావు, శ్రీయుతులు ఎస్. గంగాధర్, ఎస్. శంకర్, ఎం. పోస్టెట్, ఏ. నరహరి, తదితరులు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు.

తామంతా నిజామాబాదు నుండి పోటీ చేస్తున్న ఎక్సైజ్‌మంత్రి శ్రీ డి. సత్యనారాయణ విజయానికి కృషి చేస్తామని వారు ఒక ప్రకటనలో తెల్పారు.

నిజామాబాదు సీటుకొరకు తీవ్ర ప్రయత్నం చేసిన మున్సిపల్ కౌన్సిలర్ యువజన నాయకుడు శ్రీ నరేష్ పవార్ కూడా పార్టీనుండి బయటపడేందుకు తన బృందంతో మంతనాలు జరుపుతున్నట్టు తెలిసింది.

బాలకొండ స్థానానికి టిక్కెట్ లభించని అర్మూరు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయరామారావు కూడా తన పదవికి రాజీనామా చేయాలని యోచిస్తున్నట్టు తెలిసింది. (కం)

ఆలూరులో ఊపుందుకున్నఎన్నికలవేడి

ఆలూరు, ఫిబ్రవరి 14:

ఎమ్మెల్యేగా ఎన్నిక కాగానే ప్రజా సేవలో భాగంగా నియోజకవర్గం ప్రజలకు సమకూర్చనున్న సౌకర్యాల గురించి, ఆలూరు రిజర్వుడు స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సి. రాజశర్మారావు తన ఎన్నికల ప్రధాన వరలలో వివరిస్తున్నారు ఆలూరు డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆయన వాగ్దానాలలో ప్రముఖమైంది.

మొలగవల్లి-హుళగుంద గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అస్పరి నేమకల్లు, హుళగుందలలో జూనియర్ కాలేజీలు, దూగర్క జలాలను వెలికి రప్పించే గొట్టపు బావుల తవ్వకం వంటి కార్యక్రమాల అమలుకు కృషి చేయుచున్నారు. తుంగభద్ర సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆలూరులోనే పెట్టంది ఈ ప్రాంతం పాగు మీములకు నీటి పారుదల వసతి కల్పిస్తామన్నాడు.

ఈ నియోజక వర్గం నుంచి నామినేషన్లు వేసిన ముగ్గురు ఇండిపెండెంట్లు శ్రీయుతులు శ్రీనివాసులు, పరుశురాములు సీతారాం తెలుగుదేశం అభ్యర్థికి మద్దతుగా ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా మపాల తూరన్న పోటీ చేస్తున్నాడు.

తెలుగుదేశం కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులిద్దరూ తాలూకా ప్రజలకు చిరపరిచితులే ఇద్దరికీ సరిసమానమైన బలం వుంది. పార్టీలు వారి నాయకులకు సంబంధించిన "గాలి" వంటిది లేకపోతే ఈ ఇద్దరి మధ్య "నువ్వా నేనా?"అన్నంతగా పోటీ వుంది. తాలూకాలోని దళిత వర్గం కాంగ్రెస్ (ఐ) అభ్యర్థికి అండగా నిలిచింది. తెలుగుదేశం అభ్యర్థి బలహీన వర్గాలను ఆకట్టుకోవడానికి పాటుపడుతున్నారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ రాజశర్మారావు నలుబు ఏర్పాటు చేసి ప్రజలకు హామీలు ఇస్తుండగా కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ మసాల తూరన్న గ్రామీణ ప్రాంతాలలో పర్యటిస్తూ వోటర్లతో సంబంధాలు పెంచుకుంటున్నారు శ్రీ ఎన్.టి.ఆర్. దృష్టిలో పెట్టుకుని వోటర్లు శ్రీ రాజశర్మారావును గెలిపిస్తారని ఆ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. వోటర్లతో తాను ముఖాముఖి మాట్లాడినప్పుడు వారు వెలిబుచ్చిన అభిప్రాయాల వల్ల తన విజయం భాయమనే విశ్వాసం కలిగిందని శ్రీ తూరన్న చెబుతున్నాడు. గతలోక్ సభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిక మెజారిటీలో గెలవడం వల్ల ఈ సారి కూడా ఆ పార్టీ అభ్యర్థినే విజయం వరిస్తుందని పరిశీలకులు తమ అంచనాలు ప్రకటిస్తున్నారు. (కం)

శీలాన్ని శంకించి భార్యను హత్యచేసిన హంతకుడు

విజయనగరం, ఫిబ్రవరి 14 :

భార్యశీలాన్ని శంకించిన 50ఏళ్ల భర్త అమెను పొట్టలో కత్తితోపొడిచిచంపాడు. ఆ తరువాత స్వయంగా పోయి పోలీసులకు పట్టుబడ్డాడు. కత్తివేటు తగిలిన భార్య నెత్తుడు కారుతున్న గాయంతో దగ్గరగా ఉన్న పాపుకి పరుగెత్తి వెళ్ళి అక్కడ కుప్పకూలి మరణించిందని పోలీసులు చెప్పారు. భర్తను పోలీసులు స్వాధీనంలోకి తీసుకున్నారు.

బొంబాయి టి.వి.కి త్వరలో రెండోఛానల్

బొంబాయి, ఫిబ్రవరి 14 :

ఇక్కడ దూర్‌దర్శన్‌కి రెండోఛానల్ త్వరలో ఏర్పాటు చేయడానికి తప్పక ప్రయత్నిస్తామని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ వి. ఎన్. గాడ్గిల్ టి. వి. అధికారులకు హామీ ఇచ్చాడు.

నటి సుజాతకు కిన్నెర సావిత్రి స్మారక అవార్డ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 :

కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ 8వ వార్షికోత్సవ సందర్భంగా మార్చి 27న రాత్రి 6 గంటలకు కిన్నెర సావిత్రి స్మారక అవార్డును ప్రముఖ సినీనటి శ్రీమతి సుజాతకి బహూకరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డా॥ అక్కినేని, శ్రీ దాసరి, శ్రీ గుమ్మడి తదితర ప్రముఖ సినీ కళాకారులు పాల్గొంటారు. గతంలో ఈ అవార్డును శ్రీమతులు వాణిశ్రీ, శారద, జయసుధలకు ప్రదానం చేశారు.

దేవరకొండ స్థానంలో 168 పోలింగు కేంద్రాలు

దేవరకొండ, ఫిబ్రవరి 14 :

నల్లగొండజిల్లా దేవరకొండ నియోజకవర్గంలో 168 పోలింగు కేంద్రాలు ఏర్పాటుచేస్తాడు. ఈ నియోజకవర్గంలో మొత్తం లక్ష 18 వేల 809 మంది వోటర్లున్నారు. వీరిలో 58 వేల 769 మంది పురుషులు కాగా 58,130 మంది స్త్రీలు.

వివాహం

ఆలేరులో ఎక్కా వీరీకంపెనీ యజమాని, శ్రీ రంగనాయకస్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యుడు శ్రీ బొట్ల నరసింహులు తమ ప్రథమ పుత్రుడు చి॥ మల్లికార్జున్‌కు, హైదరాబాదు నల్లకుంటవాస్తవ్యుడు శ్రీ శిరిపల్లె మురళి ద్వితీయ పుత్రిక సౌ॥ గీతతో వివాహం జరిపించారు. బంధుమిత్రులు వధూవరులను ఆశీర్వదించారు. (కం)

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, ఫిబ్రవరి 14

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

జొన్నలు తెల్లవి	క్వి.	250-00
ఎర్రవి	క్వి.	145-00
మొక్కజొన్నలు తెల్లవి	క్వి.	145-00
రాగులు	క్వి.	135-00
సజ్జలు	క్వి.	150-00
గోధుమలు :		
బన్సీ	క్వి.	830-00
వర్షితి	క్వి.	280-00
మామిడికాయలు :		
ఆముదాలు	క్వి.	845-00
బంగాళాదుంపలు	క్వి	10-00
టమాటాలు	క్వి.	7-00
వంకాయలు	క్వి.	7-00
పచ్చిమిర్చి	క్వి.	23-00
మామిడి పిందెలు		
బంగాళాదుంపలు	క్వి.	11-00
టమాటాలు	క్వి.	7-00
బెండకాయలు	క్వి.	26-00
వంకాయలు	క్వి.	8-00
పచ్చిమిర్చి	క్వి.	30-00
వండ్లమార్కెట్ ధరలు :		
వక్క అరటిపళ్ళు గెల	క్వి.	20-00
మోసంబి	వంద	60-00
ద్రాక్ష కె. జి.		
అనాబ్‌షాహి	క్వి.	2-90
విత్తనాలు లేనివి	క్వి.	8-00
యాపిల్ (100)		
మహారాజా	క్వి.	80-00
రాయల్ డెలిషియస్	క్వి.	190-00
పుచ్చకాయ	క్వి.	20-00
మిరప (మేలిరకం)	క్వి.	1050-00
దనియాలు	క్వి.	580-00
పసుపు కొమ్ములు		
పొట్టివి	క్వి	1225-00
ఉల్లిపాయలు	క్వి	90-00
చింతపండు	క్వి	1100-00
అనకాపల్లి బెల్లం	క్వి.	825-00
నిజామాబాదు బెల్లం	క్వి.	270-00
కూరగాయలు 10 కేజీల చొప్పున		
హిప్పాంగండ్ :		
బంగాళాదుంపలు	క్వి	10-00
టమాటాలు	క్వి.	10-00
బెండకాయలు	క్వి	25-00
వంకాయలు	క్వి	12-00
పచ్చిమిర్చి	క్వి.	22-00
నల్లిమండి:		

ఎండి, బంగారు ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 14

పెండి ఆరంభధర	క్వి.	8835.00
ముగింపు ధర	క్వి.	8830.00
స్టాండర్డు బంగారం	క్వి.	2400.00
ముగింపు ధర	క్వి.	2000.00
22 కారట్ల బంగారం	క్వి.	1838.00
ముగింపు ధర	క్వి.	1833.00

కోడిగుడ్లధరలు

హైదరాబాదు ఫిబ్రవరి 14:

విక్రయ ధరల సూచికి

హైదరాబాదు	ధర	క్వి. 80-00
విజయవాడ	ధర	క్వి. 80-00
విశాఖపట్నం	ధర	క్వి. 84-00
నెల్లూరు	ధర	క్వి. 80-00

కడప జిల్లాలో 98 మంది పోటీ

కడప ఫిబ్రవరి 14 :

కడపజిల్లాలోని పదకొండు నియోజకవర్గాలలో ఉపసంహరణ తర్వాత మొత్తం 98 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు.

మొదట అన్ని నియోజకవర్గాలలో కలుపుకుని మొత్తం 182 మంది నామినేషన్లు వేశారు. అందులో ఐదు నామినేషన్లను తిరస్కరించగా 79 మంది ఉపసంహరించుకున్నారు. (ఐ)

కల్తీ నేరానికి శిక్ష

హైదరాబాదు, ఫిబ్రవరి 14

నల్గొండకు చెందిన కిరాణా వర్తకుడు ఎస్. శివన్ కల్తీచేసిన మిరప పొడి అమ్మినందుకు నల్గొండ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ అదనపు జరిమానా తీర్పు, వెయ్యి రూపాయల జరిమానాను, జరిమానా చెల్లించకపోతే ఎక్కువలో మరో మూడునెలల సాధారణ జైలును విధించారని సిఐడి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ తెలియజేశారు.

రు. 22లక్షలకు ప్రత్యేక డిబెంచర్లు జారీ

హైదరాబాదు, ఫిబ్రవరి 14 :

జారియ బయో-గ్యాస్ అభివృద్ధి పథకాలకు రు. 330 కోట్ల రు. పెట్టుబడులతో విద్యుత్ సరఫరా పథకాలకు రు. 19 లక్షల 52 వేలకు మొత్తం రెండింటికి కలిపి రు. 22 లక్షల 52వేలకు 9 ఏళ్ల డిబెంచర్ల జారీకి సహకార కేంద్ర వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది. ప్రభుత్వం వీరికి స్వయంగా తమవంతు పెట్టుబడి సమకూర్చుతుంది.

భారత్-పోలెండ్ వాణిజ్యం పెంపుకు సహకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ప్రస్తుతం అమల్లో వుండి ఈ ఏడాది చివరో ముగిసే ఒప్పందం స్థానే అయిదేళ్ళ కాలానికి కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని తిరిగి సమీక్షించడానికి భారత పోలాండ్ అంగీకరించాయి.

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ వి.పి. సింగ్, పోలాండ్ ఉప ప్రధాని శ్రీ జానుజ్ ఒబొడొవోస్కి ఇక్కడ కలుసుకున్నపుడు ఈ మేరకు అంగీకారం కుదిరింది.

బొగ్గు తవ్వకం, రాగి తవ్వకం, ప్రాసెసింగ్ విషయంలో దీర్ఘకాలిక సహకారం కావాలని ఉభయ పక్షాలు అంగీకరించాయి. గనుల డిజైనింగ్ ఇంజనీర్లు, ఇతర నిపుణుల మార్పిడికి కూడా ఉభయ దేశాలూ అంగీకరించాయి.

ఇరుదేశాలు వాణిజ్యం పెంచుకోవడానికి పారిశ్రామిక రంగంలో సహకరించుకుంటాయి. తర్వాత వ్యవస

ముమ్మరంగా ప్రచారం ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14 : మార్చి 6న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు తీరి పోయిన పోటీకి రంగంలో వున్న అభ్యర్థులు ఖరారు కావడంతో మంగళవారం నుంచీ ప్రధాన రాజకీయ పక్షాల ప్రచార హోరు పెరిగింది.

తెలుగుదేశం, ఇందిరాకాంగ్రెస్ పార్టీల పక్షాలకాలతో కూడిన తోరణాలు నగర ప్రధాన కేంద్రాల్లో చోటు చేసుకొన్నాయి. జేండాలకు పైకులు తగిలించి ఉదయ పార్టీలవారు ప్రచారం ప్రారంభించారు. ఇంటింట ప్రచారం కూడా మొదలైంది.

మైలవరం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వసుమోలు వెంకటరావు, శాసన మంత్రిగా ఉండి, ఈ ప్రాంతంలో సాధించిన అభివృద్ధి పథకాలకు సంబంధించిన వివరాలు, నిర్మాణాలను వివరించే విడియో సినిమాను తయారుచేయించి, ప్రచారంలో వినియోగించడం ఈ సారి ప్రత్యేకత.

విజయవాడ, తూర్పు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఇందిరాకాంగ్రెస్ సిటీ కన్వీనరు శ్రీ రంగారావు తనకు టికెట్టు లభించగలదన్న ధీమాతోనైతేనేమి, ఇతర కారణాలవల్లనైతేనేమి గత నెలరోజుల క్రితమే నియోజక వర్గం అంతటా ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ గోడలపైన వినాదాలు వ్రాయించారు. ఇప్పుడు ఆయాస్థానాల్లో అయన పేరు కూడా చోటుచేసుకొన్నది. గోడలమీద వ్రాతల విషయంలో తెలుగుదేశం పెనకబడింది. అభ్యర్థి శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు ఆ రకంగా గోడలమీద వ్రాయడం తనకు ఇష్టంలేదని, అయినా కార్యకర్తలు వత్తిడిచేసి ఇప్పుడివ్వడం ఇక మొదలు పెట్టారని చెప్పాడు.

సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడేందుకు ఇందిరాకాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతూ, శ్రీ రంగారావు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఆపార్టీ కార్యకర్తలు ప్రచారం చేస్తుండగా, రాష్ట్రంలో గత రెండేళ్లుగా తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మరోమాడు తెలుగుదేశానికి విజయం చేకూర్చాలని ఆ పార్టీ కార్యకర్తలు ప్రచారం ప్రారంభించారు. అయితే ప్రచారాల్లో వ్యక్తిగతమైన దూషణలు వినరావడం కొందరికి కష్టంగా వుంటోంది.

ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ తరపున మాజీశాసనసభ్యుడు శ్రీజయప్రకాష్ పోటీ చేస్తున్నారని మొదట వార్తలు వచ్చినా అయన పోటీకి దిగలేదు. ఆ పార్టీ తరపున శ్రీ కేవంరాజు పోటీ చేస్తున్నారు. పార్టీప్రచారం ఇంకా ప్రారంభం కావలసి వుంది.

గత పార్లమెంటు ఎన్నికల్లో విజయవాడ నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టిన తెలుగుదేశం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఈ తరవ తెలంగాణాలో ప్రచారం ప్రారంభించాడు.

శ్రీధాని, ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ14-15 తేదీల్లో ఈ ప్రాంతంలో ప్రచారం ప్రారంభించనున్నాడు

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పోటీ పడుతున్న ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బేగ్, తెలుగుదేశం మద్దతుతో పోటీ చేస్తున్న సి.పి.ఐ. అభ్యర్థి శ్రీ రామచంద్ర రాజు ప్రచారం ప్రారంభించాడు. అయితే బి.జె.పి. నాయకుడైన శ్రీ డి. శ్రీనివాసరావు కార్మిక నాయకురాలు డా. సరోజిని. ప్రజాస్వామ్య తెలుగుదేశంఅభ్యర్థి శ్రీమతి ఎస్. నాగవల్లి కూడా ఇక్కడ పోటీలో వున్నారు. విజయవాడ తూర్పులో 13 మంది, పశ్చిమంలో 10మంది పోటీ పడుతున్నారు.

కంకిపాడులో ఇండిపెండెంట్‌గా నామినేషను వేసిన శ్రీ మరీదు వెంకట నాంచారావు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పిల్లా వెంకటేశ్వరరావుకు మద్దతుగా ఉపసంహరించుకొన్నట్లు తెలియజేశారు.

విజయవాడ పశ్చిమంలో ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన దుస్తుల్లా బేగ్ ఇం. కాం. అభ్యర్థి శ్రీ ఎం. కె. బేగ్‌కు మద్దతుగా ఉపసంహరించుకొన్నట్లు తెలియజేశారు.

ఎన్నికలమీద ఎన్నికలు రావడంతో కాబోలు సామాన్య జనం మాత్రం నిర్లిప్తంగా వున్నారు.



నేతాజీ సుభాష్‌చంద్రబోసు వ్యాయామశాలవారు బెల్లంపల్లిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథముడుగా నిలిచిన మహమ్మద్ షహీద్‌ను "మిస్టర్ ఆదిలాబాదు"గా ఎంపిక చేశారు.

నాదెండ్ల ఎన్నికల పర్యటన

ప్రజాస్వామ్య తెలుగుదేశం అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఈ క్రింది పేర్కొన్న విధంగా తమ పార్టీ ఎన్నికల ప్రచార యాత్ర సాగిస్తారు.

ఫిబ్రవరి 16

ఉదయం 9-10 గంటల మధ్య పాదేనగర్, 11-12 గంటల మధ్య జడ్చర్ల, మధ్యాహ్నం 1 గంటకు మహబూబ్‌నగర్, 3-4 గంటల మధ్య గద్వాల, సాయంత్రం 5-6 గంటలమధ్య అలంపూర్, రాత్రి 7-30 గంటలకు కర్నూలు.

ఫిబ్రవరి 17

ఉదయం 10 గంటలకు ద్రోణాచలం, 11-12 గంటల మధ్య గుత్తి, 1-2 మధ్య తాడిపత్రి, 4-5 గంటల మధ్య కమలాపురం, 6-30 గంటలకు కడప.

ఫిబ్రవరి 18

ఉదయం 10-11 మధ్య రాయచోటి, మధ్యాహ్నం 12-1 గంటల మధ్య పీలేరు, 2-30 గంటలకు పాకాల, 4 గంటలకు చంద్రగిరి, 5 గంటలకు తిరుపతి.

గూఢచారి కేసులో భారత్‌భూషణ్‌కు బెదరింపు లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

గూఢచారి కేసు నిందితులకు డామీను మంజూరు చేయకపోతే హత్య చేస్తామని బెదరిస్తూ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ భరత్‌భూషణ్‌కు ఎవరో అజ్ఞాత వ్యక్తి ఇన్‌లాండ్ లేఖ వ్రాశాడు. ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ నందాకు కూడా అలాగే వచ్చింది. డామీను దరఖాస్తులను అటుంచి పరిశీలనకు అయనను హెచ్చరించాడు. శ్రీ భరత్‌భూషణ్‌కు హిందీలో వ్రాయబడింది. డామీను మంజూరు చేస్తే తగిన బహుమతి అందుతుందని న్యాయమూర్తికి వ్రాశాడు.

నిందితుడు మనోజ్‌లాల్ పేరు స్పష్టంగా ఆ లేఖలో వ్రాయబడి వున్నది. ఆ లేఖను ఆయన స్వయంగా పోలీసు కమీషనరుకు శ్రీ జోగ్‌కు అందజేశాడు. ఈ బెదరింపుల దృష్ట్యా తగు రక్షణ కల్పించవలసి ఏర్పాట్లు చేశామని ఆయన చెప్పాడు.

కారు-లారీ ఢీ : ఇద్దరి మృతి

చిత్తూరు, ఫిబ్రవరి 14 :

ఈ నెలపంలోని రెడ్డిగుంట చెక్‌పోస్టు వద్ద ఒకలారీ కారును ఢీకొట్టగా కారులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

కారు పెరంబూర్ నుండి బెంగుళూరు వెళుతున్నదని, ఎదురుగా వస్తున్న లారీ దానిని ఢీకొట్టిందని, వలితంగా ఇద్దరు అక్కడిక్కడే మరణించారని. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెల్పారు. గాయపడ్డ వారిని చిత్తూరు హెడ్‌క్వార్టర్స్ ఆస్పత్రిలో చేర్చారు.

ఓట్ల బ్యాంక్ విధానాలను రూపుమాపాలి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, ఫిబ్రవరి 14 : ఓట్ల కొరకై విధాన నిర్ణయాలను రూపొందించే ఓట్ల బ్యాంకు విధానాలను రూపుమాపాలని నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. కె. రాధారాంమోహనరావు పిలుపునిచ్చారు. వావిలాల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ మన దేశంలో అర్థిక సామాజిక, రాజకీయ, సాంస్కృతికరంగాలన్నింటిలో ఓట్ల బ్యాంకులను దృష్టిలో ఉంచుకొని అలోచనలు సాగడం పట్ల ఏదారాన్ని వ్యక్తం చేశాడు.

మేధావులు ముందుకొచ్చి ఓట్ల బ్యాంక్ విధానాలకు అస్కారం లేకుండా చూడాలని కోరాడు. మనదేశంలో అభివృద్ధి కార్యకలాపాల పట్ల రాజకీయ సంచిత కొరవడుతున్నదని అయన పేర్కొన్నాడు.

సామాన్య ప్రజల అభివృద్ధికి అనువుగా మన ప్రణాళికలను రూపొందించవలసి ఉన్నదని ఐక్యరాజ్యసమితికి మాజీ ఆర్థిక సలహాదారుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ డి. వి. రమణ మాసిందాడు. "అభివృద్ధి పథకాలు — అవగాహన" అంశంపై ప్రవంగిస్తూ మనకున్న వనరుల ద్వారా పెంపొందించిన ఉత్పత్తి వనరుల ద్వారా పెంపొందించిన ఉత్పత్తి కేవలం కొందరికి మాత్రమే పరిమితం కావడం పట్ల అందోళనను వ్యక్తం చేశాడు.

గ్రామీణ ప్రాంతాలలో "సామూహిక" జీవనను పెంపొందించి, స్వయంద సంస్థల ద్వారా, స్థానికంగానే అభివృద్ధికి స్వయం ప్రయత్నాలు జరగాలని అయన కోరాడు

దేశంలో గ్రామీణ ప్రాంతాలకు ప్రణాళికా ఫలితాలు సరిగ్గా అందడంలేదని అంటూ రైతులు పండించిన "వాసము"ను పేపర్ మిల్లులవారు రు 15కు మించి కొనరని, కాని దానినే కలపరూపంలో వినియోగదారులకు రు 1250కు అమ్ముతారని అయన చెప్పారు. పట్టణాలలో రు. 35కు సరఫరా అయ్యే గ్యాస్ ఫిలువగల వంటి కలపను గ్రామాలలో రు 100 వరకూ పెట్టి పంపవలసి ఉంటుందన్నాడు.

మన విదేశమారకద్రవ్యాన్ని కాదులు, రేడియోలు, ఎయిర్‌కండిషనర్లు వంటివిలాస వస్తువులకు వృధాపరచకుండా ఉత్పత్తిని పెంపొందించడానికి తోడ్పడే ముడి సరుకులు, యంత్ర సామాగ్రివంటి వాటికి వినియోగించాలని డా. రమణ సూచించాడు.

తొలుత సంస్థ వ్యవస్థాపకులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సంస్థ ఆశయాలను కార్యక్రమాలను వివరించాడు. శ్రీ సి. వి. ఎస్. దన్. ప్రొఫెసర్ సి. వి. రాఘవులు, శ్రీ మన్నవ గిరిధరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఇంటా బయటా విచ్ఛిన్న శక్తులు : గాడ్గిల్ హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 14:

దేశంలో అస్థిరత సృష్టించి, ఐక్యతకి ప్రమాదం తెచ్చిపెట్టగల శక్తులు దేశంలోను, బయట కూడా వున్నాయని వారిని ప్రజలు కనిపెట్టి వుండాలని సమాచార మంత్రి శ్రీ గాడ్గిల్ హెచ్చరించాడు. ఆంధ్రప్రదేశ్ ఊరియ సమైక్యతా మహాసభ ఏర్పాటు చేసిన ఒక గోష్ఠికి ప్రారంభం చేస్తూ దేశంలో ఏ మూల ఏం జరిగినా అదేదో యా ద్వంద్వరంగా జరిగిందని అనుకోరాదని ఆ సంఘటన వెనుక ఒక ఎత్తుగడ, పథకం వున్నట్లు భావించాలని సూచించాడు.

"విచ్ఛిన్న శక్తులు బలం పుంజుకుంటున్నాయి. వారి ఎత్తుగడ లోతయినది. వివిధ సమస్యలు, భావాలు, సంస్కృతులు మన దేశంలో వున్నాయి. అంతా కలసి మెలసి జీవిస్తున్నాడు. కాని ఇటీవల ప్రాంతీయతత్వం బలపడుతూ వస్తున్నది. ప్రాంతీయాభిమానం వుండవలసినదేగాని అది ఒక హద్దుమీరి సాగరాదు. ఊరియ ప్రయోజనాలను ప్రక్కకు నెట్టేదిగా వుండకూడదు.

కేంద్రం రాష్ట్రాల పట్ల కక్షతో వ్యవహరిస్తోందంటూ ప్రజలను తప్పుడు అభిప్రాయం కలిగించే ప్రయత్నాలు సాగుతున్నాయి. దీని వలన కొద్ది వోట్లు రావచ్చు. కాని దేశానికి మాత్రం ఇది ప్రమాదకరం.

రేడియో, టి. వి. జాతీయైక్యతను పటిష్టం గావించడానికి ఉపకరిస్తాయి. జనాభాలో 90 శాతం రేడియో ప్రసారాల సౌకర్యాలు పొందుతున్నారు. 50 శాతం టి. వి. ద్వారా విశేషాలు అవగాహన చేసుకుంటున్నారు. వచ్చే మార్చి ఆఖరుకు ఇది 70 శాతం కాగలదు."

శ్రీ మదన్‌మోహన్ ప్రసంగిస్తూ జాతీయైక్యతాభావం క్షీణిస్తోందని. మేధావులు ప్రజలను చైతన్యవంతుల గావించాలని కోరాడు. శ్రీ కె. ఎం. ఖాన్ ప్రసంగించాడు. శ్రీ బి.కె.రావు స్వాగతం చెప్పాడు.

ఇం. కాం. అభ్యర్థుల ఎంపికలో క్రైస్తవులకు అన్యాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు కాంగ్రెస్ (ఐ) అభ్యర్థుల ఎంపికలో క్రైస్తవులకు తీరని అన్యాయం జరిగిందని పి. సి. సి క్రైస్తవ విభాగం సభ్యుడు సమైక్య క్రైస్తవ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి.ఆర్.సుదర్శనం ఒకప్రకటనలో పేర్కొన్నారు. అధిష్టానవర్గం మార్గదర్శక సూత్రాల్లో వయోపరిమితి ఇతరులకు సడలించబడినప్పటికీ క్రైస్తవుల విషయంలో సడలించనందుకు అయన విమర్శించారు. రాష్ట్రంలో 35లక్షలమందినమోదైనక్రైస్తవ వోటర్లు వున్నారని ఆయన గుర్తు చేశారు.

రంగారెడ్డిజిల్లా పరిగిస్థానానికి దరఖాస్తు చేసిన వారిలోతాను ఒక్కడు యువకుడుగా తనకు టికెట్ నిరాకరించబడిందని అయన అన్నాడు. దేశ స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి క్రైస్తవులు కాంగ్రెస్‌ను బలపడుతున్నప్పటికీ ఎన్నికలు వచ్చే సరికి వాదు నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని శ్రీ సుదర్శనం పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు తగిన ప్రాతినిధ్యం యివ్వడంలేదని తాను ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి లేఖ వ్రాసినట్లు శ్రీ సుదర్శనం తెలిపాడు, భవిష్యత్తులో నైనా క్రైస్తవులకు సముచిత ప్రాతినిధ్యం యివ్వాలని అయన కోరాడు.

మంథని తె.దే. పార్టీ అభ్యర్థిపట్ల నిరసన వెల్లువ

మంథని, ఫిబ్రవరి 14:

మంథని నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా శ్రీ బి. నర్సింగ్‌రావు ఎంపికపట్ల పేరాది పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరసనను, ఆగ్రహాన్ని ప్రకటించారని అనియోజకవర్గం తె. దే. పా. అధ్యక్షుడు శ్రీ బెల్లంకొండ గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపాడు.

శ్రీ నర్సింగ్‌రావు ఈనియోజక వర్గానికి కాక కరీంనగర్ జిల్లాకు చెందినవ్యక్తి కాదు. ఆయన వరంగల్ జిల్లా కమలాపురం గ్రామస్థుడు, స్థిరనివాసం రాజధానినగరం హైదరాబాదు. వృత్తిరీత్యా పోలీసు ఉద్యోగి, స్థానికుడుకాని శ్రీ నర్సింగరావును మంథని నియోజకవర్గం టికెట్టు ఇవ్వనున్నారన్న వార్త తెలియగానే మంథని తెలుగుదేశం పార్టీవాదులు ప్రతి సదస్సు జరిపి పార్టీ నాయకత్వానికి తమ అభ్యంతరాన్ని తెలియజేశారు. అయినా పార్టీ నాయకత్వం అతడినే అభ్యర్థిగా నిర్ణయించడంతో యిక్కడి పార్టీ కార్యకర్తలలో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. పార్టీ అధినేత మొన్న కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తుండగా నియోజకవర్గ తె. దే. పా. అధ్యక్షుడు శ్రీ బి.గోపాల్‌రెడ్డి, కార్యదర్శి శ్రీ కె. బాపూగౌడ్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ కె. భద్రయ్య, కార్యదర్శి శ్రీ టి. రంగారావు, మహిళా విభాగం కన్వీనరు శ్రీమతి కె. సత్యభామ, ఇ. చంద్రశేఖర్, తెలుగుదేశం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బాపారాజయ్య, పలువురు సర్పంచులు వెళ్ళి అభ్యర్థి ఎంపికపట్ల తమ నిరసనను ప్రకటించారు.

అవినీతి అరోపణలమీద సస్పెండయిన పోలీసు ఉద్యోగి శ్రీ నర్సింగ్‌రావును నియోజకవర్గం పార్టీ కార్యకర్త లెవరూ బలపరచబోరని శ్రీ గోపాల్ రెడ్డి తెలిపాడు. ఈ అభ్యర్థిని మార్చి యోగ్యుడియిన వ్యక్తిని నామినేషన్‌లు వేసినవారినుండి ఎంపిక చేయకపోతే స్థానికతెలుగుదేశం కార్యకర్తలంతా పార్టీకి రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నారని శ్రీ రెడ్డి తన ప్రకటనలో వివరించాడు.

అక్రమ బదిలీలు రద్దు చేశారు

అనంతపురం, ఫిబ్రవరి 14 :

గుంతకల్లు మునిసిపల్ కమీషనరు శ్రీ ఎ. సాంబశివరావు గత నెలలో చేసిన ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యం. రామస్వామి రెడ్డి రద్దుచేసినందుకు ఎ. సి. యస్. టి యస్ రాష్ట్ర కార్యదర్శి యం. జలీల్, హర్షం వెలిబుచ్చారు.

గుంతకల్లు మునిసిపల్ కమిషనరు పదిపుంది ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను సంవత్సరాంతంలో బదిలీలు చేయడం న్యాయసమ్మతం కాదు. ఒకవేళ పరిపాలనా సౌకర్యంకోసం, బదిలీలు చేయదల్చుకున్నా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముందుగా జిల్లా విద్యాశాఖాధికారి అనుమతి పొందవలసి వుంది. కమిషనరుపై ఉత్తర్వులకు భిన్నంగా వ్యవహరించినందువల్ల బదిలీలను రద్దు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను మన్నించి ఉపాధ్యాయులను వారి పూర్వపు స్థానాలకు వెంటనే బదిలీలు చేస్తూ ఉత్తర్వు లివ్వాలని యం. జలీల్ విజ్ఞప్తి చేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

కొంగుముడి - దేవి, కోణార్క్, శ్రీదేవి, మీరా, సత్యం, శోభన, రాధిక
లవకుశ - మీరా డీలక్స్
దేవత - సంధ్య 70
మహాసంగ్రామం - శాంతి, అజంతా ఆరాధన, శ్రీరమణ, రాధాడీలక్స్ అమరావతి, మిలన్, మేనక, రామచంద్రా, శ్రీకృష్ణదిగ్రమందిర్ నర్తకి, గోకుల్ విసుల్ తిరుమల షా థియేటర్
భార్యామణి - శ్రీలక్ష్మి
బాబాయ్-అబ్బాయ్ - సంగం
న్యాయం మీరే చెప్పారి - సుదర్శ్, రాజ్యలక్ష్మి,
పుత్తడిబొమ్మ - శ్రీవిలాస 35, దేశంలో దొంగలుపడ్డారు-వెంకటేశ్వర రాజేశ్వర
అగ్నిపర్వతం - సుదర్శన్-70, బట్టంతో పోరాటం - సుదర్శన్-35 శ్రీ మంజ్వాల్
వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర - సంధ్య-35, అంజలి
మంగమ్మగారిమనవడు - తారకరామ.
ప్రేమ నీకోసమస్కారం - రీగల్
అర్థంలేని - అప్సర
స్వాతి - ప్రభాత్
కలిదొంగ - బాలాజీ
ఋష్యం - వెలెక్ట్రా

హిందీ :

సాహెబ్ - మహేశ్వరి, ఆశా సుబత్
హమ్ హైలా జవాల్ - సప్నా, షామ్, శమ, కమల్, దీపక్, అంబ
మేరీ ఇజ్జత్ బచ్చాలో - మనోహర్, కృష్ణ, లత
ఖజల్ - రాయల్
విశ్వనాథ్ - సంతోష్
చోరీ - జమ్మూద్
సాబూత్ - పాలస్
దీవార్ - ప్రభాత్
దో రాస్తే - ప్రభాత్
లవ్ మ్యారేజ్ - శీష్‌మహల్, సత్యం
రాం బలరామ్ - ప్లాజా
హిమ్మత్‌వాలా - సూర్యా 70
దుర్గా - దిల్‌షాద్, సూరజ్, పాన్సీబేదాబ్ - ప్రభాత్-35,
హోషియార్ - విజ్ఞాంత,
ప్యార్ జక్తాన్‌హి - రామకృష్ణ-35, మంజు
టోటా చోరన్ - రామకృష్ణ 70 ఆనంద్
కసంవైదాకర్నెవాలెకి - పరమేశ్వరి.
తెరేమేరేబీచ్‌మే చిత్రాణి

ఇంగ్లీషు :

లవ్‌లీ గర్ల్స్ - వెంకటరమణ
రోకోస్ రెవెన్ - టివోలి
ది లాస్ట్ డాన్ ప్రభాత్ 70 సంగీత్ 70
బ్యూటిఫుల్ పీపుల్ - ప్రభాత్
నెవర్ సే నెవర్ ఎగైన్ - సూరజ్
శ్రీ-పురుష్ - లిబర్టీ
ది గార్డ్స్ మస్ట్ స్ట్రీక్ - పద్మావతి
దివన్నియస్ట్ మాన్ ఇన్ ది వరల్డ్ - స్టెర్లింగ్

మలయాళం :

సెక్స్-టస్ట్ - డ్రీం లాండ్

ఉదయం సినిమాలు

తెలుగు :

కొంగుముడి - మంజు
నిప్పుతో చెలగాటం - సంధ్య 35
కిరాయిఅల్లుళ్లు - సరంగ్
భక్తకిరియాళ - ప్రశాంత్
ప్రేమనీకోసమస్కారం - సంధ్య70
మహాసంగ్రామం - విశ్రాంతి
గొరంతదీపం - శ్రీనివాస
శ్రీవారి ముచ్చట్లు - ప్రకాష్
డార్లింగ్ డార్లింగ్ తారకరామా
కాలయముడు శ్యామ్
ఒకనారివందతుపాకులు బాలాజీ
ఇల్లాలు దీపక్
ప్రేమ నీకో నమస్కారం - రాజేశ్వర్
తరంగిణి - వెంకటేశ
శుభలేఖ - సుదర్శన్-70
అవనిందలు-అడవాళ్ళకేనా - లక్ష సంగం
అమ్మకావాలి - చిత్రాణి,
వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర - రామకృష్ణ 35
మంగమ్మగారి మనవడు - మనోహర్ సుభాష్

హిందీ :

అర్జ్ - జమ్మూద్
వాంటెడ్ - పరమేశ్వరి
మేరీ ఇజ్జత్ బచ్చావో - రాయల్
మాసూమ్ - ప్రభాత్ 35
కసంఖుదాకీ - సూర్యా-70
లావ - దిలీప్‌దాద్
చరాని - మహేశ్వరి
దుర్గా - సంగీత్ 70
జూటా బహింకా - పద్మావతి
కమలా - సంతోష్
ఎక్‌జాన్ హెహమ్ - పాలస్

ఇంగ్లీషు :

ది పన్నీ యస్ట్ మాన్ ఇన్ ది వరల్డ్ - సంగీత్ 70
ప్రాస్ ఆఫ్ బరన్ - ప్రభాత్ 70 (ఉ॥ 11.40 మ॥ 1-45)
టు గెదర్ విత్ లవ్ - స్టెర్లింగ్
షావాలిన్ టెంపుల్ - సూర్యా 70
దిబాడి - కిశోర్(11-30, మ. 1-30)

మళయాళం :

64 సైట్స్ - స్టెర్లింగ్

తమిళం :

వాయ్‌క్కై - ప్లాజా, లిబర్టీ
తరాసు - టివోలి

ఎన్టీఆర్ సభలకు అశేష జనం

అనంతపురం, ఫిబ్రవరి 14

రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ రామారావు ఈ జిల్లాలో ప్రసంగించిన అనేక బహిరంగ సభలకు పెద్దఎత్తున జనం హాజరయ్యారు. అనేక సభలలో మాట్లాడిన శ్రీ రామారావు స్థానిక అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసి వారిని గెలిపించాలని కోరారు. తాడిపత్రి సభకు 80 వేల మంది వచ్చారు.

మహారాష్ట్రలోని 14 జిల్లాలలో మహిళా ఓటర్లు ఎక్కువ

బొంబాయి, ఫిబ్రవరి 14:

మహారాష్ట్రలోని 14 జిల్లాలలో మహిళ ఓటర్లు పురుష ఓటర్లకన్నా ఎక్కువ సంఖ్యలో ఉన్నట్టు అధికారి ప్రకటన తెల్పుతున్నది.

గ్రేటర్ బొంబాయిలో ఓటర్ల అత్యధిక సంఖ్యలో ఉన్నారు. గ్రేటర్ బొంబాయిలో మొత్తం ఓటర్లు 51,69,998. వీరిలో 31,94,927 మంది పురుషులు, 20,65,071 మంది స్త్రీలు ఉన్నారు.

శాసన సభలోని 5 గురు సభ్యులు ఆంధ్రలో ఇద్దరికి కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గ మద్దతు టిక్కెట్లు ఇచ్చింది, ఈ ఇద్దరిలో కేంద్ర సహాయ మంత్రి శ్రీ యోగేంద్ర మక్కానా భార్య శ్రీమతి శాంతా మక్కానా (పోటీదారు) ఒకరు మరొకరు కుమారి లీలా త్రివేది (ద్వారక).

దూరదర్శి పార్టీ తరపున ఏడుగురు మహిళలు పోటీ చేస్తున్నారు. మరో అరుగురు ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు. జనతా పార్టీ బి.జె.పి.లు చెరో ఇద్దరు మహిళలను పోటీకి నిలబెట్టారు. జైరాంరాజ్య పార్టీ గుజరాత్ దేశం తరపున ఒక్కొక్కరు పోటీ చేస్తున్నారు, ఒక ఇండిపెండెంటు రెండు నియోజక వర్గాలనుండి పోటీ చేస్తున్నారు.

బస్సు గ్రుద్దుకుని వృద్ధుని మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 14:

నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఒక బస్సు వేగంగా వస్తూ మలక్‌పేటకు చెందిన రాములు (60) అనేవ్యక్తిని ఢీకొట్టివెళ్ళిపోయింది.

తీవ్రంగా గాయపడిన రాములును ఆసుపత్రికి తీసికొని వెళ్లేలోగా దారిలోనే చనిపోయాడు. రాములు దాపుకి గురయిన బస్సుకొరకు సుల్తాన్ బజార్ పోలీసులు గాలిస్తున్నారు.

కాంగ్రెస్ వాదికి తె.దే. టిక్కెటు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14 :

జాలూకా కాంగ్రెసు (ఐ) కన్వీనర్ శ్రీ వరదరాజులురెడ్డిని తెలుగుదేశం అభ్యర్థిగా ఎంపిక చేయడం స్థానికులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. తె. దే. పార్టీ అభ్యర్థిగా ఎంపిక కాగానే శ్రీ వరదరాజులురెడ్డి కాంగ్రెస్ (ఐ) ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ఇన్న మొన్నటి వరకూ శ్రీ కొవ్వూరు రామచంద్రారెడ్డికి తెలుగుదేశం టిక్కెటు వస్తుందనుకున్నారు. కాని ఏ కారణం చేతనో అయన పేరు మరుగున పడిపోయింది. అతడువాత అయన సోదరుడు శ్రీ రాజగోపాలరెడ్డి పేరు వినిపించింది. కాని నామినేషన్‌ల ఉపసంహరణ గడువు తేదీ ముగియనుండగా కాంగ్రెసు వాది శ్రీ వరదరాజులురెడ్డిని తెలుగుదేశం అభ్యర్థిగా ప్రకటించారు.

ఎనమండుగురు ఇండిపెండెంట్లతో కలుపుకుని ప్రొద్దుటూరు స్థానంలో మొత్తం 12మంది అభ్యర్థులు రంగంలో మిగిలారు. (కం)

విజయవంతమైన 17వ సంయుక్త వారం



రోజు 3 ఆటలు
2-30 6-00 9-00
సుదర్శన్ 70 ఎం ఎం
ఏ/సి హైదరాబాదు
సీతారామ
వరంగల్
— నైజాం: శ్రీ కాయికృష్ణ

6 కోట్ల తెలుగు ప్రజల అభిమాన నటుడు ఎన్.టి.ఆర్. నటించిన బొబ్బిలిపులి చిత్రం 365 రోజులు విజయవంతంగా ప్రదర్శింపబడి – తిరిగి విజయోత్సవానికై
నేడే వస్తున్నది
రోజు 3 ఆటలు 2-30 6-00 9-00



శ్రీనివాస 35 ఎంఎం (నారాయణగూడ, హైదరాబాదు)
నైజాం : శ్రీ కాయికృష్ణ

ఖంగరవిజయకుమార్ సమర్పించు
తడిరేఖా ఆర్ట్ పిక్చర్స్
త్వరలో!

నిర్మాత చలికి సత్యనారాయణ... A.S. కుమార్
కథ,దర్శకత్వం రాజశ్రీ సంగీతం J.V. రాఘవులు



నేడే చూడండి! నేడే చూడండి!

హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతున్న చిత్రం: గుమస్తా * శాంతి ఎ/సి. అజంతా ఎ/సి మరియు మినర్వ నందు 21 వ తేదీ గురువారం నరుసు రోజు 4 ఆటలు. * ఈ చిత్రం వీడియోలో ప్రదర్శించినవారికై 2 లక్షల రూపాయల జరిమానా 3 సంవత్సరముల కఠిన కారాగార శిక్షతో హాయిగా క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

ఆదివారం మరుసు రోజు 4 ఆటలు

శాంతి ఎ/సి-హైదరాబాద్ 11.30 2.00 6.00 9.00
అజంతా 70 ఎంఎం ఆరాధన 70ఎంఎం గోకుల్
ఎ/సి-సికింద్రాబాద్ ఎ/సి-కాచిగూడ ఎ/సి-ఎర్రగడ్డ
10.30 2.00 5.45 8.45
తిరుమల 70 ఎంఎం ఎ/సి-దిల్‌సుఖ్‌నగర్ మిలన్ ఎ/సి-హైదరాబాద్
11.45 2.45 6.45 9.45
రాజా డీలక్స్ ఎ/సి-సుల్తాన్‌బజార్ రామచంద్ర ఎ/సి-మల్కాజిగిరి
12.00 2.30 6.30 9.30 11.15 2.30 6.15 9.15
విమల్ 70 ఎంఎం శ్రీరమణ 70 ఎంఎం
ఎ/సి-బాలానగర్ ఎ/సి-అంబర్‌పేట
11.15 2.30 6.15 9.15
శ్రీకృష్ణ చిత్రమందిర్ రతి షాథియేటర్
ఎ/సి-ఉప్పల్ అల్వాల్ ఎ/సి-హోల్.ఎం.టి. రోడ్
12.00 3.00 7.45 9.45
అమరావతి 70 ఎంఎం ఎ/సి-సైదాబాద్ మేనక లాల్‌దర్వాజా
11.00 2.00 6.00 9.00
విశ్రాంతి ఎ/సి-కాంబాగ్ గీత (రామచంద్రాపురం)
ఉదయం 10.30 గం 11.00 2.45 6.15 9.30
వెంకటేశ్వర మహాలక్ష్మి రామాటాకీస్ వెంకటాపు
11.30 3.15 6.45 10.00 ఎ/సి-పరవంగల్ ఎ/సి-పరవంగల్
అశోక్ సత్యం 70 ఎంఎం అన్నపూర్ణ
ఎ/సి-హన్మకొండ ఎ/సి-ఖమ్మం ఎ/సి-ఖమ్మం
జయలక్ష్మి రాజరాజేంద్ర శ్రీనివాస వెంకటేశ్వర
నిజామాబాద్ నిజామాబాద్ మిర్యాలగూడ మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: శాంతి, అజంతా, శ్రీరమణ, ఆరాధన, కృష్ణ చిత్ర మందిర్, అమరావతి, గోకుల్, విమల్ మరియు గీతల యందు ఉ. 11 నుండి 1 గంట వరకు సా. 4 నుండి 6 వరకు. మిగిలిన థియేటర్లలో ప్రతి ఆటకు 1 గంట ముందుగా టిక్కెట్లు ఇవ్వబడును. -పైరాం: విజయకృష్ణా ఫిలింస్.

కొరియా ఎన్నికలలో డి.జె.పి. విజయం

సియోల్, ఫిబ్రవరి 14- దక్షిణ కొరియా ఎన్నికలలో డెమోక్రటిక్ జస్టిస్ పార్టీ విజయం సాధించింది. ఈ పార్టీకి దేశాధ్యక్షుడు శ్రీ చున్ డూవాన్ నాయకులు. ప్రధాన ప్రతిపక్షంగా నవ కొరియా ప్రజాస్వామ్య పక్షం అంతరించింది. సియోల్, ఇతర నగరాలలో ఈ పార్టీ తన విజయాలు సాధించింది. గత నెలలో ఈ పార్టీ ఏర్పాటయింది.

దేశాధ్యక్షుడు చున్ మాట్లాడుతూ ఆత్మస్థైర్యంగా పోటీ చేసిన శ్రీ కిం ఈ పార్టీ విజయాలను స్వాగతించారు.

దేశాధ్యక్షుడు నాయకత్వంలో న్యూ పార్టీకి 81 స్థానాలు, నవ కొరియా పార్టీకి 42 స్థానాలు లభించాయి.

నేడే బ్రహ్మాండమయిన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం

నేటి నుండి 17వ తేది ఆదివారం వరకు రోజు 4 ఆటలు

దేవి 70 ఎంఎం మంజు మీరా శోభన
ఎ/సి హైదరాబాద్ ఎ/సి సికింద్రాబాద్ ఎ/సి హైదరాబాద్ ఎ/సి బాలానగర్
11.00 2.15 6.00 9.00 రోజు ఉ. 10.30 గం 11.00 2.15 6.00 9.00
రాధిక కోణార్క్ సత్యం శ్రీదేవి ఎ/సి జ్యోతి
కాప్రా ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి అమీర్‌పేట చిలకలగూడ ఎ/సి రామచంద్రాపురం
11.15 2.15 6.00 9.00
11.45 3.00 6.45 9.45
జెమిని శ్రీదేవి నటరాజ్ డీలక్స్
ఎ/సి పరవంగల్ ఎ/సి హన్మకొండ నిజామాబాద్
కిన్నెరసాని వినోదా డీలక్స్
ఖమ్మం ఎ/సి ఖమ్మం (ఉదయం ఆటలు)

అడ్వాన్సు బుకింగ్: దేవి 70 ఎంఎం, శ్రీదేవి, శోభనలలో రోజు ఉ. 11 గం. నుండి సా. 1 గం. వరకు మరియు సా. 4 నుండి 5 గం. వరకు గలదు. మిగిలిన అన్ని థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా గలదు.

— శ్రీ వెంకటకృష్ణ

ఎన్ని చిత్రాలు వచ్చినా మహాదారణలో ఈ చిత్రానికే ప్రథమస్థానం! [దేవీ ఫిలింస్ వారి కృష్ణ]

నిర్మాత: కె.దేవీవరప్రసాద్ దర్శకత్వం: కె.బాపయ్య

మాటలు: దీరుచూరి బ్రదర్స్ పాటలు: వేటూరి సంగీతం: చక్రవర్తి ఫోటోగ్రఫీ: వెంకట్

జి.సెంటర్: ఐ.యం.సి., పైబారు: సవరంగ్, నెల్లూరు: మహాలక్ష్మి, గుంటూరు: అనూరాధ, కృష్ణా: శ్రీలక్ష్మి పిక్చర్స్, రాజమండ్రి: ఉషామోషన్ పిక్చర్స్, తూర్పుగోదావరి: జ్యోతి, పిఠాపురం: శ్రీకాకుళం: విజయలక్ష్మి ఫిలింస్, ఒంగోలు: శ్రీరామా ఫిలింస్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

ఈతరం పిక్చర్స్ ధర్మకుడు కృష్ణ మేటి చిత్రం నేటి భారతం తర్వాత తిరిగి సుమన్ విజయశాంతి జంటతో సాధించిన తిరుగులేని విజయం!



నిర్మాత: శ్రీనాగార్జున ఫిలింస్